ఆంధ్రజ్యోతి


ANDHRAJYOTHY

5

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

జిల్లా వార్తలు

ఆదివారం 16 మార్చి 2025



నేడు శ్రీ పొట్టిశ్రీరాములు జయంతి

నెల్లూరు (హరనాథపురం, ఆంధ్రజ్యోతి) : అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహిస్తున్నట్లు బీసీ కార్పొరేషన్ ఈడీ నిర్మలాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9గంటలకు నగరంలోని ఆత్మకూరు బస్టాండ్ వద్ద ఉన్న పొట్టిశ్రీరాములు విగ్రహానికి కలెక్టర్ ఆనంద్ పూలమాల వేసి నివాళులు అర్పిస్తారని తెలిపారు. 10.30 గంటలకు కలెక్టరేట్‌లోని తిక్కన భవన్‌లో శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తారని తెలిపారు. ఆయన త్యాగాలను వివరించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది భారీగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

రమణీయంగా రంగనాథుడి కల్యాణం



నెల్లూరు (సాంస్కృతికం) : నగరంలోని శ్రీదేవి, భూదేవి సమేత తల్పగిరి రంగనాథస్వామి కల్యాణం శనివారం రాత్రి వేడుకగా జరిగింది. ఇక్కడ జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగం గా జరిగిన స్వామివార్ల వివాహానికి భక్తుల తరలివచ్చారు. ఈ సందర్భంగా ఉత్సవర్లను విశేషంగా అలంకరించి ఎదురుకోలు ఉత్సవాన్ని అర్చక స్వాములు నిర్వహించారు. విశేష పుష్పాలతో ఏర్పాటు చేసిన కల్యాణ వేదికపై తాత్పర్య సహిత వ్యాఖ్యానంతో కల్యాణ ఘట్టాలను వివరిస్తూ అర్చకులు, వేద పండితులు నయనానంద కరంగా నిర్వహించారు. మాంగల్యధారణ, తలంబ్రాలు, బంతులాట, మాలా తోరణం తదితర ఘట్టాలను భక్తులు ఆసక్తిగా తిలకిస్తూ గోవిందనామాలు చేయడంతో ఆలయ పరిసరాలు మారుమోగిపోయాయి. ముందుగా తిరుమల తిరుపతి దేవస్థానం తరఫున పట్టు వస్త్రాలు, తలంబ్రాలను అధికారులు రంగనాథ స్వామికి సమర్పించారు. అనంతరం స్వామివారు గజవాహనంపై విహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మంచికంటి శ్రీనివాసులు, ఈవో ఆళ్ల శ్రీనివాసులురెడ్డి, నారాయన విద్యా సంస్థల జీఎం వేమిరెడ్డి విజయ భాస్కర్‌రెడ్డి, అర్చకులు, ధర్మకర్తలు, ఉభయకర్తలు పాల్గొన్నారు.

● నేడు రథోత్సవం

ఉదివారం ఉదయం 9 గంటలకు రంగనాథుడి రథోత్సవం జరుగుతుందని ఈవో ఏవీ శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ మేరకు పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎస్పీ కృష్ణకాంత్ పర్యవేక్షణలో నగర డీఎస్పీ సింధుప్రియ 350 మంది సిబ్బందితో బందోబస్తు విధుల్లో ఉంటారు.

కట్టుదిట్టంగా టెన్త్ పరీక్షలు

● సమగ్ర శిక్ష ఏఎస్‌పీడీ రవీంద్రనాథ్ రెడ్డి

నెల్లూరు (విద్య), మార్చి 15 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో పది పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించేందుకు అధికారులంతా సమన్వయంతో పని చేయాలని సమగ్రశిక్ష ఏఎస్‌పీడీ, జిల్లా పరిశీలకుడు రవీంద్రనాథ్‌రెడ్డి అన్నారు. టెన్త్ పరీక్షల నిర్వహణపై శనివారం నగరంలోని దర్గామిట్ట పరీక్షల విభాగం కార్యాలయంలో విద్యాశాఖ అధికారులు, చీఫ్‌లతో ఆయన సమీక్ష నిర్వహించి మాట్లాడారు. ఈ నెల 17 నుంచి 31వతేదీ వరకు జరిగే పది పరీక్షల విధులకు హాజరయ్యే సిబ్బంది వారికి అందజేసిన బుక్‌లెట్‌ను అనుసరించాలని సూచించారు. పరీక్ష కేంద్రాల్లోకి సెల్‌ఫోన్ల అనుమతి లేదని, కేంద్రంలో సెల్‌ఫోన్ దొరికితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పరీక్షలు సజావుగా జరిగేందుకు ఏర్పాటు చేసిన ఫ్లయింగ్ స్క్వాడ్స్‌తోపాటు కోఆర్డినేషన్ కమిటీ సభ్యులంతా సమన్వయం చేసుకుంటూ పనిచేయాలని సూచించారు. మునిసిపాలటీ, మండల కేంద్రాల్లో సమన్వయ కమిటీలను ఏర్పాటు చేసి కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. పోలీస్‌శాఖ ద్వారా పరీక్ష కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు, 144 సెక్షన్ అమలు చేయాలని, స్థానికంగా ఉండే జెరాక్స్ కేంద్రాలను మూసివేయాలన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అంతరాయం లేని విద్యుత్ సరఫరా, మంచినీరు, వైద్య సదుపాయలను కల్పించాలని అన్నారు. ఆర్టీసీ బస్సులను విద్యార్థులను గంట ముందుగానే పరీక్ష కేంద్రాల వద్దకు చేరుకునేలా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ సమీక్షలో డీఈఓ డాక్టర్ ఆర్.బాలాజీరావు, పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ అసదుల్లాఖాన్, డీసీఈబీ కార్యదర్శి రామ్ కుమార్, చీఫ్ సూపరింటెండెంట్లు, ఎంఈఓలు, హెచ్ఎంలు పాల్గొన్నారు.

ఫోజులిచ్చి.. పలాయనం!

మొక్కుబడిగా 'స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ దివాస్'

అక్కడక్కడా అధికారులు.. కానరాని ప్రజాప్రతినిధులు

ఆంధ్రజ్యోతి పరిశీలన



నెల్లూరులో జూట్ బ్యాగులు అందజేస్తున్న కలెక్టర్ ఆనంద్, పక్కన కమిషనర్ సూర్యతేజ తదితరులు

నెల్లూరు, మార్చి 15(ఆంధ్రజ్యోతి): 'స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ దివాస్' రెండో విడత కార్యక్రమానికే జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులు నీరసించిపోయినట్లు ఉన్నారు. సరిగ్గా నెల రోజుల క్రితం ఫిబ్రవరి 15వ తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జిల్లాలోని కందుకూరు నుంచే ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి రాష్ట్రవ్యాప్తంగా ప్రజాప్రతినిధులను, అధికారులను, ప్రజలకు స్ఫూర్తి కలిగించారు. ప్రతినెల మూడో శనివారం ఈ కార్యక్రమం నిర్వహించాలని సీఎం పిలుపునిచ్చారు. అయితే, నెల్లూరు జిల్లాలో ఆ స్ఫూర్తి నెల రోజులకే ఆవిరైపోయింది. శనివారం జరిగిన స్వచ్ఛదివాస్ కార్యక్రమానికి చాలా మంది ప్రజాప్రతినిధులు ముహం చాటేశారు. జిల్లా స్థాయి అధికారులు అక్కడికక్కడ కనిపించినా, ఫొటోలకు ఫోజులిచ్చి చల్లగా జారుకున్నారు. మెజారిటీ ప్రాంతాల్లో స్థానిక నాయకులు, అధికారులు కార్యక్రమాన్ని మమ అనిపించారు. మొక్కుబడి ర్యాలీలతో సరిపెట్టుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించిన సందర్భంగా ఫిబ్రవరి 15వ తేదీ జిల్లావ్యాప్తంగా జరిగిన స్వచ్ఛదివాస్ కార్యక్రమాలకు శనివారం నాటి కార్యక్రమాలకు అసలు ఏమాత్రం పొంతన కనిపించకపోవడం విశేషం. తొలివిడత నాటి ఉత్సాహం అటు ప్రజాప్రతినిధుల్లోనూ, ఇటు అధికారుల్లోనూ కనిపించకపోవడం మరో విశేషం.

● నెల్లూరు నగరంలో జరిగిన 'స్వచ్ఛ దివాస్' కార్యక్రమంలో కలెక్టర్ ఓ.ఆనంద్, కార్పొరేషన్ కమిషనర్ సూర్యతేజ పాల్గొన్నారు. ప్లాస్టిక్ నిషేధంపై ప్రజలకు అవగాహన కల్పించి, జూట్ బ్యాగులను పంపిణీ చేశారు. కొన్ని పాఠశాలల్లో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. జిల్లా పరిషత్ కార్యాలయంలో జడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, సీఈఓ విద్యారమ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. జడ్పీ ప్రాంగణంలోని ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించారు. నుడా కార్యాలయం, విద్యుత్ భవన్‌లో జరిగిన కార్యక్రమాల్లో ఆయా కార్యాలయాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

● బుచ్చిరెడ్డిపాలెం రేబాలలో జడ్పీ విద్యారమ, కొడవలూరు మండలం రేగడిచిలక గ్రామంలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు. కోవూరు, విడవలూరు, ఇందుకూరుపేట మండలాల్లో స్థానిక మండల పరిషత్ అధికారులు పాల్గొన్నారు.

● కావలిలో మున్సిపల్ కమిషనర్ శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది ట్రంక్ రోడ్డులో ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని ర్యాలీ నిర్వహించారు.



ఉదయగిరిలో ప్రతిజ్ఞ చేస్తూ..

● ఉద్దేశం ఇదీ..

పరిసరాల పరిశుభ్రత కోసం ప్రతి నెల మూడో శనివారం స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ దివాస్ కార్యక్రమం నిర్వహించాలని ప్రభుత్వ ఆదేశాలు వెలువడ్డాయి. ప్రతి నెలా కొత్త అంశాన్ని ఎంచుకుంటారు. జనవరిలో ప్రారంభమైన ఈ స్వచ్ఛాంధ అప్పట్లో 'న్యూ ఇయర్-క్లీన్‌స్టార్ట్' పేరుతో వీధులను, కార్యాలయాలను శుభ్రం చేయడం వంటివి చేపట్టారు. ఫిబ్రవరిలో 'సోర్స్-రిసోర్స్' పేరుతో నీటి వనరులను సద్వినియోగం చేసుకోనేలా కార్యక్రమం నిర్వహించారు. ఈ నెలలో 'సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నివారణ' పేరుతో కార్యక్రమం చేపట్టారు. వీటితోపాటు పరిసరాలను కూడా శుభ్రం చేసుకోవాలి. ఇందులో విద్యార్థులు, ప్రజల నుంచి ఉన్నతాధికారుల వరకు పాల్గొనే ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు కూడా భాగస్వామ్యం కావాలి.

● కందుకూరులలో టిఆర్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు.

● వింజమూరులో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ విద్యార్థులతో కలిసి స్వచ్ఛదివాస్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని ర్యాలీ నిర్వహించారు.

● ఆత్మకూరులో ఆర్డీవో పావని, మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్, కౌన్సిలర్లు, స్థానిక తెలుగుదేశం నాయకులతో కలిసి సింగల్ యూస్ ప్లాస్టిక్‌ను నిషేధించాలంటూ ర్యాలీ నిర్వహించారు.

రంజాన్ వేళలు

ఇఫ్తార్ : 6.25 (ఆదివారం సాయంత్రం)

సహరి : 5.00 (సోమవారం ఉదయం)



పరీక్షలు అయిపోయాయోచ్..!

● ఊపిరి పీల్చుకున్న ఇంటర్ విద్యార్థులు

● రోడ్లపై కాగితాలు విసిరేస్తూ కేరింతలు

● కిటకిటలాడిన బస్టాండ్, రైల్వేస్టేషన్లు

నెల్లూరు(విద్య), మార్చి 15 (ఆంధ్రజ్యోతి) : ఏడాదంతా కష్టపడి అలసిపోయిన ఇంటర్ విద్యా ర్థులకు ఉపశమనం కలిగింది. 15 రోజులుగా జరుగుతున్న పరీక్షలు శనివారం పూర్తవడంతో విద్యార్థులు రోడ్లపై కేరింతలు కొడుతూ సందడి చేశారు. తమ స్నేహితులతో కలిసి చిందులు వేశారు. మరికొందరు ఐస్‌క్రీమ్ పార్లర్, సినిమా లకు వెళ్లారు. హాస్టళ్లలో ఉండే విద్యార్థులు తమకు కేటాయించిన బస్సుల్లో నుంచి కాగితాలు చింపి రోడ్డుపై విసిరేస్తూ ఆనందం వ్యక్తం చేశారు. స్వ గ్రామాలకు బయలుదేరిన విద్యా ర్థులతో ఆర్టీసీ బస్టాండ్‌లు, రైల్వే స్టేషన్లు కిటకిట లాడాయి. కొందరు తల్లిదండ్రులు తమ సొంత వాహనాల్లో కళాశాలల వద్దకు చేరు కోవడంతో ఆయా ప్రాంతాలు కోలాహలంగా మారా యి. పరీక్షలు ముగిసినా 14 కేంద్రాల్లో మాత్రం ఈ నెల 20వతేదీ వరకు పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, లాజిక్ బ్రిడ్జి కోర్సు, మోడర్న్ లాంగ్వేజ్, జాగ్రఫీ పరీక్షలు జరుగు తాయని ఆర్ఐఓ ఎ.శ్రీనివాసులు తెలిపారు.

'ఉపాధి'లో అవకతవకలు : 14 మందిపై వేటు

సీతారామపురం : ఉపాధి హామీ పథ కంలో జరిగిన అవకతవకలకు సంబంధించి 14 మందిని సస్పెండ్ చేస్తున్నట్లు డ్వామా పీడీ గంగాభవనీ తెలిపారు. మండలంలో 2023-24లో జరిగిన రూ.8,35,69,875 పనుల వివరాలను సామాజిక తనిఖీ బృందం శనివారం ప్రజా వేదికలో చదివి వినిపించింది. 14 పంచాయతీల్లో జరి గిన పనుల్లో లోపాలపై ఉపాధి సిబ్బంది నుంచి రికవరీకి ఆదేశించారు. ఉపాధి పనుల కింద రూ.26,80,902, పంచాయతీ రాజ్ ద్వారా కింద 3,71,832 రికవరీకి ఆదేశించారు. ఒక్క బసి నేనిపల్లి పంచాయతీ నుంచే రూ.11,30,153 ఉంది. నిధుల దుర్వినియోగం ఆరోపణలపై ఏడుగురు ఎఫ్ఏలు, ముగ్గురు టీఏలు, ఇద్దరు సీవోలు, ఏపీవో, ఈసీ మొత్తం 14 మందిని సస్పెండ్ చేశారు.

బలహీన వర్గాల పక్షపాతి టీడీపీ

● ఎమ్మెల్సీ బీద రవిచంద్ర

● నెల్లూరులో ఘన స్వాగతం.. పలువురి అభినందనలు



ఊరేగింపులో బీద రవిచంద్రను సత్కరిస్తున్న అభిమానులు, పక్కన టీడీపీ నేతలు అబ్దుల్ అజీజ్, కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి

నెల్లూరు, మార్చి 15 (ఆంధ్రజ్యోతి) : బలహీనవర్గాల పక్షపాతి తెలుగుదేశం పార్టీ అని, మూడు ఎమ్మెల్సీ స్థానాలనూ బీసీ, ఎస్సీలకు కేటాయించి మరోసారి దానిని రుజువు చేసుకుందని ఎమ్మెల్సీ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర పేర్కొన్నారు. ఎమ్మెల్సీగా రెండోసారి ఎన్నికై తొలిసారి నెల్లూరులోని టీడీపీ జిల్లా కార్యాలయానికి విచ్చేసిన రవిచంద్రకు ఘన స్వాగతం లభించింది. జిల్లా వ్యాప్తంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి రవిచంద్రకు శుభాకాంక్షలు తెలిపారు. భారీ గజ మాలలతో సత్కరించారు. టీడీపీ కార్యా లయం ఎదుట బాణసంచా పేల్చి స్వీట్లు పంచి పెట్టారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసిన రవిచంద్ర, అనంతరం విలేకరులతో మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వంలో బీసీలు అన్యాయానికి గురయ్యారని, 34 శాతం ఉన్న రిజర్వేషన్లను 24 శాతానికి కుదించిన ఘనుడు జగన్మోహన్‌రెడ్డి అని విమ ర్శించారు. గత ప్రభుత్వంలో సంక్షేమ కార్పొరేషన్లకు ఒక్క రూపాయి కేటాయించిన పాపాన పోలేదని దుయ్యబట్టారు. ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసేందుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని అన్నారు. ఫీజు రియంబర్సు మెంటు రద్దు చేసిన జగన్మోహన్‌రెడ్డి.. ఇప్పుడు యువత ఫీజుపోరు పేరుతో ఆందోళనలకు పిలుపునివ్వడం హాస్యాస్పదమన్నారు. ఘోర ఓటమి తర్వాత కూడా వైసీపీ నేతల బుద్ధి మారడం లేదని, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను హేళన చేస్తూ మాట్లాడుతున్నారన్నారు. 2019కు ముందు కుల, మత, ప్రాంతీయ వర్గాలుగా విడదీసి, ప్రజలను రెచ్చగొట్టి అధికారంలోకి వచ్చిన వైసీపీ, ఇప్పుడు మరోమారు అదే పంథాను అమలు చేయాలని ప్రయత్ని స్తోందని, ప్రజలంతా అప్రమత్తంగా వ్యవహ రించి తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్, నాయకులు చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి, కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, తాళ్లపాక అనురాధ, ధర్మవరపు సుబ్బారావు, జెన్ని రమణయ్య, మామిడాల మధు, కొండూరు పాలిశెట్టి, కాకర్ల తిరుమలనాయుడు, పనబాక భూలక్ష్మి, అమ్ములా, కువ్వారపు బాలాజీ, సాబీర్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

ఎందుకంత నిర్లక్ష్యం?

● బిలకూట క్షేత్రంలో పరిణామాలపై భక్తుల ఆగ్రహం ● కొత్త రథం తయారీ నుంచే అపశ్రుతులే! ● దేవదాయ శాఖ తీరుపై విమర్శలు

నాలుగు యుగాల చరిత్ర.. కలియుగ దైవం శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామివారి ప్రతిమను సాక్షాత్తు నారద మహర్షి ప్రతిష్ఠించిన క్షేత్రంగా చెప్పుకునే కొండబిట్రగుంటలోని బిలకూట క్షేత్రంపై అధికార యంత్రాంగం నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. వీరు తీసుకునే నిర్ణయాలు, పనితీరుతో భక్తుల మనోభావాలు దెబ్బతింటున్నాయి. శుక్రవారం జరిగిన శ్రీవారి రథం కదలకపోవడమే నిదర్శనం.

బిట్రగుంట, మార్చి 15 (ఆంధ్రజ్యోతి) : 2020, ఫిబ్రవరి 13వ తేదీన ప్రసన్నుడి బ్రహ్మోత్సవాలకు ముందు రథం తగలబడింది. దేవదాయ శాఖ అధికారుల నిర్లక్ష్యమే ఇందుకు కారణమని అప్పట్లో విమర్శలు జోరందుకున్నాయి. పవిత్రమైన, విలువైన స్వామివారి రథానికి భద్రత డొల్లతనం కూడా బయటపడింది. అప్పటి వైసీపీ ప్రభుత్వం నూతన రథం నమూనా ప్రకారం కాకుండా మరోలా తయారు చేశారు. అప్పటి ఈవో రాధాకృష్ణపైనా విమర్శలొచ్చాయి. 2022లో రూపుదిద్దుకున్న రథాన్ని చూసి మరో మతానికి చెంది నదిలా ఉందంటూ పలువురు మండిపడ్డారు. దీంతో ఆ రథానికి మార్పు, చేర్పులు చేసి 2023లో తయారు చేశారు. అప్పట్లో జరిగిన ఉత్సవాలలో ఎన్నడూ లేనివిధంగా మోతకావులతో ఉత్సవర్లను ఊరేగించారు.

ఈవో తీరుపై విమర్శలు

నాలుగేళ్లగా ప్రసన్నుడి ఆలయ అభివృద్ధి పనుల విషయంలో ప్రజా ప్రతినిధులను ఈవో రాధాకృష్ణ పక్కదారి పట్టిస్తున్నాడనే విమర్శలు ఉన్నాయి. కోనేటి నిర్మాణం, తూర్పు రాజగోపురం నిర్మాణాలు అర్ధంతరంగా నిలిచిపోయినా ఈవో పట్టించుకోలేదని భక్తులు ఆవేదన చెందుతున్నారు. కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి చొరవ తీసుకుని దాతలు మందలించడంతో రాజగోపుర పనులు కాస్త ముందుకు సాగాయని అంటున్నారు. ఇక కోనేరు నిర్మాణానికి దాతలు ఇచ్చిన విరాళాలపై లెక్కలకు పొంతన ఉండటం లేదు. పైగా పనులు అర్ధంతరంగా ఆగిపోవడంతో కోనేరు ప్రమాదకరంగా మారిందని భక్తులు వాపోతున్నారు. రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రిగా ఉన్న జిల్లావాసి ఆనం రామనారాయణ రెడ్డి జిల్లా ప్రజా ప్రతి నిధులు పవిత్ర క్షేత్రమైన ప్రసన్నుడి ఆలయ అభివృద్ధికి చొరవ తీసుకోవాలని భక్తులు కోరు తున్నారు.

రథోత్సవం నిర్వహించగా, కొండబిట్రగుంటలో రథం ఒరిగిపోయింది. ఇందుకు కారణం కూడా దేవదాయశాఖ అధికారుల తప్పిద మేనంటూ భక్తులు మండిపడ్డారు. 25 సంవత్సరాల అనుభవం ఉన్న రథానికి చొప్పలు వేసే వారికి కాకుండా లాభాపేక్షతో కొత్తవారికి ఇవ్వడం వల్లే ప్రమాదం జరిగిందని స్థానిక పెద్దలు అంటున్నారు. 2024లో రథానికి మరమ్మతులు చేసి, ట్రయల్ రన్ నిర్వహించి, బ్రహ్మోత్సవాలు ప్రారంభించారు.



సాంకేతిక లోపంతో ఆగిపోయిన ప్రసన్నుడి రథం

● ఇప్పుడెందుకు నిర్లక్ష్యం

2023లో రథం ఒరిగి వాలిపోవడానికి కారణం రథానికి ముందు ఏర్పాటు చేసిన ఇనుప బద్దీ కారణమని నిపుణులు అంటున్నారు. కుదురుతో పాటు కదిలి పోయిన రథానికి మరమ్మతులు చేసి 2024లో రథం తిప్పడంపై అలనాటి వైసీపీ నేతలు, ఈవోల పెత్తనమే కారణమని స్థానికులు అంటున్నారు. ప్రస్తుతం ఏర్పడిన సాంకేతిక లోపం అప్పట్లోనే ఉందన్న విషయం ఆలయ అధికారులకు ముందుగానే తెలుసన్న విషయం నేటికీ చక్కర్లు కొడుతోంది. శుక్రవారం రథం ఆగిపోవ డంతో చరిత్రలో

ప్రసన్నుడికి పుష్పాభిషేకం



బిలకూట క్షేత్రంలో ప్రసన్న వేంకటేశ్వరస్వామికి శనివారం రాత్రి పుష్ప యాగం వైభవంగా జరిగింది. శ్రీవారి బ్రహ్మోత్సవాల ముగింపు సందర్భంగా ఉదయం అర్చకులు ధ్వజావరోహణ కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం కల్యాణ వేదికపై అలంకారప్రియుడు అయిన ప్రసన్న వేంకటేశ్వర స్వామి, అమ్మవార్లను వివిధ రకాల పుష్పాలతో అభిషేకించారు

పైసలిస్తేనే పదోన్నతి!?

● ఏఎన్ఎంల ఉద్యోగోన్నతిలో అక్రమాలు

● వైద్య ఆరోగ్య శాఖపై విమర్శల వెల్లువ

● ఫిర్యాదుల నేపథ్యంలో ఉన్నతాధికారుల దృష్టి

● 17న బహిరంగంగా ఏఎన్ఎంలకు కౌన్సెలింగ్

● అవసరమైతే పోలీసు బందోబస్తు : డీఎంహెచ్‌వో


నెల్లూరు (వైద్యం), మార్చి 15 (ఆంధ్రజ్యోతి) : వైద్య ఆరోగ్య శాఖలో ఏఎన్ఎంల ఉద్యోగో న్నతిలో అక్రమాలు జరగాయంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికారులు భారీగా ముడుపులు తీసుకుని, నిబంధనలు పాటించకుండా జాబితా సిద్ధం చేశారంటూ సాక్షాత్తు ఏఎన్ఎంలే విమర్శిస్తున్నారు. సచివాలయా ల్లో పని చేస్తున్న 830 మంది ఏఎన్ఎంలలో 289 మందికి ఉద్యోగోన్నతి కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం భావించింది. ఇది అమలయితే గ్రేడ్-3 నుంచి గ్రేడ్-1 స్థాయికి ఉద్యోగులు చేరుకోవడంతోపాటు వేతనాలు కూడా అదనంగా రూ. 5 వేల నుంచి 7వేలకు పెరిగే అవకాశం ఉంది. ఈమేరకు గత ఏడాది నవంబరులోనే ప్రభుత్వం ప్రతిపాద నలు పంపగా, ప్రక్రియ ఆలస్యం కావడంతో ఫిబ్రవరికి పొడిగించింది. ఈ నెల 10వ తేదీన ఉద్యోగోన్నతుల ఫైనల్ జాబితా ఆన్‌లైన్‌లో పెట్టగా 13న కౌన్సెలింగ్ జర గాల్సి ఉంది. అయితే, ఈ వ్యవహారం వెనుక భారీ అవినీతి జరిగిందంటూ పలువురు ఏఎన్ఎంలు, ఉద్యోగ సంఘాల నాయకులు అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో 17వ తేదీన కౌన్సెలింగ్ జరుగుతున్నట్లు అధికారులు వెల్లడిం చారు. ఇది కూడా అందరికీ తెలిసేలా బహిరంగ కౌన్సెలింగ్ జరుపుతున్నట్లు వెల్లడించారు.

● నిబంధనలు ఇలా ఉన్నా..

అధికారులు తాజాగా తయారు చేసిన ఉద్యోగోన్నతుల రిజర్వేషన్‌లో నిబంధ నలు సక్రమంగా పాటించలేదని, భారీగా అక్రమాలు జరిగాయని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. 289 మంది ఏఎన్ఎంల ఉద్యోగోన్నతిలో దివ్యాంగులకు రిజర్వేషన్ కోటాలో 4 శాతం అంటే 8 మందికి అవకాశం ఇవ్వాలి. అయితే ఇద్దరికే ఈ జాబితాలో చోటు కల్పించి మిగిలిన ఆరుగురికి మొండిచేయి చూపిం చినట్లు తెలుస్తోంది. అలాగే మెరిట్‌తోపాటు స్పౌజ్ కింద రిజర్వేషన్‌లు అమలు చేయాలి. ఎస్సీలకు 15 శాతం, ఎస్టీలకు 6 శాతం రిజర్వేషన్లు కల్పించాల్సి ఉంది. ఇవన్నీ పక్కన పెట్టి చేయి తడిపిన వారికే ప్రాధాన్యత ఇచ్చారని సంఘాల నేతలు ఆరోపిస్తున్నారు.



దివ్యాంగుల రిజర్వేషన్ అమలు కాలేదు



8 మంది దివ్యాంగులకు ఈ ఉద్యోగోన్నతులు కల్పించాలని స్పష్టమైన నిబంధనలు ఉన్నా వాటిని తుంగలో తొక్కి కేవలం ఇద్దరికే ఉద్యోగోన్నతులు కల్పిస్తున్నారు. సచివాలయంలో ఎందరో దివ్యాంగులు ఉన్నా వారిని కాదని అధికారులు జాబితా రూపొందించారు. దీనిపై నాకు న్యాయం చేయాలని హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ చీఫ్ సెక్రటరీ, వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్, ఆర్డీ, డీఎంహెచ్‌వోకు లేఖలు రాశాను.

- ఎంబేటి కామేశ్వరి, బాలిరెడ్డిపాలెం, సచివాలయం ఏఎన్ఎం

సక్రమంగా కౌన్సెలింగ్ నిర్వహిస్తాం



సచివాలయ ఏఎన్ఎంల ఉద్యోగోన్నతిపై ఆరోపణలు వస్తున్న మాట నిజమే. అయితే ఈ అక్రమాలను అరికట్టి బహిరంగంగా కౌన్సెలింగ్ నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నాము. ఎలాంటి గొడవలు జరగకుండా పోలీసుల పర్యవేక్షణ కూడా ఉంటుంది. పూర్తిస్థాయిలో రిజర్వేషన్లు పాలించేలా చర్యలు తీసుకుంటున్నాం. ఎవరైనా అభ్యంతరాలు చేస్తే వాటిని పరిగణలోకి తీసుకుంటాం.

- డాక్టర్ సుజాత, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి

ప్లాస్టిక్ రహిత నియోజకవర్గంగా ఉదయగిరిని తీర్చిదిద్దుదాం

● ఎమ్మెల్యే కాకర్ల సురేష్

వింజమూరు, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): ప్లాస్టిక్ రహిత నియోజకవర్గంగా ఉదయగిరిని తీర్చిదిద్దుదాం అని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పేర్కొన్నారు. స్వచ్ఛాంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయులు, మండల అధికారులు, స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం పర్యావరణానికి హానికరం, క్యాన్సర్‌కు కారణమని తెలిపారు. స్థానిక హైస్కూల్ నుంచి పాత బస్టాండు వరకు ర్యాలీ నిర్వహించి దుకాణ యజమానులకు ప్లాస్టిక్ వాడకం వలన కలిగే నష్టాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నల్లగొండ సృజన, ఎంపీడీవో శ్రీనివాసులురెడ్డి, పంచాయతీ కార్యదర్శి శివకుమార్, ఎంఈవో మధుసూదన్‌రెడ్డి, సీడీపీఓ పద్మజా కుమారి, ప్రధానోపాధ్యాయులు మాలకొండయ్య, మాజీ కన్వీనర్ గుడా నర్సారెడ్డి, జిల్లా కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు, నాయకులు సుదర్శన్‌రెడ్డి, మంచాల శ్రీనివాసులు నాయుడు, వేములపాటి మాల్యాద్రి, ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు.

●ఆత్మకూరు: ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని మున్సిపాలిటీ అధికారులు శనివారం కార్యాలయం నుంచి బస్టాండ్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ప్లాస్టిక్ వద్దు పర్యావరణం ముద్దు అంటూ నినాదాలు చేశారు. బస్టాండ్ సెంటర్‌లో మానవహారం ఏర్పాటు చేసి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో పావని మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ నిషేధానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్, బ్రేక్ ఇన్‌స్పెక్టర్ రాములు, ఎక్సైజ్ శాఖ సీఐ రమణమ్మ, టీడీపీ పట్టణ అధ్యక్షుడు చంద్రారెడ్డి, కౌన్సిలర్లు, అన్నిశాఖల అధికారులు, సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు పాల్గొన్నారు.



వింజమూరులో స్వచ్ఛాంధ్ర ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్, తదితరులు

●ఉదయగిరి: పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత అని ఎంపీడీవో అప్పాజీ పేర్కొన్నారు. శనివారం స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా అధికారులు, పంచాయతీ పారిశుధ్య కార్మికులతో కలిసి పట్టణంలో అవగాహన ర్యాలీ చేపట్టారు. అలాగే ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో సీడీపీవో సునీత, షబ్బీర్ కాలనీ పాఠశాలలో ఎంఈవో మస్తాన్‌వలి, డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎల్ నారాయణస్వామిల ఆధ్వర్యంలో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ కన్వీనర్ బయ్యన్న, పంచాయతీ ఈవో కరీముల్లా, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ జగన్నాథం, ఏపీవో శ్రీనివాసులు, ఏపీఎం ఖాజారంతుల్లా తదితరులు పాల్గొన్నారు.

● దుత్తలూరు: దుత్తలూరు బీసీ కాలనీలో స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా అధికారులు ఇంటింటికీ తిరిగి పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. తడి, పొడి చెత్తను వేరుచేసి పంచాయతీ సిబ్బందికి అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మల్లికార్జున, పంచాయతీ కార్యదర్శి నజీముల్లా, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

●సంగం: మండలంలోని అన్ని పంచాయతీలలో అధికారులు, ప్రజాప్రతినిధులు శనివారం స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమం చేపట్టారు. తహసీల్దారు కార్యాలయ ఆవరణలో తహసీల్దారు సోమ్లా నాయక్ పరిసరాల పరిశుభ్రత చేపట్టారు. ఎంపీడీవో షాలెట్ కోలగట్లలో, వెంగారెడ్డిపాళెంలో సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డి ర్యాలీ నిర్వహించి పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టారు.

●ఏఎస్ పేట: పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ ప్లాస్టిక్ వాడకం నిషేధించాలని ఎంపీడీవో ప్రసన్న కుమారి సూచించారు. శనివారం ఆమె స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ సునీల్, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

వేడుకగా జనార్దనుడి కల్యాణం


ప్రత్యేక పూజలో పాల్గొన్న భక్తులు

దుత్తలూరు (ఉదయగిరి), మార్చి 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నర్రవాడలో ఉన్న జనార్దనస్వామికి శనివారం ప్రత్యేక పూజలు జరిగాయి. అనంతరం స్వామివారి కల్యాణం, పల్లకీ ఉత్సవం నిర్వహించారు. స్థానిక పరిసర గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ చైర్మన్ మాదాల ఎస్ బాబురావు, సభ్యులు మాదా ల తిమ్మయ్య చౌదరి, భోగినేని రామచంద్రలు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు

ఉదయగిరి, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గండిపాళెం జలాశయం సమీపంలో నూతనంగా నిర్మించిన పోతురాజు సమేత గంగమ్మతల్లి ఆలయంలో నూతన విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాల్లో భాగంగా శనివారం విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారిని ప్రత్యేక వాహనంలో గ్రామోత్సవం చేపట్టారు. బొందికాళ్ల బ్రదర్స్ భక్తుల సౌకర్యార్థం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆదివారం జరిగే ప్రతిష్ఠ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చేశామని, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆలయ కమిటీ చైర్మన్ పాముల రమణయ్య కోరారు.

అయ్యప్ప స్వామికి పూజలు


అయ్యప్పకు పూజలు చేస్తున్న భక్తులు

సీతారామపురం, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని బాలాత్రిపుర సుందరి యోగానంద ఆశ్రమంలో శనివారం అయ్యప్పస్వామి జన్మదినాన్ని పురస్కరించుకొని గురుస్వామి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘనంగా పూజలు నిర్వహించారు. ముందుగా గణపతి హోమం, అయ్యప్ప స్వామికి అభిషేకం, పడిపూజ నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

ధాన్యం కొనుగోలులో రైతులను ఇబ్బంది పెట్టొద్దు

● పౌర సరఫరాల సంస్థ రాష్ట్ర డైరెక్టర్

సంగం, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): ధాన్యం కొనుగోలులో మిల్లర్లు, అధికారులు రైతులను ఇబ్బంది పెట్టొద్దని రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి కోరారు. శనివారం సంగంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా రైతులు ధాన్యం విక్రయంలో వారం రోజులుగా ఎదుర్కొంటున్న గోనె సంచులు, వాహనాలు (లారీలు), కూలీల (హమాలీ) కొరతను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. దీంతో వెంటనే కావలసిన గోనె సంచులు, లారీల సంఖ్య అడిగి తెలుసుకున్నారు. కోతలు కోసి కళ్లాల్లో ధాన్యం సిద్ధంగా ఉన్న వారి జాబితా అప్పటికప్పుడే తయారు చేయించారు. 8వేల బస్తాలు, ఐదు లారీలు కావాలని గుర్తించి ఆమేరకు డీఎస్‌వో అంకయ్యతో మాట్లాడి సిద్ధంచేశారు. రైతులకు ఇచ్చిన షెడ్యుల్ మేరకు మరో వారం రోజులకు 42వేల బస్తాలు, 80 లారీలు అవసరమని, వాటిని సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతులు పండించిన ధాన్యానికి పుట్టి రూ. 19,720 మద్దతు ధర ప్రకటించడమే కాకుండా జిల్లాలో 278 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. కార్యక్రమంలో డీఎస్‌వో అంకయ్య, అసిస్టెంట్ టెక్నికల్ మేనేజర్ లక్ష్మీనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.


రైతుల సమస్యలు తెలుసుకుంటున్న పౌరసరఫరాల సంస్థ రాష్ట్ర డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి

అడవులను సంరక్షించాలి


మంటలను అదుపు చేస్తున్న సిబ్బంది

ఉదయగిరి, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): మండలంలోని శకనాలపల్లి బీట్ పరిధిలోని అంకమ్మబావి ప్రాంతంలో గుర్తుతెలియని వ్యక్తులు అడవికి నిప్పుపెట్టారు. సమాచారం అందుకున్న ఫారెస్టు బీట్ ఆఫీసర్లు భాను తేజ, చిన్నపురెడ్డి బేస్‌క్యాంపు సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని మంటలు వ్యాపించకుండా చర్యలు చేపట్టారు. అడవులకు నిప్పు పెట్టడం చట్టరీత్యా నేరమని, సంరక్షణకు ప్రతిఒక్కరూ సహకరించాలని వారు కోరారు.

ప్రజా సమస్యలు పరిష్కరించాలి

వింజమూరు, మార్చి 15 (ఆంధ్రజ్యోతి) : ప్రజా సమస్యలపై ప్రభుత్వ అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సూచించారు. పంచాయతీ కార్యాలయంలో శనివారం గ్రామసభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పాల్గొని మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నల్లగొండ సృజన, కార్యదర్శి శివకుమార్, ఎంపీడీవో శ్రీనివాసులు రెడ్డి, పీఓపీఆర్డీ గోపికృష్ణ, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఉల్చల్ నారాయణరెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు దేగ మధు, వార్డు మెంబర్లు, పంచాయతీ సిబ్బంది, పాల్గొన్నారు.

పది పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

చేజర్ల, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): పదో తరగతి పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యాశాఖ అధికారి-2 మస్తానయ్య తెలిపారు. చేజర్ల మండలంలోని ఉన్నత పాఠశాలలతో పాటు అదురుపల్లిలోని గురుకుల పాఠశాల, కలువాయి మండలంలోని దాచూరు ఉన్నత పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థులు మండల కేంద్రమైన చేజర్లలో ఏర్పాటుచేసిన పరీక్షా కేంద్రాలకు హాజరవుతారన్నారు. ప్రతి పరీక్షాకేంద్రం నుంచి 100 మీటర్ల పరిధిలో 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు.

18న సామాజిక తనిఖీ ప్రజావేదిక

ఉదయగిరి, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఈనెల 18న సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించనున్నట్లు ఏపీవో శ్రీనివాసులు శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 2023 ఏప్రిల్ నుంచి 2024 మార్చి వరకు గ్రామాల్లో జరిగిన ఉపాధి హామీ పనులను సామాజిక తనిఖీ బృందం పరిశీలన చేసిందన్నారు. పనుల పరిశీలనకు సంబంధించిన వివరాలను ప్రజావేదికలో వెల్లడించనున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు, ఆయా శాఖల అధికారులు తప్పక హాజరుకావాలని ఆయన కోరారు.

ఎంపీడీవో బాధ్యతల స్వీకరణ

దుత్తలూరు(ఉదయగిరి), మార్చి 15 (ఆంధ్రజ్యోతి): దుత్తలూరు మండల పరిషత్ కార్యాలయ ఎఫ్ఏసీ ఎంపీడీవోగా మల్లికార్జున శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేస్తున్న ఎంపీడీవో మీసాల వెంకటేశ్వర్లు సెలవుపై వెళ్లడంతో జడ్పీ సీఈవో ఆదేశాల మేరకు మల్లికార్జున బాధ్యతలు చేపట్టారు.

టైలరింగ్‌లో శిక్షణకు దరఖాస్తు చేసుకోండి

అనంతసాగరం మార్చి 15 (ఆంధ్రజ్యోతి): టైలరింగ్‌లో శిక్షణకు ప్రభుత్వం మహిళలకు అవకాశం కల్పించిందని ఆసక్తి కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలని మండల ఇన్ చార్జి ఎంపీడీవో ఐజాక్‌ప్రవీణ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 18 నుంచి 50 సంవత్సరాల మధ్య వయసు కలిగి, తెల్లరేషన్ కార్డు ఉన్న బీసీ, కాపు, ఈబీసీ, కమ్మ, రెడ్డి ఆర్యవైశ్య, క్షత్రియ, బ్రాహ్మణ కుటుంబాలకు చెందిన వారికి కార్పొరేషన్ల ద్వారా టైలరింగ్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, పూర్తి సమాచారం కోసం సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లను సంప్రదించాలని కోరారు.

ఇళ్ల నిర్మాణాల పూర్తికి చర్యలు : డీఈ


లబ్ధిదారులతో మాట్లాడుతున్న టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి, డీఈ పీరా

ఉదయగిరి, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గంగిరెడ్డిపల్లి వద్ద ప్రభుత్వం మంజూరు చేసిన లేఅవుట్‌లో ఇళ్ల నిర్మాణాలను పూర్తిచేసి లబ్ధిదారులకు అప్పగించేలా చర్యలు చేపడుతున్నట్లు గృహ నిర్మాణ శాఖ డీఈ పీరా పేర్కొన్నారు. శనివారం టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డితో కలిసి లేఅవుట్‌ను పరిశీలించి లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో లేఅవుట్‌లో వివిధ దశల్లో పనులు జరగ్గా కొన్ని కారణాల వల్ల నిర్మాణాలు నిలిచిపోయాయన్నారు. కాగా, నిర్మాణాలు చేపట్టిన కాంట్రాక్టర్ పది రోజుల్లో పనులు ప్రారంభించి ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేస్తానని అంగీకరించారన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించి లబ్ధిదారులకు అప్పగించడం జరుగుతుందన్నారు. ఇళ్ల నిర్మాణాల సమయంలో లబ్ధిదారులు దగ్గరుండి పనులు చేయించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఏఈ రామకృష్ణ, వర్కు ఇన్‌స్పెక్టర్లు, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం :సీపీఎం



సీతారామపురం బస్టాండ్ సెంటర్‌లో నినాదాలు చేస్తున్న సీపీఎం నాయకులు

సీతారామపురం, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో ప్రజల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని సీపీఎం జిల్లా నాయకుడు కాకు వెంకటయ్య పేర్కొన్నారు. శనివారం రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు సీతారామపురం బస్టాండ్ సెంటర్ నుంచి ప్రజాచైతన్య యాత్ర నిర్వహించారు. ఈసందర్భంగా కాకు వెంకటయ్య మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజల సమస్యలను పరిష్కరిస్తానని హామీలు గుప్పించి అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలలు కావస్తున్నా సమస్యలను పరిష్కరించలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి నియోజకవర్గ సీపీఎం కార్యదర్శి కోడె రమణయ్య, నాయకులు నక్కల వెంకటరమణయ్య, లక్ష్మయ్య, హస్సాన్ తదితరులు పాల్గొన్నారు.

రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి


తహసీల్దారుతో మాట్లాడుతున్న రైతు సంఘం నేతలు

ఆత్మకూరు, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో పుట్టి రూ.17,800కు ప్రైవేట్ వ్యాపారులకు అమ్ముకోవలసి వస్తోందని రైతు సంఘం నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈమేరకు వారు శనివారం స్థానిక తహసీల్దారును కలిసి రైతుల పరిస్థితిని వివరించారు. రైతులు పుట్టికి రూ. 1700 నష్టపోతున్నారని, ప్రభుత్వం స్పందించి రైతులను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ఎల్ ప్రసాదుతోపాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

జామాయిల్ చెట్లు నరికిన వారిపై క్రిమినల్ చర్యలు చేపట్టాలి : కాకాణి

వరికుంటపాడు (ఉదయగిరి రూరల్), మార్చి 15 (ఆంధ్రజ్యోతి): అగ్రిగోల్డ్ భూముల్లో జామాయిల్ చెట్లు నరికివేసిన వారిపై క్రిమినల్ చర్యలు చేపట్టి రికవరీ చేయాలని మాజీ మంత్రి, వైసీపీ జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కనియంపాడు, భాస్కరాపురం గ్రామాల్లోని అగ్రిగోల్డ్ భూముల్లో అక్రమంగా నరికిన జామాయిల్ చెట్లను ఎమ్మెల్సీలు పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, మేరిగ మురళీధర్‌లతో కలిసి ఆయన పరిశీలించారు. అక్కడి నుంచి తహసీల్దారు కార్యాలయానికి చేరుకొని తహసీల్దారు హేమంత్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ షేక్ అలీఅహమ్మద్, మండల కన్వీనర్ మందలపు తిరుపతినాయుడు తదితరులు పాల్గొన్నారు.

పుచ్చ సాగులో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

చేజర్ల, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): పుచ్చ పంట సాగులో రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టి అధిక దిగుబడులు సాధించాలని ఉద్యానవన అధికారి లక్ష్మీ సూచించారు. శనివారం మండలంలోని తూర్పుపల్లి సమీప గ్రామాలలో రైతులు పండిస్తున్న పుచ్చపంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా తెగుళ్ల నివారణపై రైతులకు అవగాహన కల్పించారు.

C.R.I.M.E N.E.W.S

పోగొట్టుకున్న పర్సు అప్పగింత

● నిజాయితీని చాటుకున్న ప్రయాణికుడు


నగలు, నగదుతో ఉన్న పర్సును ఆర్టీసీ డీఎంకు అందజేస్తున్న ప్రయాణికుడు తారక్, బస్సు డ్రైవర్

కావలి, మార్చి15 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ బస్సులో ఓ మహిళ పోగొట్టుకున్న నగలు, నగదు ఉన్న పర్సును శనివారం కావలి మండలంలోని వడ్డిపాలెం రాము (యనమల తారక్) గుర్తించి ఆ బస్సు డ్రైవర్ ద్వారా కావలి ఆర్టీసీ డీఎం రాపూరు శ్రీనివాసులకు అప్పగించి నిజాయితీని చాటుకున్నారు. ఆర్టీసీ అధికారులు తెలిపిన వివరాల మేరకు.. తిరుపతి నుంచి విజయవాడకు వెళుతున్న ఆటోనగర్ డిపో బస్సులో ప్రయాణిస్తున్న ఓ మహిళ నెల్లూరు వరకు ప్రయాణించి బస్సులో తను కూర్చున్న సీటులో రెండు బంగారు దండలు, ఉంగరం, రూ.6వేల నగదు ఉన్న పర్సును మరిచిపోయి నెల్లూరులో దిగి వెళ్లిపోయింది. ఈ విషయాన్ని గమనించిన రాము (యనమల తారక్) పర్సును బస్సు డ్రైవర్ డి.రవికి అందజేశారు. అయితే అప్పటికే బస్సు కదలటంతో ఆ పర్సును కావలి డిపోలో బస్సు డ్రైవర్‌తో కలిసి రాము కావలికి వెళ్లి డీఎంకు అప్పగించారు. డిపో మేనేజరు వారి సమక్షంలోనే పర్సును తెరిచి చూడగా అందులో ఉన్న ఆధారాలను బట్టి ఆ ప్రయాణికురాలితో ఫోన్‌లో మాట్లాడి వాటిని కావలి రెండో పట్టణ కానిస్టేబుల్ తిరుపతి స్వామి ఆధ్వర్యంలో ఆమెకు అప్పగించారు. విలువైన నగలు, నగదు ఉన్న పర్సును నిజాయితీగా అప్పగించిన ప్రయాణికుడు, బస్సు డ్రైవర్‌ను ఆర్టీసీ డీఎం అభినందించారు.

ఎంబీబీఎస్ సీటు ఇప్పిస్తానని మోసం

నెల్లూరు(క్రైం), మార్చి 15(ఆంధ్రజ్యోతి): ఎంబీబీఎస్ సీటు ఇప్పిస్తామని మోసం చేసిన ఇద్దరు వ్యక్తులపై బాలాజీనగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం మేరకు.. గరంలోని రామూర్తినగర్‌లో కృష్ణ కుటటుంబం నివాసం ఉంటోంది. ఆయన తన కుమార్తెను ఎంబీబీఎస్‌లో చేర్పించేందుకు కళాశాలల కోసం చూస్తున్న సమయంలో నెల్లూరు నగరానికి చెందిన విజయకుమార్ అతని సోదరుడు సునీల్‌లు పరిచయం అయ్యారు. కర్నాటక రాష్ట్రంలో తక్కువ ధరకే ఎంబీబీఎస్ సీట్లు ఇప్పిస్తామని అన్నదమ్ములు నమ్మించి కృష్ణ వద్ద రూ.24 లక్షలు తీసుకున్నారు, నెలలు గడుస్తున్నా సీటు ఇప్పించకపోవడంతో బాధితుడు వారిని నిలదీశారు. వారు కాలయాపన చేస్తుండటంతో అనుమానం వచ్చి వారి గురించి ఆరాతీశారు. ఇప్పటికే వారిపై నెల్లూరు నగరంలోని వేదాయపాలెం, దర్గామిట్ట, పలు పోలీసు స్టేషన్‌లలో కేసులున్నాయని తెలిసింది. మోసపోయామని తెలుసుకొని బాధితుడు బాలాజీనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రమాదవశాత్తు నిప్పంటుకుని వృద్ధుడికి తీవ్ర గాయాలు

ఉదయగిరి, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): ప్రమాదశాత్తు ఒంటికి నిప్పంటుకుని కూర్మాచి చినపెంచలయ్య అనే వృద్ధునికి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని కుర్రపల్లి బీసీ కాలనీలో శనివారం చోటుచేసుకొంది. వివరాల మేరకు.. చినపెంచలయ్య తన ఇంటి ఆవరణలో వేడినీళ్ల కాచేందుకు పొయ్యి మంట వేస్తుండగా ప్రమాదవశాత్తు మంటలు లుంగీకి అంటుకున్నాయి. ఈప్రమాదంలో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు 108 వాహనానికి సమాచారం అందించడంతో వారు చికిత్స నిమిత్తం ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం ఆత్మకూరు జిల్లా వైద్యశాలకు తరలించారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

నెల్లూరు(క్రైం), మార్చి 15(ఆంధ్రజ్యోతి): చికిత్స పొందుతూ గుర్తుతెలియని 40 ఏళ్ల వ్యక్తి శనివారం మృతి చెందాడు. పోలీసుల కథనం మేరకు.. ఈనెల 13వ తేదీ సాయంత్రం గుర్తుతెలియని వ్యక్తి నగరంలోని పప్పులవీధి పార్కు వద్ద అపస్మారకస్థితిలో ఉండగా స్థానికులు 108 సహాయంతో జీజీహెచ్‌లో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. స్థానిక వీఆర్‌వో నాగేశ్వరమ్మ ఫిర్యాదు మేరకు నవాబుపేట పోలీసులు కేసు నమోదు చేశారు. మృతుని వివరాలు తెలిసిన వారు 9440796306కు సమాచారం అందించాలని నవాబుపేట ఇన్‌స్పెక్టర్ అన్వర్‌బాషా కోరారు.

సర్వేపల్లి కాలువలో పడి లారీ క్లీనర్ ..

నెల్లూరు(క్రైం), మార్చి 15(ఆంధ్రజ్యోతి): సర్వేపల్లి కాలువలో పడి లారీక్లీనర్ మృతి చెందాడు. పోలీసుల కథనం మేరకు.. నగరంలోని రంగనాయకుల పేట రైలు వీధికి చెందిన సయ్యద్ ఖాసీం అలియాస్ పెద్ద ఖాసీం(60) లారీ క్లీనర్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. మద్యం మత్తులోనో, ఇతర కారణమో తెలియదు కానీ శెట్టిగుంటరోడ్డు సమీపంలోని సర్వేపల్లి కాలువకట్టపై ఈనెల 14వ తేది రాత్రి నిద్రించారు. ప్రమాదవశాత్తు కాలువలో అదుపుతప్పి పడ్డాడు. విషయం తెలుసుకున్న కుమారుడు అబ్బాస్ అలీఖాన్ స్థానికుల సహకారంతో తండ్రిని రక్షించేందుకు యత్నించినా ఫలితం లేకుండా పోయింది. శనివారం ఖాసీం మృతదేహం నీటిలో దొరకడంతో నవాబుపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్‌ఐ రెహమాన్ సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి జీజీహెచ్ మార్చురీకు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఆర్టీసీ బస్సును ఢీకొన్న మినీ లారీ

● లారీ డ్రైవర్, కో డ్రైవర్‌కు తీవ్రగాయాలు

కావలి రూరల్, మార్చి15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రుద్రకోట జాతీయ రహదారిపై శనివారం తెల్లవారుజామున ముందు వెళ్తున్న ఆర్టీసీ బస్సును వెనుక వైపు నుంచి వచ్చిన లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో బస్సు వెనుక భాగం దెబ్బతినగా లారీ డ్రైవర్ శేఖర్ తలకు తీవ్రగాయలవగా, కో డ్రైవర్ మురుగేష్ కాళ్లకు గాయాలయ్యాయి. గాయపడిన వారిని హైవే అంబులెన్స్‌లో కావలి ఏరియా వైద్యశాలకు తరలించి ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం నెల్లూరుకు తరలించారు. విజయవాడ నుండి కడపకు వెళ్తున్న ఆర్టీసీ సూపర్‌లగ్జరీ బస్సు రుద్రకోట పై ఓవర్ బ్రిడ్జి ఎక్కే సమయంలో క్రిష్ణాజిల్లా కొప్పాక నుంచి తమిళనాడు వెళ్తున్న ఐషర్ లారీ ఢీకొన్నది.

చింటూను హత్య చేసింది స్నేహితులేనా?

నెల్లూరు(క్రైం), మార్చి 15(ఆంధ్రజ్యోతి): నగరంలోని ఇందిరా గాంధీనగర్‌లో శనివారం రాత్రి దారుణ హత్యకు గురైన సుజన్ కృష్ణ అలియాస్ చింటూను హత్య చేసింది తన స్నేహితులేనని తెలుస్తోంది. హత్య కేసును పోలీసులు ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్నారు. స్నేహితుడు వద్ద నుంచి చింటూకు ఫోన్ రావడంతో అక్కడికి వెళ్లినట్లు సమాచారం. స్నేహితుడు మరో నలుగురు వ్యక్తులు కత్తులతో చింటూను విచక్షణా రహితంగా నరికి హత్య చేశారు. దీనిపై వేదాయపాలెం ఇన్‌స్పెక్టర్ వీ శ్రీనివాసులరెడ్డి తన సిబ్బందితో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నిందితుల కోసం గాలింపు చర్యలు చేపడుతున్నారు.

ANDHRA JYOTHY THE ANDHRA JYOTHY WAY CLASSIFIEDS
Services Finance Education Health Real Estate Wanted
ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్ ప్రతిరోజు

PLOT FOR SALE
నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్, కొత్తూరు సమీపంలో, పొదలకూరు రోడ్, లాయర్స్ కాలనీ (తెలుగుగంగ కాలనీ ఎదురు) పడమర ఫేసింగ్ గల 33 1/3 అం.ల 3 ప్లాట్లు అమ్మకానికి కలవు. సం.ప్ర. సెల్: 85007 55586
AJR-205730

WANTED
A Loan Processing firm Requires Male Executives for Nellore NiL Experience, Age 25 years below Qulification 10th & above. 2 Wheeler must Send Resume with Photo to our whatsapp No: 9030358838
AJR-205574

HOUSE FOR SALE
తిరుపతి జిల్లా గూడూరు నందు రెండు అంతస్తుల మిద్దె ఇల్లు అమ్మబడును. స్థలం 15 అంకణాలు ఉత్తర ఫేసింగ్ 40 అడుగుల రోడ్డు. నెలకు 10,000 బాడుగ వచ్చును. స్థలం రేటుకే అమ్మబడును సం.ప్ర. సెల్: 9849469261, 9849475580 (Whatsapp No)
AJR-205532

పుష్కర(చార్‌ధామ్) రైలుయాత్ర
సరస్వతి నది పుష్కర (చార్‌ధామ్) రైలు యాత్ర తేది:17-05-2025 15రో టికి 37,000/- (రైలు, బస్సు, రూం+భోజనం) కె.వాసు, నెల్లూరు. సెల్: 94913 40504
AJR-205537

PLOT FOR SALE
కలువాయి మండలం, చిన్నగోపవరం పంచాయతీలో, పంట కాలువ & బోరు నీటి వసతి కలిగిన 30 ఎకరాల జామాయిలు వేసిన తోట అమ్మకమునకు కలదు. సం.ప్ర. సెల్: 85007 55586
AJR-205731

జెరాక్స్ ఆపరేటర్
యూనివర్సిటీ జెరాక్స్, గాంధీబొమ్మ వద్ద, నెల్లూరు నందు పనిచేయుటకు కంప్యూటర్ & జెరాక్స్ ఆపరేటర్ (M/F) కావలెను. విద్యార్హత: డిగ్రీ, అనుభవం అవసరం లేదు. సెల్: సం.ప్ర. 98481 54861
AJR-933

HOUSE FOR SALE
పుపుబట్టి (దగదర్తి) దామవరం ఎయిర్‌పోర్ట్ హైవే పక్షన 32 1/2 అం. స్థలంలో 12 1/2 అంకణములు కట్టు బడి గల ఇల్లు అన్ని వసతులు గల ఇల్లు అమ్మబడును. 1 అం.. 1.50 Laks నోబ్రోకర్స్ సం.ప్ర. 99664 37720
AJR-205724

3 రైలు యాత్రలు
1st నేపాల్ తేది.03-05-25, 2nd కామాక్య తేది.17-05-25, 3rd రాజస్థాన్ తేది. 30-05-25. 12 రో టికి 26000/- (A/c బస్సు, రూం+భోజనం) కె.వాసు, నెల్లూరు. సెల్: 94913 40504
AJR-205533

PLOT FOR SALE
నెల్లూరు రూరల్ (మం), చింతారెడ్డిపాలెం గ్రామ పంచాయితీ, అప్రూవ్ కలిగిన రాంనగర్ అని పేరు గల ప్లాట్లలో, పడమర ఫేసింగ్ గల 33 1/3 అం.ల 4 ప్లాట్లు (ఒకే వరుసలో) అమ్మకానికి కలవు. సం.ప్ర. సెల్: 85007 55586
AJR-205729

మహిళా ఉచిత శిక్షణ
ప్రభుత్వ పథకం ద్వార మహిళలకు; కంప్యూటర్, టైలరింగ్, బ్యూటీషియన్ కోర్సులకు ఉచిత శిక్షణ ఇచ్చి ఉపాది కల్పించబడును, ఉచిత హాస్టల్ వసతి కలదు సం.ప్ర. సెల్: 81061 46126
AJR-205618

HOUSE FOR SALE
నెల్లూరు హరినాథపురం 6వ లైన్ లాస్య ప్యారడైజ్ అపార్ట్‌మెంట్ నందు 3 BHK ఫ్లాట్ సేల్స్, నెల్లూరు దగ్గరలో 150 అం.. స్థలంలో 30 అం.. 3 BHK ఇల్లు, అమ్మకమునకు కలదు. సెల్:94919 22111
AJR-205619

TOLET
G+4 Commercial Building for Rent (Total sft 5000) Trunk Road, నెల్లూరు షోరూం కార్పొరేట్ ఆఫీసు, హోటల్స్, హాస్పిటల్స్‌లకు అనువైనది. Contact: 98490 48316, 92999 90603
AJR-205732

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడీవిటి

బాయ్స్ కావలెను
నెల్లూరు టౌన్‌లో స్వీట్స్ & బేకరి షాపులో పనిచేయుటకు బాయ్స్ కావలెను. సం.ప్ర. సెల్: 8802346789, 8892346789
AJR-211829

FLAT FOR SALE
నెల్లూరు సిటీ మాగుంట లే-అవుట్ వెంకటేశ్వరస్వామి గుడి ప్రక్కన గల వైభవ్ అపార్ట్‌మెంట్ 1st ఫ్లోర్ నందు D.No.24/2/H డబుల్ బెడ్ రూమ్ 1200Sqft ప్లాటు అమ్మబడును. రూ. 80 Lakhs (Negotiable). Contact: 98940 39077, 94405 89056
AJR-11233

PLOTS FOR SALE
నెల్లూరు పట్టణ, పరిసరాలలో 100% వాస్తు, ఆల్ ఎమినిటీస్ నుడా అప్రూవల్ ప్లాట్లు అతి తక్కువ ధరలలో లభించును. శ్రీలత : 81257 64051
AJT - 200775

3నెలలకోసారి జరిగేది చర్చ మాత్రమే!

- పరిష్కారం కాని అపరిష్కృత మండల సమస్యలు
- అమలుకు నోచుకోని తీర్మానాలెన్నో..
- నేడు సాధారణ సర్వసభ్య సమావేశం



సమావేశంలో పాల్గొన్న అధికారులు (ఫైల్)

అల్లూరు, మార్చి 15 (ఆంధ్ర జ్యోతి):రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం ప్రతి మూడు నెలలకోసారి మండలస్థాయిలో సాధారణ సర్వ సభ్య సమావేశాన్ని నిర్వహిస్తారు. ఇందులో భాగంగా స్థానిక మండల పరిషత్ కా ర్యాలయ సమావేశ మందిరంలో మండలాధ్యక్షుడి అధ్యక్షతన నిర్వహించే ఈ సమావేశంలో మండల సమస్యలను సభ దృష్టికి తీసుకొస్తారు. తీవ్రతను బట్టి పరిష్కార మార్గాలు ఎంచుకోవాల్సి ఉండగా కేవలం చర్చలకే పరిమితం అవుతున్నారే తప్ప ఎలాంటి చర్యలకు నోచుకోవడం లేదు. ముఖ్యంగా పక్కాగృహాల విషయంపై దారుణమైన పరిస్థితులే ఉన్నాయి. గత ప్రభుత్వంలో నిర్మాణాలు చేపట్టిన గృహాల లబ్ధిదారులకు బిల్లులు అందక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. చాలామంది ఈ సమస్యతో గృహాలను నిర్మించుకోలేక సగంలోనే నిలిపివేశారు. అంతేకాకుండా పట్టా మంజూరు చేసినట్టు ఆన్‌లైన్‌లో ఉన్నా వీరికి స్థలాలే ఇవ్వ లేదు. ఇలాంటి వారి సమస్యను పరిష్కరించలేకపోతున్నారు. పంచాయతీల్లో అస్తవ్యస్తంగా వీధిలైట్లు నిర్వహణ, సాగునీటి కాలువల మరమ్మతులు చేపట్టక రైతులు పంటల సమయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నగరపంచాయతీ పరిధిలో నిర్మించిన ఈ తాగునీటి పథకం పరిస్థితి దారుణా తిదారుణంగా ఉన్నది. అల్లూరుతో పాటు నాలు గు గ్రామాలకు తాగునీరు సరఫరా కావ డం లేదు. వేసవి కావడంతో ఈ సమస్య జఠిలంగా మారింది. జడ్పీ ప్రత్యేక నిధులతో మరమ్మత్తులు చేపట్టడం లేదు. ఈ అంశాలన్నీ మండల సాధారణ సర్వసభ్య సమావేశంలో లేవనెత్తే అంశా లైనా ఇవి కేవలం చర్చలకే పరిమితం చేస్తు న్నారు. పాలకులు, అధికారులు సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతారా లేక కేవలం చర్చలకే పరిమితం చేస్తారా అని ప్రజల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.


ట్యాంకర్ల వద్ద ప్రజల తాగునీటి కష్టాలు (ఫైల్)

న్యూస్ బాక్స్

నీటి సరఫరాకు పైపులైన్ల వాల్‌ఫిట్స్ నిర్మాణం


బీకే.నగర్ సీసీరోడ్డులో వాల్ ఫిట్స్ ఏర్పాటుకు చేపట్టిన నిర్మాణం

కావలి, మార్చి 15 (ఆంధ్రజ్యోతి):అమృత్‌పథకం కింద పట్టణంలోని ప్రతిఇంటికీ తాగునీటిని అందించేందుకు అవసరమైన వాల్‌ఫిట్స్ నిర్మాణాలు చేపడుతు న్నారు. గతంలో కొన్ని ప్రాంతాల్లోని పైపులైన్లకు కనెక్షన్‌లు ఇవ్వకుండా ఎక్కడికక్కడ వదిలేశారు. అయితే ఈ పథకంలో భాగంగా ప్రతిఇంటికీ కొళాయి కనెక్షన్ ఇవ్వాల్సి ఉన్నందున గతంలో అర్థాంతరంగా నిలిపివేసిన పైపులైన్ల నిర్మాణ పనులను ప్రస్తుతం చేపడుతున్నారు. ప్రతివీధికి అవసరమై తాగునీరు అందించేందుకు వీలుగా ఈ నిర్మాణ పనులు చేపడుతున్నారు. ఆ నిర్మాణాలు పూర్తి చేసిన తర్వాత ప్రతి ఇంటికీ కొళాయి కనెక్షన్లను ఇచ్చేందుకు మున్సిపల్ అధికారులు సిద్ధం అవుతున్నారు.

'చిలుమూరు'కు అవుట్ స్టాండింగ్ స్కాలర్ అవార్డు


అవార్డు అందుకుంటున్న ఆచార్య చిలుమూరు శ్రీనివాసరావు

కావలి టౌన్, మార్చి15 (ఆంధ్రజ్యోతి): విక్రమ సింహపురి యూనివర్సిటీ కావలి పీజీ కళాశాల ఆచార్యుడు చిలుమూరు శ్రీనివాసరావుకు అవుట్ స్టాండింగ్ ఎడ్యుకేటర్ అండ్ స్కాలర్ అవార్డు లభించింది. తమిళనాడు రాష్ట్రం కొయంబత్తూరుకు చెందిన నేషనల్ ఫౌండేషన్ ఫర్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ సంస్థ నిర్వహించిన గ్లోబల్ కంక్లేవ్ ఆన్ సస్టైనబుల్ డెవలప్‌మెంట్‌పై జరిగిన జాతీయస్థాయి కార్యక్రమంలో పాల్గొన్న ఆయన అవార్డు అందుకున్నారు. శనివారం శ్రీనివాసరావును పీజీ కళాశాల వీఎస్ యూ అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

కాన్షీరాంకు ఘన నివాళి


నివాళులర్పిస్తున్న అభిమానులు

అల్లూరు, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): బహుజన సమాజ్‌వాదీ పార్టీ వ్యవస్థాపకుడు కాన్షీరాం జయంతిని పురస్కరించుకొని శనివారం స్థానిక పాతబస్టాండు కూడలిలో ఆయన చిత్రపటానికి ఘన నివాళులర్పించారు. అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎల్లు సాల్మన్‌రాజు ఆధ్వర్యంలో జరిగిన వేడుకలో గాలి వేణుగోపాల్, సతీష్, పప్పు సుధాకర్, హేమంత్ కుమార్, పాశం దయాకర్, పానేటి హేమంత్ పాల్గొన్నారు.

ఫోక్సో చట్టంపై అవగాహన



మాట్లాడుతున్న సీనియర్ న్యాయవాది కోటయ్య

కందుకూరు, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక వివేక డిగ్రీ కళాశాల విద్యార్థులకు ఫోక్సో చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సీనియర్ న్యాయవాది కోటయ్య పాల్గొని మాట్లాడారు. 18ఏళ్లలోపు బాలికల రక్షణార్థం కఠినమైన నిబంధనలతో కూడిన ఫోక్సో చట్టం తీసుకవచ్చారని తెలిపారు. విద్యార్థులు చెడు ఆకర్షణలకు దూరంగా ఉంటూ చదువపై దృష్టి సారించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. అలాగే కందుకూరు బార్ అసోసియేషన్ సభ్యులు సంపత్, న్యాయవాది పంతగాని వెంకటేశ్వర్లు మాట్లాడారు. విద్యార్థిదశలోనే చదువుపై దృష్టి సారిస్తే మిగిలిన జీవితం సుఖంగా సాగుతుందన్నారు. కార్యక్రమంలో వివేకా డిగ్రీ ప్రిన్సిపాల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

పబ్లిక్ నోటీసు

[illegible] శ్రీరామ్ ఫైనాన్స్ [illegible] కందుకూరు బ్రాంచి [illegible]

ఆస్తి వివరములు

[illegible]

స్థలం: కందుకూరు
తేది.15-03-2025
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగంతో ప్రమాదం

- ఘనంగా స్వచ్ఛాంధ్ర- స్వచ్ఛ దివస్‌పై ర్యాలీలు
- పారిశుధ్య పనులు చేపట్టిన అధికారులు, సిబ్బంది


కావలిరూరల్: ప్రతిజ్ఞ చేయిస్తున్న తహసీల్దారు శ్రావణ్‌కుమార్

కావలి, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగంతో పెను ప్రమాదం పొంచిఉందని మున్సిపల్ కమిషనర్ జీ.శ్రావణ్ కుమార్ తెలిపారు. స్వచ ఆంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కమిషనర్ ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బంది శనివారం పట్టణంలో ప్లాస్టిక్ వినియోగంతో కలిగే అనర్థాలను వివరిస్తూ ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం నుంచి ట్రంకు రోడ్డు మీదుగా గాంధీ బొమ్మసెంటర్, ఉదయగిరి బ్రిడ్జి సెంటర్ వరకు ఈ ర్యాలీ కొనసాగింది. అనంతరం బ్రిడ్జి సెంటర్‌లో మానవహారం నిర్వహించి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగిస్తే పొంచి ఉన్న ప్రమాదాలను గురించి ప్రయోగాత్మకంగా వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఆర్వో పణికుమార్, డీఈ సాయి కుమార్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, సచివాలయ, మెప్మా సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్‌రహిత వస్తువులు వాడండి

కందుకూరు, (ఆంధ్రజ్యోతి): ఒకసారివాడి పడేసే ప్లాస్టిక్ కాకుండా పర్యావరణరహిత వస్తువులను వాడాలని స్థానిక టీఆర్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సుజాత సూచించారు. కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విభాగం ఆధ్వర్యంలో చేపట్టిన స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ప్రతినెలా మూడో శనివారం చేపట్టే ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా కళాశాల ఆవరణలో విద్యార్థులు, అధ్యాపకులు ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి చెత్త కుండీల్లో వేశారు. అనంతరం ర్యాలీ నిర్వహించి ప్లాస్టిక్ రహిత వస్తువులను వినియోగించాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో రాజగోపాల్ బాబు, అకాడమిక్ కోఆర్డినేటర్ ఎన్.వి శ్రీహరి, ఎన్‌ఎస్‌ఎస్ కో ఆర్డినేటర్ కోటపాటి నరేష్‌రాజా, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో..

ఉలవపాడు, (ఆంధ్రజ్యోతి): స్థానిక ఎంపీడీవో కార్యాలయం, ప్రభుత్వ కార్యాలయాల సముదాయంలోని ఐసీడీఎస్ ప్రాజెక్టు ప్రాంగణంలో సీడీపీవో అరుణ, సూపర్‌వైజర్లు పారిశుధ్య పనులు చేపట్టారు. అలాగే స్థానిక గ్రంథాలయంలో చెదలు పట్టిన పుస్తకాలు, ఆట స్థలంలోని మొక్కలు గ్రంథపాలకుడు కోటేశ్వరరావు తొలగించారు. గ్రామ పంచాయతీల్లో పారిశుధ్య కార్మికులు ప్రత్యేక కార్యక్రంగా చేపట్టి రోడ్డుపైన చెత్త, మురుగును తొలగించి బ్లీచింగ్ చల్లారు.

పేపరు, నార సంచులను వాడుదాం

కలిగిరి, (ఆంధ్రజ్యోతి):ప్లాస్టిక్‌రహిత సమాజ నిర్మాణానికి ప్రజలంతా సహకరించాలని ఎంపీడీఓ ప్రత్యూష ప్రజలకు పిలుపునిచ్చారు. కలిగిరి పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీఓ మాట్లాడారు. కూరగాయలు, ఫల సరుకుల దుకాణాల్లో ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడానికి అధికారులు, ప్రజాప్రతినిధులు కృషి చేయాలన్నారు. పర్యావరణానికి హాని కలిగించని పేపరు, నార సంచులతో పాటు, రాగి వస్తువుల వాడకాన్ని ప్రోత్సాహకానికి చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కార్యదర్శి రవిచంద్ర, సర్పంచ్ రాగి దివ్య, యల్లకర సతీష్, పుల్లా వేమనారాయణ, పుల్లా రవి, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

ఆముదాలదిన్నెలో స్వచ్ఛాంధ్ర

కావలి రూరల్, (ఆంధ్రజ్యోతి): తహసీల్దార్ శ్రావణ్‌కుమార్ ఆముదాలదిన్నెలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామంలో ప్లాస్టిక్‌ను నివారించి ప్లాస్టిక్‌రహిత గ్రామంగా తీర్చిదిద్దాలన్నారు. పాఠశాల పరిసరాలతో పాటు గ్రామంలోని రోడ్ల వెంట మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని సచివాలయ సిబ్బందికి, గ్రామస్తులకు వివరించారు. ప్రతిఒక్కరూ మరుగుదొడ్ల వినియోగించుకోవాలని బహిరంగ మల విసర్జన చేయరాదని గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించారు.

బీరం గుంటలో..

అల్లూరు (ఆంధ్రజ్యోతి): చెత్తనుండి సంపద తయారీ కేంద్రాన్ని పటిష్ఠంగా అమలు చేయాలని ఎంపీడీఓ రజనీకాంత్ తెలిపారు. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా బీరం గుంటలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. తడి, పొడి చెత్తను సేకరించి షెడ్డుకు తరలించి వర్మీకంపోస్టు ఎరువును తయారీపై నిర్లక్ష్యం వీడాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలంటే మన చుట్టుపక్కల ప్లాస్టిక్ ఉండకూడదన్నారు. కార్యక్రమంలో ఈవో పీఆర్డీ పెంచల వీరేంద్ర, డీటీ ప్రవీణ్‌కుమార్, వ్యవసాయాధికారి వెంకటేశ్వర్లు, నాయకులు శ్రీనివాసులు, కప్పిర విష్ణు, రఘు పాల్గొన్నారు.



కావలి: ర్యాలీలో పాల్గొన్న మున్సిపల్ అధికారులు, సిబ్బంది


కందుకూరు: కళాశాల ప్రాంగణంలో చెత్త తొలగిస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు


కలిగిరి: నారసంచులను వాడాలని సూచిస్తున్న ఎంపీడీఓ ప్రత్యూష


ఉలవపాడు: పాల్గొన్న సీడీపీవో అరుణ

కంప్యూటర్ వితరణ


మైకు సెట్ అందచేస్తున్న బీజేపీ అధ్యక్షుడు మాలేపాటి మల్లికార్జున

కలిగిరి, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అమలుతో పాటు నాణ్యమైన విద్యనందిస్తున్నట్లు పాఠశాల పూర్వవిద్యార్థి ఆవుల కృష్ణారెడ్డి తెలిపారు. విద్యార్థుల సౌకర్యార్థం శనివారం పాఠశాలకు కంప్యూటర్‌ను వితరణగా అందజేశారు. హెచ్ఎం బీమేశ్వర మాట్లాడారు. అర్హత, అనుభవం కలిగిన ఉపాధ్యాయుల విద్యాబోధనతో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఉన్నతస్థానాల్లో నిలవడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు సుగుణమ్మ ఉన్నారు.

మైకుసెట్ వితరణ

కొండాపురం, (ఆంధ్రజ్యోతి):స్థానిక ఆదర్శ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులు ప్రిన్సిపల్ షేక్ ఖాదర్‌భాషా ఆధ్వర్యంలో సరస్వతీ పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ మండలాధ్యక్షుడు మాలేపాటి మల్లికార్జున పాఠశాలకు మైకుసెట్ వితరణగా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రిన్సిపల్ ఖాదర్ భాషా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, చల్లా చినమాలకొండయ్య, కర్రా భాస్కర్ పాల్గొన్నారు.

మాలకొండ ఆదాయం రూ.8.4 లక్షలు

వలేటివారిపాలెం, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): మాలకొండ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామికి శనివారం భక్తుల నుంచి రూ.8.4 లక్షల ఆదాయం లభించినట్లు ఆలయ డిప్యూటీ కమిషనర్ కే.వి సాగర్‌బాబు శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అష్టోత్తరం టిక్కెట్లతో పాటు వివిధ రూపాల్లో ఈ ఆదాయం లభించినట్లు ఆలయ డిప్యూటీ కమిషనర్ సాగర్‌బాబు తెలిపారు.

భిక్షాటన చేయించరాదు

వలేటివారిపాలెం, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): పిల్లలను బడికి పంపించకుండా భిక్షాటన చేయించడం చట్టరీత్యా నేరం అని ఏఎస్ఐ బ్రహ్మయ్య తెలిపారు. శనివారం ఆయన మాలకొండలో పిల్లలతో భిక్షాటన చేయిస్తున్న తల్లిదండ్రులకు ఆయన అవగాహన కల్పించి మాట్లాడారు. పేదపిల్లలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు


మాలకొండలో అవగాహన కల్పిస్తున్న ఏఎస్ఐ బ్రహ్మయ్య

'పది' పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

- పరీక్ష కేంద్రం 100 మీటర్ల పరిధి వరకు 144సెక్షన్ అమలు

లింగసముద్రం, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): సోమవారం నుంచి ప్రారంభమయ్యే 10వ తరగతి పరీక్షలకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. మండలంలోని లింగసముద్రం, పెదపవనిలోని జడ్పీ హైస్కూళ్లలోని పరీక్షా కేం ద్రాల్లో శనివారం విద్యార్థులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. లింగసముద్రం కేఆర్ జడ్పీ హైస్కూల్ పరీక్షా కేంద్రంలో 216 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారు. వీరిలో స్థానిక హైస్కూల్‌లో 91మంది, తిమ్మారెడ్డిపాలెం ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు 42మంది, స్థానిక కేజీబీవీ విద్యార్థినులు 38, మొగిలిచెర్లలోని హైస్కూల్ విద్యార్థులు 30మంది ఉన్నట్లు చీఫ్ సూపరింటెండెంట్ మాధవరావు తెలిపారు. అలాగే డిపార్ట్‌మెంటల్ అధికారిగా ఎస్.సుబ్బరామయ్య, 15మంది ఇన్విజిలేటర్లను నియమించారని చెప్పారు. అదేవిధంగా పెదపవని భోరావు జడ్పీ హైస్కూల్‌లోని పరీక్షా కేంద్రంలో 175మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. వీరిలో స్థానిక హైస్కూల్ విద్యార్థులు75 మంది, స్థానిక డా.బీఆర్ అంబేడ్కర్ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థినులు 81 మంది, స్థానిక ప్రతిభ బాల విద్యాలయం విద్యార్థినులు 19 మంది పరీక్షలు రాస్తున్నట్లు చీఫ్ సూప రింటెండెంట్ కె.కమల్‌కుమార్ చెప్పారు. 13మంది ఇన్విజిలేటర్లు, డిపార్ట్‌మెంటల్ అధికారిగా ఎస్.సుబ్బరామయ్యను నియమించారన్నారు. విద్యార్థులకు అవసరమైన మంచినీరు, వైద్యం ఇతర సౌకర్యాలు అందుబాటులో ఉంచామని, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, విద్యార్థులు కాపీయింగ్‌కు పాల్పడితే చర్యలు తప్పవని ఆయా పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు చెప్పారు.

ఇలా వస్తారు.. అలా వెళతారు!

- ఒంగోలు నుంచి విధులకు వస్తున్న ఎంపీడీవో
- రాకపోకలకే సరిపోతున్న సమయం
- పరిష్కారం కాని ప్రజా సమస్యలు
- అభివృద్ధిపై కొరవడిన పర్యవేక్షణ
- పట్టించుకోని ఉన్నతాధికారులు

వలేటివారిపాలెం, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): మండల ఎంపీడీఓ నరేంద్రదేవ్ సమయం రాకపోకలకే సరిపోతుంది. ఉదయం గం10:35లకు రావాల్సిన ఎంపీడీఓ మధ్యాహ్నం 12గంటలు అయినా కార్యాలయానికి రావడం లేదు.వివిధ పనులపై ఎంపీడీఓ కోసం వచ్చిన ప్రజలు ఎదురుచూసి ఎప్పటికీ రాకపోడంతో వెనుదిరిగి వెళ్లిపోతున్నారు. ఈ సంఘటన ఈ శనివారం రోజు మాత్రమే కాదు. ఆయన బాధ్యతలు తీసుకున్నప్పటి నుంచి ఇదే తంతుగా జరుగుతుంది. ఉన్నతాధికారులు, పాలకులు ఈ విషయాన్ని పట్టించుకోవడం లేదు ఎవరైనా ప్రజలు ఫోన్ చేస్తే నేను వచ్చేది ఇలాగే. నేను ఒంగోలు నుంచి రావాలి. నా భార్యను డ్యూటీకి తీసుకెళ్లి నేను డ్యూటీకి రావాలి. అందువలనే నాకు ఆలస్యం అవుతుందని సమాధానం ఇస్తున్నారు. ఈ విషయంపై తాను స్థానిక ఎమ్మెల్యేకు అనుమతి తీసుకున్నట్లు నిర్లక్ష్య సమాధానం చెబుతున్నారు.

- పర్యవేక్షణ చేయరు..


మధ్యాహ్నం 12 గంటలకు కూడా ఖాళీగా ఉన్న ఎంపీడీఓ కుర్చీ

21 పంచాయతీల్లో రూ.3కోట్ల ఉపాధి నిధులతో 25సిమెంటు రోడ్ల పనులు జరుగుతున్నాయి. అలాగే రూ.7కోట్లతో రోళ్లపాడు, కొండసముద్రం, శింగమనేనిపల్లె, కళవళ్ల గ్రామాలకు అనుసంధానం చేసే తారురోడ్ల పనలు జరుగుతున్నాయి. అన్ని గ్రామాల్లో జోరుగా ఉపాధి పనులు జరుగుతున్నాయి. ఏ ఒక్క అభివృద్ధి పనులను ఆయన పరిశీలించిన పాపాన పోలేదు. ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలను ఆకస్మిక తనిఖీలు చేసిన సందర్భాలే లేవు. ప్రతి రోజూ మధ్యాహ్నం 12గంటలకు కార్యాలయానికి రావడం సాయంత్రం 4గంటలకే వెళ్లడం పరిపాటిగా మారింది. ఎంపీడీఓ సమయపాలన పాటించకపోతే ఆయన పరిధిలోని సిబ్బంది సమయపాలన ఎలా పాటిస్తారు. ఎంపీడీఓను ఆసరాగా చేసుకొని సచివాలయ ఉద్యోగులు కూడా సమయపాలన పాటించక పోవడంతో సకాలంలో ప్రజలకు సేవలు అందడం లేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సమయపాలన పాటించి సకాలంలో ప్రజలకు సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

కామధేను కేంద్రం అభివృద్ధికి కృషి చేస్తా: ఎమ్మెల్యే కాకర్ల

కొండాపురం, మార్చి15 (ఆంధ్రజ్యోతి): చింతలదీవి పశుసంవర్థక క్షేత్రంలో ఏర్పాటు చేసిన జాతీయ కామధేను పునరుత్పత్తి కేంద్ర అభివృద్ధికి కృషి చేస్తానని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తెలిపారు. శనివారం కేంద్రాన్ని ఆయన సందర్శించి పిండోత్పత్తి ల్యాబ్‌ను పరిశీలించి వైద్యాధికారులతో వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కామధేను కేంద్రాన్ని గత ఐదేళ్లలో పట్టించుకున్న నాధుడు లేడన్నారు. మేలిరకమైన జాతులతో రైతులకు మేలు జరుగుతుందని కేంద్రానికి వచ్చి వైద్యాధికారుల సలహాలు తీసుకోవాలన్నారు. అసెంబ్లీలో ఈ విషయాన్ని రాష్ట్ర వ్యవసాయ మంత్రి దృష్టికి తీసుకువెళ్తామన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ దామా మహేశ్వరరావు, నెల్లూరు పార్లమెంటు అధికార ప్రతినిధి యారవ క్రిష్ణయ్య, మండల మాజీ ఉపాధ్యక్షుడు చంద్రబాబునాయుడు, తెలుగు యువత అధ్యక్షుడు దాసరి అశోక్, టీడీపీ నాయకులు, అధికారులు పెద్దస్వామి, రామన్, దేవరాజు పాల్గొన్నారు.


కేంద్రంలోని పశువులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కాకర్ల తదితరులు

పాత బిట్రగుంటలో గడ్డివామి దగ్ధం

బిట్రగుంట, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): పాతబిట్రగుంట కర్తం క్రిష్ణ ప్రసాద్‌రెడ్డికి చెందిన 5ఎకరాల గడ్డివామి శనివారం దగ్ధమైంది. పొలంలో ఏర్పాటు చేసిన గడ్డివామికి గుర్తతెలియని వ్యక్తులు నిప్పు పెట్టినట్లు స్థానికుల విషయం తెలుసుకుని వెళ్లినట్లు చెప్పారు. ఈ విషయాన్ని జిల్లా అగ్నిమాపక అధికారి శ్రీనివాసులురెడ్డికి సమాచారం ఇవ్వగా అతను కొండబిట్రగుంట వద్ద ఉన్న కావలి అగ్నిమాపక సిబ్బంది, నెల్లూరు సిబ్బందిని పంపినట్లు చెప్పారు. వీరు మంటలు పూర్తిగా అదుపులోకి తీసుకొచ్చారని తెలిపారు.


మంటలార్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

గ్రేడింగ్‌పై అవగాహన


పొగాకు గ్రేడింగ్ విధానాన్ని పరిశీలిస్తున్న బోర్డు అధికారి లక్ష్మణరావు

కందుకూరు, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): గ్రేడింగ్ విధానంను బట్టి పొగాకు వేలం, అమ్మకాలు జరగుతాయని పొగాకు బోర్డు తేలిక నేలల ప్రాంతీయ అధికారి ఎం.లక్ష్మణరావు రైతులకు సూచించారు. శనివారం ఆయన కందుకూరు-1 వేలం కేంద్రంను సందర్శించి పొగాకు గ్రేడింగ్ విధానాన్ని పరిశీలించి మాట్లాడారు. లోగ్రేడ్, హీట్, సాఫ్ట్ డ్యామేజ్ ఉన్న పొగాకు బేళ్లను వేలం కేంద్రంకు తీసుకురావద్దని సూచించారు. అమ్మకాలు ప్రారంభదశలో ఉన్నందున నాణ్యమైన పొగాకు బేళ్ల మాత్రమే తీసుకురావాలన్నారు. రైతులకు తగిన గిట్టుబాటు ధర కల్పించేలా వేలంలో పాల్గొనాలని వ్యాపారవేత్తలతో మాట్లాడారు. వేలం ప్రక్రియ సజావుగా సాగేలా చూడాలని వేలం నిర్వాహణ అధికారి కిరణ్, సిబ్బంది సూచనలిచ్చారు.

అంబేడ్కర్ ఆలోచనతోనే సమ సమాజం

- రాడికల్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర నాయకులు ఉజ్వల్

కావలి టౌన్, మార్చి15 (ఆంధ్రజ్యోతి) అంబేడ్కర్ ఐడియాలజితోనే సమసమాజ స్థాపన సాధ్యమని రాడికల్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర నాయకులు వై.ఉజ్వల్ తెలిపారు. శనివారం స్థానిక వెంకగళరావు నగర్‌లోని రోటరీ క్లబ్ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌చార్జి ఆత్మకూరు రామకోటయ్య ఆధ్వర్యంలో పార్టీ నియోజకవర్గ సమావేశం జరిగింది. ముందుగా ట్రంకు రోడ్డు బ్రిడ్జి కూడలిలోని అంబేడ్కర్ విగ్రహానికి నాయకులతో కలిసి పూలమాలలు వేశారు. సమావేశంలో అంబేడ్కర్, కాన్షిరామ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉజ్వల్, రామకోటయ్యలు మాట్లాడారు. దళిత బాంధవు డు కాన్షిరాం 91వ జయంతిని పురస్కరించుకుని మార్చి 15న భారత రాజ్యాధికార దినోత్సవంగా జరుపుకుందామన్నారు. కాన్షిరాం స్ఫూర్తి తో అంబేడ్కర్ ఐడియాలజీతో అందరూ ఏకమై ముందుకు కదలి రాడికల్ పార్టీ ఆఫ్ ఇండియాను బలోపేతం చేసుకోవాలన్నారు. సమావేశంలో రాష్ట్ర నాయకులు ఆత్మకూరు రాములు, గోని సురేష్, నక్కా గిరి, కాకి మల్లికార్జున, నాగార్జున, జెడ్డా వెంకయ్య, ఎస్.మల్లి తదితరులు పాల్గొన్నారు.

నేడు కావలిలో ఉచిత కంటివైద్యశిబిరం

కావలి, మార్చి15 (ఆంధ్రజ్యోతి): మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక రామ్మూర్తి పేటలోని సాయిబాబా మందిరంలో ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు ఆర్యవైశ్యసంఘం అధ్యక్ష, కార్యదర్శులు తటవర్తి రమేష్, కార్యదర్శి ఓరుగంటి రామక్రిష్ణలు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. మోడరన్ ఐ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ సెంటర్ నెల్లూరు వైద్య బృందం ప్రపంచ గ్లోకోమా వారోత్సవాల సందర్భంగా ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

ప్రభుత్వ భూ ఆక్రమణలపై చర్యలు

కొండాపురం, మార్చి15 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ భూ ఆక్రమణలపై మండల రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకున్నారు. మర్రిగుంట పంచాయతీలోని ఆక్రమిత ప్రభుత్వ భూముల్లో శనివారం హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. రెవెన్యూ అధికారులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన ఒక వ్యక్తి వివిధ సర్వే నెంబర్లలోని 63.95 ఎకరాలు ఆక్రమించుకున్నారని చెప్పారు. దీనిపై సర్పంచ్ గోపి చేసిన ఫిర్యాదు మేరకు ఈ చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. ఈ మేరకు ఆ వ్యక్తిపై క్రిమినల్ కేసు నమోదు చేశామన్నారు. సదరు భూముల్లోకి ఎవరూ రాకుండా చర్య తీసుకోవాలన్నారు.



ప్రభుత్వ విద్యార్థులకు వివరిస్తున్న మహేన్‌రెడ్డి

రూ.3 వేలకే కంప్యూటర్!

• పదో తరగతి విద్యార్థి ఘనత

కంప్యూటర్ ప్రతి ఒక్కరికి అవసరమైన ఈ రోజు ల్లో దానిని అతి తక్కువ ధరకే అందించాలన్న సంకల్పంతో ఓ ఉన్నత శ్రేణి విద్యార్థి కేవలం రూ.3 వేలకే కొనుగోలు చేసేలా రూపొందించాడు. నెల్లూరురూరల్ మండలం కలివెల పాళెంకు చెందిన చెన్నారెడ్డి మను క్రాంత్‌రెడ్డి తనయుడు మహేన్‌రెడ్డి టెన్త్ చదువుతున్నాడు. తనకున్న కంప్యూటర్ పరిజ్ఞానంతో హార్డ్‌వేరును తయారు చేసి ప్రోగ్రామింగ్, లెర్న్ తయారు చేసి దాని పనితీరును శనివారం కలివెలపాళెం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు వివరించాడు. ఇందులో యూట్యూబ్, కాల్‌క్యులేటర్ ఉంటాయని, టీవీ, మానిటర్‌కు ఇంటర్‌నెట్ ద్వారా కనెక్ట్ చేసుకోవచ్చని తెలిపారు. పేద కుటుంబాల విద్యార్థులకు ఈ కంప్యూటర్ రూ.3 వేలకే అందించడమే గాక కంప్యూటర్ జ్ఞానం పెరిగేందుకు దోహదపడుతుందని మహేన్‌రెడ్డి చెప్పుకొచ్చారు.

- నెల్లూరురూరల్, (ఆంధ్రజ్యోతి)

ప్లాస్టిక్ రహిత సమాజానికి కృషి చేయాలి

• జడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ

నెల్లూరు(విద్య), మార్చి 15(ఆంధ్రజ్యోతి) : ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ అన్నారు. నగరంలోని కస్తూర్బా కళాక్షేత్రంలో శనివారం సాయంత్రం నిర్వహించిన స్వచ్ఛఆంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను వినియోగించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రభుత్వం దీనిపై కఠినంగా వ్యవహరించాలన్నారు. ప్లాస్టిక్‌ను అరికట్టేందుకు సమష్టిగా కృషి చేస్తే వాటివల్ల వచ్చే అనర్థాలను నివారించవచ్చని తెలిపారు. అనంతరం పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ స్రవంతి, నగరపాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్‌యాదవ్, అడిషనల్ కమిషనర్ నందన్, డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఎంఈవోలు తిరుపాలు, మురళీకృష్ణ, ఎన్‌వైకే అధికారి మహేంద్రరెడ్డి, డాక్టర్ ప్రసన్న, డాక్టర్ పూర్ణ, డాక్టర్ సాయిప్రియలు పాల్గొన్నారు.

● నెల్లూరు(జడ్పీ): జిల్లా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ పాల్గొన్నారు. అధికారులతో కలిసి ప్రత్యేక ర్యాలీ నిర్వహించారు. అనంతరం కార్యాలయంలో ప్లాస్టిక్ కవర్లు, చెత్త, ఇతర వ్యర్థాలను తొలగించారు. ఈ కార్యక్రమంలో సీఈవో విద్యారమ, ఉద్యోగులు పెంచలయ్య, కొండయ్య, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ అరుణమ్మ, మేయర్ స్రవంతి, పక్కన కమిషనర్ సూర్యతేజ

డీఆర్‌డీఏ, సీడాప్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ

నెల్లూరు(హరనాథపురం), మార్చి 15(ఆంధ్రజ్యోతి) : జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, సీడాప్ ఆధ్వర్యంలో గ్రామీణ నిరుద్యోగ యువతకు వివిధ కోర్సుల్లో ఉచిత శిక్షణ ఇస్తామని డీఆర్ డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ నాగరాజ కుమారి ఒక ప్రకటనలో తెలిపారు. టెలికాం, బ్రాడ్ బ్యాండ్ టెక్నీషియన్, కంప్యూ టరింగ్, పెరిఫరల్స్ తదితర కోర్సుల్లో శిక్షణ కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. పదో తరగతి నుంచి డిగ్రీ వరకు చదివిన 18 నుంచి 30 ఏళ్ల వయసు గల అభ్యర్థులు ఈ శిక్షణకు అర్హులని తెలిపారు. ఉచిత వసతి, భోజన సదుపాయాలతో పాటు మూడు నుంచి ఐదు నెలల పాటు ఈ శిక్షణ ఉంటుందని పేర్కొన్నారు. శిక్షణ అనంతరం సర్టిఫికెట్ జారీ చేయడమే కాకుండా ఉపాధి కల్పిస్తామని పేర్కొ న్నారు. అర్హత కలిగిన వారు బయోడేటా, ఆధార్‌కార్డు, విద్యార్హత సర్టిఫికెట్‌ల జెరాక్స్ కాపీలతో నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫొటోలు తీసుకుని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, జాబ్స్ కార్యాలయంలో సంప్రదించాలని పేర్కొన్నారు. వివరాలకు 0861 2321261, 94900 80861, 89851 20012ను సంప్రదించాలని తెలిపారు.

పకడ్బందీగా పదోతరగతి పరీక్షలు

• డీఈవో బాలాజీరావు

సంగం, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఈనెల 17 నుంచి ప్రారంభమయ్యే పదోతరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామని డీఈవో బాలాజీరావు పేర్కొన్నారు. శనివారం ఆయన స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల ఏర్పాట్లను పరిశీలించారు. పదవ తరగతి చదివే విద్యార్థులతో మాట్లాడారు. ఎటువంటి భయం లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసి మంచి మార్కులు సాధించాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థులకు హాల్‌టికెట్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 33,434 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాస్తున్నారని, అందుకు 174 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ప్రతి కేంద్రంలో ప్రతి విద్యార్థికి బల్లలు, తాగునీటి వసతి, వెలుతురు ఉండే విధంగా కోత లేకుండా విద్యుత్ సదుపాయం, పోలీస్ బందోబస్తుతో పాటు మెడికల్ సిబ్బంది ఏర్పాటుకు అన్ని శాఖల అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశాలిచ్చారన్నారు. పరీక్షలకు ప్రతి కేంద్రంలో ఇన్విజిలేటర్లతోపాటు డిపార్ట్‌మెంట్ ఆఫీసర్, చీఫ్‌లను నియమించామన్నారు. అదేవిధంగా పర్యవేక్షణకు స్క్వాడ్స్, సిట్టింగ్ స్క్వాడ్స్, ఫ్లయింగ్ స్క్వాడ్స్ నియమించామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట డిప్యూటీ డీఈవో జానకీరామ్, మల్లయ్య, ప్రధానోపాధ్యాయులు బుజ్జయ్య, ఉపాధ్యాయులు ఉన్నారు.



విద్యార్థులకు హాల్ టికెట్‌లు పంపిణీ చేస్తున్న డీఈవో బాలాజీరావు

'సోమశిల'లో అక్రమవేట సాగిస్తే కఠిన చర్యలు

● మత్స్య శాఖ జేడీ నాగేశ్వరావు

అనంతసాగరం, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): సోమశిల జలాశయంలో అక్రమ చేపలవేట సాగిస్తే కఠిన చర్యలు తప్పవని మత్స్యశాఖ జేడీ నాగేశ్వరావు హెచ్చరించారు. డ్యాంలో నిషేధిత అలివి వలలతో కొందరు వేట సాగిస్తున్నట్లు ఇటీవల జాలర్లు చేసిన ఫిర్యాదు మేరకు ఆయన శనివారం తమ సిబ్బందితో కలిసి తెప్పల్లో జలాశయం ఎగువ ప్రాంతాలకు వెళ్లి చేపలవేటను తనిఖీ చేశారు. ఆయన రాకను తెలుసుకున్న అక్రమ వేటగాళ్లు పరారైనట్లు సమాచారం. ఈమేరకు ఆయన అలివి వల వేటపై హెచ్చరికలు జారీ చేశారు. నిబంధనలు ఉల్లఘించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయిస్తామని హెచ్చరించారు.

సోమశిలలో 55.470 టీఎంసీల నీరు నిల్వ

సోమశిల జలాశయం పూర్తి సామర్థ్యం 97.988 టీఎంసీలు కాగా శనివారం నాటికి 55.470 టీఎంసీలు నిల్వ ఉంది. డెల్టాకు 600, ఉత్తర కాలువకు 400, దక్షి ణ కాలువకు 350, కండలేరుకు 200 క్యూసెక్కులు సరఫరా చేస్తున్నారు.



• ఎన్నో అవార్డులు సాధించిన మనోజ్ఞ
• 500లకు పైగా నృత్య ప్రదర్శనలు
• తాజాగా గిన్నిస్‌బుక్‌లోనూ స్థానం

నాట్యమయూరం!

చిన్నతనం నుంచే ఆమె భరతనాట్యంపై మక్కువ పెంచుకుంది. కుమార్తె ఆసక్తిని గమనించిన తల్లిదండ్రులు కూడా మంచి శిక్షణ ఇప్పించారు. ఇంకే ముంది.. కాళ్లకు గజ్జెలు కట్టి నాట్యం చేస్తే ప్రతి ఒక్కరూ చప్పట్లు కొట్టాల్సిందే. ఇప్పటివరకు 500లకు పైగా ప్రదర్శనలు ఇచ్చి ఎంతోమంది నుంచి అవార్డులు అందుకున్నారు కారంపూడి మనోజ్ఞ. ఇటీవల ఆరుగంటల పాటు నిర్విరామంగా భరట న్యాటం చేసి గిన్నిస్ బుక్‌లోనూ స్థానం సంపాదించుకుంది.

- నెల్లూరు (వెంకటేశ్వరపురం, ఆంధ్రజ్యోతి)

నెల్లూరులోని రంగనాయకుల పేటకు చెందిన కారంపూడి సురేష్, హేమలత కుమార్తె కారంపూడి మనోజ్ఞ చిన్నతనంలోనే నాట్యంపై ఆసక్తి పెంచుకుంది. దీనిని తల్లితండ్రులు నగరంలోని గురుకృప కళాక్షేత్రంలోని సురభి గాయత్రి వద్ద నాట్య శిక్షణను ఇప్పించారు. భారతీయ సంప్రదాయ నాట్యకళ అయిన భరత నాట్యంలో డిప్లొమా పూర్తి చేసిన మనోజ్ఞ కూచిపూడి, ఖతక్, మోహినీ నాట్యం, ఒడిస్సీ నాట్యంలోనూ ప్రావీణ్యత సంపాదించుకుంది. అంతేకాదు.. గానంలోనూ తన కంటూ మంచి గుర్తింపు తెచ్చుకొన్నది. రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రముఖ దేవాలయాల్లో ఇప్పటి వరకు దాదాపు 500 లకుపైగా నాట్య ప్రదర్శనలు ఇచ్చింది. ఎంతోమంది ప్రముఖుల నుంచి అవార్డులు, జ్ఞాపికలను అందుకున్నారు. హోమియోపతిలో వైద్యవిద్య అభ్యసిస్తున్న మనోజ్ఞ ఇప్పటివరకు ఇండియన్ రికార్డు, నాణ్యజరి, నాణ్యమయూరం అవార్డులతో పాటు ఆహా సూపర్‌స్టార్‌లో లిటిల్ విన్నర్‌గా నిలిచింది. ఇటీవల తమిళనాడులోని తిరు వన్నియూర్ జరిగిన త్యాగయ్య చారిటబుల్ ట్రస్ట్ నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఆరు గంటలపాటు ఆపకుం డా భరతనాణ్యం చేశారు. అలాగే నాట్యముద్రలు వాటి విశిష్టతల గురించి అడిగిన ప్రశ్నలకు మనోజ్ఞ సమాధానాలు ఇచ్చారు. ఆమె ప్రతిభను పరీక్షించిన నిర్వాహకులు గిన్నిస్‌బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు అందించారు. వైద్య విద్యను అభ్యసి స్తూనే మనోజ్ఞ ఇలా నాట్యకళలో అవార్డులను కైవసం చేసుకొంటూ అందరికీ ఆదర్శంగా నిలుస్తోంది.



గిన్నిస్‌బుక్ అవార్డు అందుకుంటున్న మనోజ్ఞ

పెంచులోరి నిత్యాన్నదానానికి రూ.1.5లక్షలు

రాపూరు, మార్చి 15 (ఆంధ్రజ్యోతి) : పెంచలకోన క్షేత్రంలో నిత్యన్నదాన పథకానికి హైదరాబాద్‌కు చెందిన ఉప్పలపాటి నేహన్సి కుటుంబం రూ.1.5 లక్షల విరాళాన్ని ఆలయ ఈవో పోరెడ్డి శ్రీనివాసులు రెడ్డికి శనివారం అందచేశారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు దాతలకు స్వామివారి దర్శనం కల్పించి, వేదపండితులతో ఆశీర్వచనం చేయించారు. అదేవిధంగా వేసవి కాలం దృష్ట్యా భక్తుల కోసం ఆలయ పరిసరాల్లో చలువ పందిళ్ల ఏర్పాటు చేయనున్నారు. పందిళ్ల ఏర్పాటుకు సంబంధించి తుమ్మల జనార్దన్ రెడ్డి టెండరు దక్కించుకున్నట్లు ఈవో తెలిపారు.




శ్రీవారి కల్యాణం నిర్వహిస్తున్న వేద పండితులు





శ్రీవారికి పట్టువస్త్రాలు తీసుకెళుతున్న సీఎం చంద్రబాబు దంపతులు



మంగళసూత్రాలు చూపుతున్న వేద పండితులు



చంద్రబాబు దంపతులకు హారతి ఇస్తున్న వేద పండితుడు



అమరావతిలో..

శ్రీవారి కల్యాణోత్సవం

రాజధాని అమరావతి వెంకటపాలెంలోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో ప్రప్రథమంగా శనివారం శ్రీవారి కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో వేదమంత్రోచ్ఛరణల మధ్య అఖిలాండ కోటి బ్రహ్మాండనాయకుడి కల్యాణాన్ని తిలకించిన భక్తజన సందోహం పరవశించింది. విద్యుత్ వెలుగులతో కల్యాణ ప్రాంగణం కాంతులీనగా భక్తుల జయజయధ్వానాల మధ్య కన్నుల పండువగా జరిగింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దంపతులు, గవర్నర్ అబ్దుల్ నజీర్ తదితరుల సమక్షంలో టీటీడీ వేద పండితులు స్వామివారి కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులను భాగస్వాములను చేస్తూ కైంకర్యాలను నిర్వహించారు.

-తుళ్లూరు, ఆంధ్రజ్యోతి



గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు లడ్డూ ప్రసాదం అందజేస్తున్న బీఆర్ నాయుడు



కల్యాణం తిలకిస్తున్న కేంద్రమంత్రి పెమ్మసాని, మంత్రి ఆనం, బీఆర్ నాయుడు



పట్టువస్త్రాలు సమర్పిస్తున్న చంద్రబాబు దంపతులు, బీఆర్ నాయుడు



చంద్రబాబుకు లడ్డూ ప్రసాదం అందజేస్తున్న బీఆర్ నాయుడు



కల్యాణం తిలకిస్తున్న డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు, మంత్రి నారాయణ




వెంకటపాలెంలోని వేంకటేశ్వరస్వామి కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న గవర్నర్ అబ్దుల్‌నజీర్, సీఎం చంద్రబాబు దంపతులు, మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు తదితరులు



కల్యాణ మహోత్సవానికి హాజరైన ఎమ్మెల్యేలు పుల్లారావు, ఆనందబాబు, రామాంజనేయులు తదితరులు



కల్యాణోత్సవంలో పాల్గొన్న వేమిరెడ్డి దంపతులు, మంత్రి నారాయణ



కల్యాణాన్ని తిలకిస్తున్న పీఠాధిపతులు

సర్వేపల్లి

ఖాళీగా ఉన్న సీనియర్ అసిస్టెంట్ కుర్చీ

ఆరునెలలుగా ఎదురుచూపు

● సీనియర్ అసిస్టెంటు లేక అవస్థలు



మనుబోలు, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఆరునెలలుగా సీనియర్ అసిస్టెంటు కుర్చీ ఖాళీగానే ఉంది. గతంలో ఇక్కడ సీనియర్ అసిస్టెంటుగా పనిచేస్తున్న అమీర్‌బాషా బదిలీపై నెల్లూరుకు వెళ్లారు. దీంతో ఆయన స్థానాన్ని భర్తీ చేస్తూ తిరుపతి జిల్లాకు చెందిన ఓ ఉద్యోగిని నియమించారు. అయితే అందుకు బదులుగా నెల్లూరు జిల్లా ఉద్యోగిని తమ జిల్లాకు పంపాలంటూ తిరుపతి కలెక్టర్ ఆ ఉద్యోగి నియామకాన్ని అడ్డుకున్నారు. దీంతో సీనియర్ అసిస్టెంటు విధులను ఆరునెలలుగా డిప్యూటీ తహసీల్దార్, జూనియర్ సహాయకులు చేస్తున్నారు. సీనియర్ అసిస్టెంటు నియామకం జరిగితే కార్యాలయంలో పనులు వేగవంతంగా చేయవచ్చునని ఇతర అధికారులు చెపుతున్నారు. దీనిపై ఉన్నతాధికారులు స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



వైభవంగా నృసింహుడి కల్యాణం

రాపూరు, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): పెంచలకోనలో లక్ష్మీనర్సింహస్వామి కల్యాణం శనివారం వైభవంగా జరిగింది. ఉదయం 10 గంటలకు స్వామి, అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను నిత్య కల్యాణ మండపంలో కొలువుదీర్చి కల్యాణం చేశారు. రాత్రి స్వామి, అమ్మవార్లకు ఊంజల్ సేవ, క్షేత్రోత్సవం నిర్వహించినట్లు ఆలయ డిప్యూటీ కమిషనర్ పోరెడ్డి శ్రీనివాసులురెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నిషేధంపై ర్యాలీ

మనుబోలు, (ఆంధ్రజ్యోతి): స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. గ్రామంలో దుకాణాల వద్దకు వెళ్లి ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని ఎంపీడీవో జలజాక్షి కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచు కంచి పద్మమ్మ, ఈవోఆర్‌డి నారాయణ, కార్యదర్శి గరుడయ్య పాల్గొన్నారు.

ప్లాస్టిక్‌ను నిరంతర ప్రక్రియగా నిషేధిద్దాం

● సచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్రతో పిలుపునిచ్చిన జడ్పీ సీఈఓ

బుచ్చిరెడ్డిపాళెం, మార్చి15 (ఆంధ్రజ్యోతి): ప్లాస్టిక్ నిషేధంను నిరంతర ప్రక్రియగా భావించి నిషేధిస్తేనే భావితరాలకు మేలు చేకూరుతుందని జడ్పీ సీఈఓ ఎం.విద్యారమ అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం రేబాలలో నిర్వహించిన స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం స్థానిక చెత్త సంపద కేంద్రంను (ఎస్‌డబ్ల్యు పీసీ) పరిశీలించారు. చెత్తసంపద కేంద్రంలో చెత్తనుంచి తయారైన 1500కేజీల సంపదను పరిశీలించి కేంద్రం ఆవరణలో అరటి పిలకలు నాటారు. ప్లాస్టిక్‌తో కలిగే అనర్థాలను ప్రజలకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్రలో రాష్ట్రంలోనే నెల్లూరు జిల్లా ముందంజలో వుండాలన్నారు. అనంతరం గ్రామసభలో పాల్గొని సచివాలయ సిబ్బందికి చెత్త సంపద కేంద్రం నిర్వహణపై పలు విషయాలను అడిగి తెలుసుకుని సూచనలిచ్చారు. అనంతరం బుచ్చిలోని ఎంపీడీఓ కార్యాలయాన్ని సందర్శించారు. కార్యక్రమంలో రేబాల సర్పంచు భాగ్యలక్ష్మి, ఎంపీపీ శ్రీనివాసులు, ఎంపీడీఓ శ్రీహరి, ఈఓపీఆర్డీ నారాయణరెడ్డి, సెక్రటరీ, సచివాలయ సిబ్బంది, నాయకులు మస్తానయ్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



రేబాల సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న జడ్పీ సీఈఓ ఎం.విద్యారమ

ప్లాస్టిక్ వాడకం ప్రమాదకరం..

● జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్‌రెడ్డి

కొడవలూరు, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): పర్యావరణం ముప్పునకు కారకమైన ప్లాస్టిక్ వాడకం అత్యంత ప్రమాదకరం అని జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్‌రెడ్డి అన్నారు. రేగడిచెలికలో శనివారం నిర్వహించిన స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్లాస్టిక్ వాడకంతోనే క్యాన్సర్ ఇతర ప్రమాదకర వ్యాధులు బారినపడుతున్నారని చెప్పారు. అలాగే పరిసరాలు పరిశుభ్రతగా ఉంచుకుంటే ఎలాంటి రోగాలు దరి చేరవని తెలిపారు. కార్యక్రమంలో ఏపీడీవో వెంకటసుబ్బారావు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వాడకం. క్యాన్సర్‌కు స్వాగతం : చైర్‌పర్సన్

బుచ్చిరెడ్డిపాళెం, మార్చి15 (ఆంధ్రజ్యోతి): ప్లాస్టిక్ వాడకమంటే ప్రాణాంతక వ్యాధి క్యాన్సర్‌ను స్వాగతించినట్టే అని నగర పంచాయతీ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ మురళి, కమిషనర్ బాలకృష్ణ తెలిపారు. శనివారం బుచ్చిరెడ్డిపాళెంలో నిర్వహించిన స్వచ్ఛఆంధ్ర- స్వచ్ఛదివస్ ర్యాలీలో చైర్‌పర్సన్, కమిషనర్ పాల్గొని మాట్లాడారు. స్వచ్ఛాంధ్రలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రాన్ని దేశంలోనే అత్యంత పరిశుభ్రత కలిగిన రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతోనే ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని తలపెట్టిందన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, మెప్మా, పొదుపు సంఘాల మహిళలు, సచివాలయాలు, నగర పంచాయతీ అధికారులు, సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.



ర్యాలీలో పాల్గొన్న నగర పంచాయతీ చైర్‌పర్సన్, కమిషనర్ తదితరులు

డిగ్రీ సప్లీమెంటరీ పరీక్షలకు 34 మంది గైర్హాజరు

వెంకటాచలం, మార్చి 15 (ఆంధ్రజ్యోతి) : విక్రమ సింహపురి యూనివర్సిటీ పరిధిలోని అనుబంధ కళాశాలలో శనివారం జరిగిన డిగ్రీ నాల్గవ సెమిస్టర్ సప్లిమెంటరీ పరీక్షలలో 34 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు వీఎస్‌యూ పరీక్షల నిర్వాహణాధికారి డాక్టర్ ఆర్ మధుమతి ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం జరిగిన డిగ్రీ నాల్గవ సెమిస్టర్ పరీక్షలలో 258 మంది విద్యార్థులకు గాను 224 మంది హాజరయ్యారన్నారు.

పెంచలకోన క్షేత్రంలో స్వచ్ఛ ఆంధ్ర

రాపూరు, మార్చి 15 (ఆంధ్ర జ్యోతి): దేవదాయ ధర్మాదాయ శాఖ, విజయవాడ ఆదేశాల మేరకు పెంచలకోన క్షేత్రంలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్మికులు, సిబ్బంది కలిసి దేవస్థాన పరిసర ప్రాంతాలను శుభ్రపరచి, ప్లాస్టిక్ సంచులను తొలగించారు. పారిశుధ్య సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ కమిషనర్ పోరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



ప్రతిజ్ఞ చేస్తున్న దేవస్థాన సిబ్బంది

వీధులను శుభ్రం చేసిన టీడీపీ నేతలు

విడవలూరు, మార్చి 15 (ఆంధ్ర జ్యోతి): మండలకేంద్రంలో నిర్వహించిన స్వర్ణాంధ్ర -స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో స్థానిక టీడీపీ నేతలు పాశం శ్రీహరిరెడ్డి, పొన్నలూరు పురందర్‌రెడ్డి, సత్యవోలు సత్యంరెడ్డిలు పాల్గొన్నారు. వీరు చీపులు పట్టి వీధులను శుభ్రం చేశారు. అనంతరం ప్లాస్టిక్‌ను వాడరాదంటూ ర్యాలీని నిర్వహించారు. వరిణి పంచాయతీలో జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో నగేష్‌కుమారి, టీడీపీ నేతలు మద్దులూరు రాజ, బద్దిపూడి రాజ, కొండా రఘు, బాబురావు, తుళ్లూరు మాదవ్, తిరుపతి తదితరులు పాల్గొని ప్రజల్లో పారిశుధ్యంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



విధులను శుభ్రం చేస్తున్న టీడీపీ నేతలు

'పురమిత్ర'తో ఆన్‌లైన్ సేవలు సులభతరం

● బుచ్చి నగర పంచాయతీ కమిషనర్ బాలకృష్ణ

బుచ్చిరెడ్డిపాళెం,మార్చి15 (ఆంధ్రజ్యోతి): ఏపీ రాష్ట్ర పురపాలక పట్టణ అభివృద్ధిశాఖ రూపొందించిన "పురమిత్ర"యాప్ ద్వారా ఆన్‌లైన్ సేవలు సులభతరం అవుతాయని బుచ్చి నగర పంచాయతీ కమిషనర్ బాలకృష్ణ తెలిపారు. శనివారం నగర పంచాయతీ కార్యాలయంలో పురమిత్ర మొబైల్ యాప్‌ను సీఎం చంద్రబాబునాయుడు ప్రారంభించిన సందర్భాన్ని పురస్కరించుకుని నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో యాప్ పనితీరును సంబంధిత ఉద్యోగులు, సిబ్బందికి వివరించారు. యాప్ ద్వారా ఇంటి పన్నులు, తాగునీటి కుళాయి పన్నుల చెల్లింపులు, ట్రేడ్ లైసెన్స్‌లతో పాటు అన్ని రకాలు చెల్లింపులు, మ్యూటేషన్ చెల్లింపులు సులభతరంగా చేసే విధానంపై అవగాహన కల్పించారు. సమావేశంలో వార్డు సెక్రటరీలు, సిబ్బంది పాల్గొన్నారు.

C.R.I.M.E N.E.W.S

పోగొట్టుకున్న పర్సు అప్పగింత

● నిజాయితీని చాటుకున్న ప్రయాణికుడు

కావలి, మార్చి15 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ బస్సులో ఓ మహిళ పోగొట్టుకున్న నగలు, నగదు ఉన్న పర్సును శనివారం కావలి మండలంలోని వడ్డిపాలెం రాము (యనమల తారక్) గుర్తించి ఆ బస్సు డ్రైవర్ ద్వారా కావలి ఆర్టీసీ డీఎం రాపూరు శ్రీనివాసులకు అప్పగించి నిజాయితీని చాటుకున్నారు. ఆర్టీసీ అధికారులు తెలిపిన వివరాల మేరకు.. తిరుపతి నుంచి విజయవాడకు వెళుతున్న ఆటోనగర్ డిపో బస్సులో ప్రయాణిస్తున్న ఓ మహిళ నెల్లూరు వరకు ప్రయాణించి బస్సులో తను కూర్చున్న సీటులో రెండు బంగారు దండలు, ఉంగరం, రూ.6వేల నగదు ఉన్న పర్సును మరిచిపోయి నెల్లూరులో దిగి వెళ్లిపోయింది. ఈ విషయాన్ని గమనించిన రాము (యనమల తారక్) పర్సును బస్సు డ్రైవర్ డి.రవికి అందజేశారు. అయితే అప్పటికే బస్సు కదలటంతో ఆ పర్సును కావలి డిపోలో బస్సు డ్రైవర్‌తో కలిసి రాము కావలికి వెళ్లి డీఎంకు అప్పగించారు. డిపో మేనేజరు వారి సమక్షంలోనే పర్సును తెరిచి చూడగా అందులో ఉన్న ఆధారాలను బట్టి ఆ ప్రయాణికురాలితో ఫోన్‌లో మాట్లాడి వాటిని కావలి రెండో పట్టణ కానిస్టేబుల్ తిరుపతి స్వామి ఆధ్వర్యంలో ఆమెకు అప్పగించారు. విలువైన నగలు, నగదు ఉన్న పర్సును నిజాయితీగా అప్పగించిన ప్రయాణికుడు, బస్సు డ్రైవర్‌ను ఆర్టీసీ డీఎం అభినందించారు.



నగలు, నగదుతో ఉన్న పర్సును ఆర్టీసీ డీఎంకు అందజేస్తున్న ప్రయాణికుడు తారక్, బస్సు డ్రైవర్

ఎంబీబీఎస్ సీటు ఇప్పిస్తానని మోసం

నెల్లూరు(క్రైం), మార్చి 15(ఆంధ్రజ్యోతి): ఎంబీబీఎస్ సీటు ఇప్పిస్తామని మోసం చేసిన ఇద్దరు వ్యక్తులపై బాలాజీనగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం మేరకు.. గరంలోని రామూర్తినగర్‌లో కృష్ణ కుటటుంబం నివాసం ఉంటోంది. ఆయన తన కుమార్తెను ఎంబీబీఎస్‌లో చేర్పించేందుకు కళాశాలల కోసం చూస్తున్న సమయంలో నెల్లూరు నగరానికి చెందిన విజయకుమార్ అతని సోదరుడు సునీల్‌లు పరిచయం అయ్యారు. కర్నాటక రాష్ట్రంలో తక్కువ ధరకే ఎంబీబీఎస్ సీట్లు ఇప్పిస్తామని అన్నదమ్ములు నమ్మించి కృష్ణ వద్ద రూ.24 లక్షలు తీసుకున్నారు, నెలలు గడుస్తున్నా సీటు ఇప్పించకపోవడంతో బాధితుడు వారిని నిలదీశారు. వారు కాలయాపన చేస్తుండటంతో అనుమానం వచ్చి వారి గురించి ఆరాతీశారు. ఇప్పటికే వారిపై నెల్లూరు నగరంలోని వేదాయపాలెం, దర్గామిట్ట, పలు పోలీసు స్టేషన్‌లలో కేసులున్నాయని తెలిసింది. మోసపోయామని తెలుసుకొని బాధితుడు బాలాజీనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రమాదవశాత్తు నిప్పంటుకుని వృద్ధుడికి తీవ్ర గాయాలు

ఉదయగిరి, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): ప్రమాదశాత్తు ఒంటికి నిప్పంటుకుని కూర్మాచి చినపెంచలయ్య అనే వృద్ధునికి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని కుర్రపల్లి బీసీ కాలనీలో శనివారం చోటుచేసుకొంది. వివరాల మేరకు.. చినపెంచలయ్య తన ఇంటి ఆవరణలో వేడినీళ్ల కాచేందుకు పొయ్యి మంట వేస్తుండగా ప్రమాదవశాత్తు మంటలు లుంగీకి అంటుకున్నాయి. ఈప్రమాదంలో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు 108 వాహనానికి సమాచారం అందించడంతో వారు చికిత్స నిమిత్తం ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం ఆత్మకూరు జిల్లా వైద్యశాలకు తరలించారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

నెల్లూరు(క్రైం), మార్చి 15(ఆంధ్రజ్యోతి): చికిత్స పొందుతూ గుర్తుతెలియని 40 ఏళ్ల వ్యక్తి శనివారం మృతి చెందాడు. పోలీసుల కథనం మేరకు.. ఈనెల 13వ తేదీ సాయంత్రం గుర్తుతెలియని వ్యక్తి నగరంలోని పప్పులవీధి పార్కు వద్ద అపస్మారకస్థితిలో ఉండగా స్థానికులు 108 సహాయంతో జీజీహెచ్‌లో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. స్థానిక వీఆర్‌వో నాగేశ్వరమ్మ ఫిర్యాదు మేరకు నవాబుపేట పోలీసులు కేసు నమోదు చేశారు. మృతుని వివరాలు తెలిసిన వారు 9440796306కు సమాచారం అందించాలని నవాబుపేట ఇన్‌స్పెక్టర్ అన్వర్‌బాషా కోరారు.

సర్వేపల్లి కాలువలో పడి లారీ క్లీనర్ ..

నెల్లూరు(క్రైం), మార్చి 15(ఆంధ్రజ్యోతి): సర్వేపల్లి కాలువలో పడి లారీక్లీనర్ మృతి చెందాడు. పోలీసుల కథనం మేరకు.. నగరంలోని రంగనాయకుల పేట రైలు వీధికి చెందిన సయ్యద్ ఖాసీం అలియాస్ పెద్ద ఖాసీం(60) లారీ క్లీనర్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. మద్యం మత్తులోనో, ఇతర కారణమో తెలియదు కానీ శెట్టిగుంటరోడ్డు సమీపంలోని సర్వేపల్లి కాలువకట్టపై ఈనెల 14వ తేది రాత్రి నిద్రించారు. ప్రమాదవశాత్తు కాలువలో అదుపుతప్పి పడ్డాడు. విషయం తెలుసుకున్న కుమారుడు అబ్బాస్ అలీఖాన్ స్థానికుల సహకారంతో తండ్రిని రక్షించేందుకు యత్నించినా ఫలితం లేకుండా పోయింది. శనివారం ఖాసీం మృతదేహం నీటిలో దొరకడంతో నవాబుపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్ఐ రెహమాన్ సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి జీజీహెచ్ మార్చురీకు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఆర్టీసీ బస్సును ఢీకొన్న మినీ లారీ

● లారీ డ్రైవర్, కో డ్రైవర్‌కు తీవ్రగాయాలు

కావలి రూరల్, మార్చి15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రుద్రకోట జాతీయ రహదారిపై శనివారం తెల్లవారుజామున ముందు వెళ్తున్న ఆర్టీసీ బస్సును వెనుక వైపు నుంచి వచ్చిన లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో బస్సు వెనుక భాగం దెబ్బతినగా లారీ డ్రైవర్ శేఖర్ తలకు తీవ్రగాయలవగా, కో డ్రైవర్ మురుగేష్ కాళ్లకు గాయాలయ్యాయి. గాయపడిన వారిని హైవే అంబులెన్స్‌లో కావలి ఏరియా వైద్యశాలకు తరలించి ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం నెల్లూరుకు తరలించారు. విజయవాడ నుండి కడపకు వెళ్తున్న ఆర్టీసీ సూపర్‌లగ్జరీ బస్సు రుద్రకోట పై ఓవర్ బ్రిడ్జి ఎక్కే సమయంలో క్రిష్ణాజిల్లా కొప్పాక నుంచి తమిళనాడు వెళ్తున్న ఐషర్ లారీ ఢీకొన్నది.

చింటూను హత్య చేసింది స్నేహితులేనా?

నెల్లూరు(క్రైం), మార్చి 15(ఆంధ్రజ్యోతి): నగరంలోని ఇందిరా గాంధీనగర్‌లో శనివారం రాత్రి దారుణ హత్యకు గురైన సుజన్ కృష్ణ అలియాస్ చింటూను హత్య చేసింది తన స్నేహితులేనని తెలుస్తోంది. హత్య కేసును పోలీసులు ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్నారు. స్నేహితుడు వద్ద నుంచి చింటూకు ఫోన్ రావడంతో అక్కడికి వెళ్లినట్లు సమాచారం. స్నేహితుడు మరో నలుగురు వ్యక్తులు కత్తులతో చింటూను విచక్షణా రహితంగా నరికి హత్య చేశారు. దీనిపై వేదాయపాలెం ఇన్‌స్పెక్టర్ వీ శ్రీనివాసులరెడ్డి తన సిబ్బందితో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నిందితుల కోసం గాలింపు చర్యలు చేపడుతున్నారు.

బీద రవిచంద్ర, అజీజ్‌ను కలిసిన మత్స్యకార సొసైటీ డైరెక్టర్లు

విడవలూరు,మార్చి 14 (ఆంధ్రజ్యోతి): ఇటీవల నెల్లూరు మత్స్యశాఖ కార్యాలయంలో జరిగిన నగర మత్స్యకార సొసైటీ ఎన్నికలు జరిగాయి. సొసైటీ అధ్యక్షుడు కొమారి వేణుగోపాల్, ఉపాధ్యక్షుడిగా కొండూరు మాదవ్, కార్యదర్శిగా భక్తాని శ్రీనివాసులు ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం వీరు ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర, టీడీపీ జిల్లాధ్యక్షులు అబ్దుల్ ఆజీజ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడారు. జిల్లాలో, నగరంలో మత్స్యకారులు ఎన్నో సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు.



అబ్దుల్ ఆజీజ్‌ను సన్మానిస్తున్న మత్స్యకార సొసైటీ కమిటీ సభ్యులు

బీద రవిచంద్రను కలిసిన సర్వేపల్లి నేతలు

వెంకటాచలం, మార్చి 15 (ఆంధ్రజ్యోతి) : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర ఎమ్మెల్సీగా ఎన్నికై తొలిసారి నెల్లూరుకు రావడంతో శనివారం సర్వేపల్లి నియోజకవర్గం తరపున ఆపార్టీ టీడీపీ నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా బీదను శాలువాలతో సన్మానించారు. అనంతరం సర్వేపల్లి రైతు నేతలు వరి కంకులతో ప్రత్యేకంగా చేసిన బొకేను బీదకు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. బీదను కలిసిన వారిలో తెలుగురైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావూరి రాధాకృష్ణమనాయుడు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర, జిల్లా ఉపాధ్యక్షుడు కుంకాల దశరథ నాగేంద్రప్రసాద్, టీపీ గూడూరు మండలాధ్యక్షుడు సురేష్‌రెడ్డి, సర్వేపల్లి కెనాల్ చైర్మన్ చల్లా నాగార్జున్‌రెడ్డి, తెలుగురైతు జిల్లా అధికార ప్రతినిధి ఈపూరు సుబ్బారెడ్డి, శ్రీనివాసులురెడ్డి, వెంకటేష్, రాజేంద్ర ఉన్నారు.



వరి కంకులతో ప్రత్యేకంగా చేసిన బొకేను బీదకు అందజేస్తున్న సర్వేపల్లి రైతు నేతలు

కాకాణి చేసిన పాపాలపై సినిమా తీయవచ్చు

● తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి యనమల

వెంకటాచలం, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): గత ఐదేళ్ల వైసీపీ పాలనలో సర్వేపల్లి నియోజకవర్గంలో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి చేసిన అరాచకాలు, దౌర్జన్యాలు, పాపాలపై ఒక పుస్తకం రాయడంతోపాటు సినిమా తీయవచ్చని, త్వరలోనే కాకాణిపై వారసుడొచ్చాడు టైటిల్‌తో సినిమా తీయబోతున్నట్లు తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి యనమల రాజేంద్ర ప్రకటించారు. నెల్లూరులోని సర్వేపల్లి టీడీపీ కార్యాలయంలో శనివారం మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. వైసీపీ పాలనలో కాకాణి అండ్ బ్యాచ్ చేసిన పాపాలను పసిబిడ్డలను అడిగినా చెబుతారని, తనతోపాటు తన అనుచరులపై అక్రమ కేసులు బనాయించి 45 రోజులు జైల్లో నిర్బంధించాడని ఆరోపించారు. అనంతరం ముత్తుకూరు మండల ప్రధాన కార్యదర్శి నీలం మల్లికార్జున్ యాదవ్ కాకాణి బూతు పురాణంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కార్యక్రమంలో సర్వేపల్లి నియోజకవర్గంలోని పలువురు బీసీ నేతలున్నారు.



మాట్లాడుతున్న యనమల రాజేంద్ర, నీలం మల్లికార్జున్‌యాదవ్

రైతులకు అందుబాటులో ఏఎంసీ గోదాములు

● ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

వెంకటాచలం, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): సర్వేపల్లి నియోజకవర్గంలోని రైతులు పండించిన ధాన్యాన్ని నిల్వచేసుకునేందుకు ఏఎంసీ గోదాములను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వెంకటాచలంలో మూడు గోదాములు, ముత్తుకూరులో రెండు గోదాములు అందుబాటులో ఉన్నాయన్నారు. రెండు మండలాలలో ఉన్న 5 గోదాములలో 2858 పుట్లు నిల్వచేసుకోవచ్చన్నారు. రైతులు తక్కువ ధరకు ధాన్యాన్ని అమ్ముకుని నష్టపోకుండా, నిల్వ చేసుకుని మంచి ధరకు అమ్ముకోవాలని సూచించారు. గోదాములకు సంబంధించిన వివరాల కోసం సర్వేపల్లి ఏఎంసీ సెక్రటరీ 9182361439 ఫోన్ నెంబరుకు సంప్రదించాలన్నారు.

పది పరీక్షలకు సర్వం సిద్ధం

మనుబోలు, మార్చి 15(ఆంధ్రజ్యోతి): పదవ తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం చేసినట్లు పరీక్షల నిర్వహణ అధికారులు శనివారం తెలిపారు. మనుబోలులో రెండు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాలలో రెగ్యులర్, ప్రైవేట్ విద్యార్థులు కలిసి 270మంది వరకు పరీక్షలు రాయనున్నారు. శనివారం డిపార్టుమెంట్ అధికారులు, చీఫ్ ఎగ్జామినర్ కేంద్రాలను పరిశీలించారు. పరీక్షలు పటిష్టంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్లు చీఫ్ ఎగ్జామినర్లు కాంతారావు, చల్లా శ్రీనువాసులు తెలిపారు.

ప్రత్యేక పూజలు



అన్నదానం చేస్తున్న టీడీపీ నాయకులు

కొడవలూరు, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని మణికంఠ అయ్యప్ప స్వామి, లక్ష్మీ అమ్మవారికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు టీడీపీ నాయకులు కోవూరు వెంకీ అన్నదానం, వస్త్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అమ్మవారి పుట్టిన రోజు పురస్కరించుకుని ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. ఆయన వెంట గురుస్వాములు, నాగేశ్వరరావు, శుభరావు పాల్గొన్నారు.

కరుణించమ్మా.. కామాక్షమ్మా!

● హాల్‌టికెట్లతో ప్రత్యేక పూజలు



ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న పది విద్యార్థినులు

బుచ్చిరెడ్డిపాళెం, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): సోమవారం నుంచి పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభం కానుండడంతో తల్లీ కరుణించమ్మా...కామాక్షమ్మా మాకు జ్ఞాపకశక్తిని, ఆత్మస్థైర్యాన్ని ప్రసాదించి మంచి ఉత్తీర్ణత సాధించే శక్తిని ప్రసాదించు తల్లీ అంటూ శనివారం జిల్లా నలుమూలల నుంచి పదో తరగతి విద్యార్థులు తల్లిదండ్రులతో కలిసి వచ్చారు. హాల్ టిక్కెట్లతో ఉంచి మల్లికార్జునస్వామి, కామాక్షితాయికి పూజలు చేసి మొక్కుకున్నారు.

బీసీలకు ద్రోహం చేసిన కాకాణి

తోటపల్లిగూడూరు, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అధికారాన్ని అడ్డం పెట్టుకుని బీసీలకు నమ్మకద్రోహం చేసి వారి ఆస్తులను సర్వనాశనం చేశాడని బీసీ నాయకులు మల్లికార్జునయాదవ్, ముత్యాల శ్రీనివాసులు, మన్నెం జితేంద్ర ఆరోపించారు. వేదాయపాలెంలోని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి పార్టీ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల కోసం పోరాడే సోమిరెడ్డిని విమర్శించే అర్హత కాకాణికి లేదన్నారు. ఈ కార్యక్రమంలో వీరబోయిన గంగాధర్, తాండ్ర మునికృష్ణ, మొగల్లుంట పోతన, నెల్లపూడి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన భాగవత సప్తాహం

పొదలకూరు : లక్ష్మీ గోదా సమేత వెంకటేశ్వరస్వామి ఆలయంలో భాగవత సప్తాహం శనివారం ముగిసింది. త్రిదండి రామానుజ అహోబిల జీయర్‌స్వామి పర్యవేక్షణలో పూజా కార్యక్రమాలను రుత్వికులు జరిపించారు.

● అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు

శివాలయ ప్రాంగణంలో వున్న అయ్యప్పస్వామి జన్మదిన మహోత్సవ వేడుకలను శనివారం అయ్యప్ప భక్త బృందం వైభవంగా నిర్వహించారు. ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు జరిగాయి. సాయంత్రం రథంపై స్వామివారి గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు బ్రహ్మదేవి, రాజశేఖర్, ప్రసాద్‌స్వామి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాసులు

పెపులైన్ బాధితులకు న్యాయమైన పరిహారం అందించాలి : సీపీఎం

ముత్తుకూరు, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): ముత్తుకూరు శ్రామిక భవనంలో శనివారం సీపీఎం ఆధ్వర్యంలో భారత పెట్రోలియం పెపులైన్ బాధిత రైతుల సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు గోగుల శ్రీనివాసులు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. భారత పెట్రోలియం పైపులైను వలన రైతులు, ప్రజలు నష్టపోతున్నారని, ప్రభుత్వం, యాజమాన్యాలు న్యాయమైన పరిహారం ఇప్పించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు గడ్డం అంకయ్య, మండల కమిటీ సభ్యులు షేక్ మస్తాన్‌షా, బ్రహ్మదేవి మోహన్‌రావు, చేవూరు మల్లికార్జున, వెంకయ్య, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

అందరూ సహకరిస్తేనే స్వచ్ఛ నెల్లూరు

● స్వచ్ఛాంధ్ర కార్యక్రమాల్లో కలెక్టర్ ఆనంద్

నెల్లూరు(సిటీ), మార్చి 15(ఆంధ్రజ్యోతి) : నగర వాసులందరు పూర్తి సహకారం అందిస్తేనే స్వచ్ఛ నెల్లూరు సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ తెలిపారు. నెలలో మూడవ శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఆయన ఎన్ఎంసీ కమిషనర్ సూర్యతేజతో కలిసి నగరంలోని పలు ప్రాంతాల్లో పర్యటించి ప్రజలకు అవగాహన కల్పించి, జూట్ బ్యాగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మనతో పాటు మన పరిసరాలు శుభ్రంగా ఉన్నప్పుడే రాష్ట్రం, దేశం ఆరోగ్యంగా ఉంటుందని స్పష్టం చేశారు. ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతి పౌరుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం స్టోన్‌హౌస్‌పేటలో ప్లాస్టిక్ వల్ల కలిగే అనార్థాలపై ప్రజలు, వ్యాపారులకు వివరించారు. విక్రమ సింహపురి ఎన్ఎస్ఎస్ విభాగం, కేంద్ర యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో వీఆర్సీ కూడలి నుంచి అవగాహన ర్యాలీని వీసీ అల్లం శ్రీనివాసరావుతో కలిసి ప్రారంభించారు. కాగా నగరంలోని కొన్ని మున్సిపల్ పాఠశాలల్లో కమిషనర్ సూర్యతేజ స్వచ్ఛతపై అవగాహన కల్పించారు. మద్రాసు బస్టాండ్ వద్ద జరిగిన మానవహారంలో టీడీపీ నేత గిరిధర్‌రెడ్డి, మాజీ మేయర్ భానుశ్రీ పాల్గొన్నారు. కొన్ని పాఠశాలల్లో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు అందచేశారు.

'స్వచ్ఛ ఆంధ్ర'లో భాగస్వాములు కావాలి

నెల్లూరు(హరనాథపురం) : కలెక్టరేట్‌లో డీఆర్‌వో ఉదయభాస్కర్‌రావు, ఏవో విజయకుమార్ ఆధ్వర్యంలో చెత్తాచెదారాన్ని తొలగించి పరిసరాల పరిశుభ్రత కార్యక్రమం చేపట్టారు. జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా డీఆర్‌వో మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల్లో ప్రజలు, ఉద్యోగులందరూ పాల్గొని ఆరోగ్యవంతమైన సమాజం కోసం తనవంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

● భారత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యం లో నగరంలోని నిప్పో సెంటర్ వద్ద నాయకులు, విద్యార్థులు పరిసరాలను శుభ్రపరిచి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా భారత సేవా ఫౌండేషన్ కార్యదర్శి కాశి విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మురారి పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నివారణకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలి

నెల్లూరు(జడ్పీ): ప్రపంచాన్ని కుదిపేస్తున్న ప్లాస్టిక్ మహమ్మారిని తరిమికొట్టేందుకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. నుడా కార్యాలయంలో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అనంతరం ప్లాస్టిక్ నివారణకు ప్రతి ఒక్కరం పాటుపడదామని అధికారులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో సిటీ ప్లానింగ్ అధికారి హిమబిందు, నుడా సెక్రటరీ పెంచల్‌రెడ్డి, డిప్యూటీ ఇంజనీర్ మనోహర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కలెక్టరేట్‌లో గాంధీవిగ్రహం వద్ద ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

ప్లాస్టిక్ వస్తువులను విడనాడాలి

నెల్లూరు(వైద్యం) : ప్లాస్టిక్ వస్తువులను విడనాడినప్పుడే ఆరోగ్యకరమైన సమాజం వెలుస్తుందని ఏసీ సుబ్బారెడ్డి వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నాగరాజమన్నార్ వెల్లడించారు. ప్రభుత్వ వైద్య కళాశాలలో స్వచ్ఛాంధ్ర స్వర్ణాం ధ్ర కార్యక్రమం జరిగింది. వైద్యులు, వైద్య విద్యార్థులు పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారు. పరిశుభ్రతపై విద్యారుథలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జీజీహెచ్ అభివృద్ధి కమిటీ కో ఆర్డినేటర్ శ్రీనివాసులు, సభ్యులు మొగరాల సురేష్, బ్రహ్మారెడ్డి, మల్లికార్జున, అబిదా సుల్తానా, జీజీహెచ్ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ కళారాణి, డాక్టర్ కృష్ణమూర్తి, డాక్టర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

● కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్, ఔషధ నియంత్రణ శాఖ ఆధ్వర్యంలో ఏడీసీ వీరకుమార్‌రెడ్డి, డ్రగ్ ఇన్స్పెక్టర్ కీర్తి పవిత్ర నగరంలోని పొగతోటలో స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. అనంతరం స్వచ్ఛాంధ్ర పోస్టర్‌లను ఆవిష్కరించా రు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పేరూరి ప్రదీప్, అశోక్, వెంకటేశ్వర్లు, నరేంద్ర, ప్రసాద్, అనిల్ పాల్గొన్నారు. అలాగే కోటమిట్ట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అడిషనల్ డీఎంహెచ్‌వో డాక్టర్ ఖాదర్‌వలి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జునైద్ సిద్ధిక్, కమ్యూనిటీ కో ఆర్డినేటర్ తిరుపతయ్య, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

● జిల్లాను ప్లాస్టిక్ రహితంగా మార్చేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని టీడీపీ బీసీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు పేర్కొన్నారు. నగరంలోని 47వ డివిజన్‌లో నిర్వహించిన స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో స్థానికులతో కలసి ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి పరిసరాలను పరిశుభ్రం చేశారు. దుకాణదారులకు కూడా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ క్లస్టర్ ఇన్‌చార్జ్ డాక్టర్ గణేష్, కార్పొరేటర్ పొట్లూరి రామకృష్ణ, సిటీ స్కూల్ అధినేత మల్లికార్జున. కల్యకుంట్ల భాస్కర్, మునికుమార్, భవాని, అశోక్, మాబాషా, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యానికి హానికరం

నెల్లూరు(వ్యవసాయం) : ప్లాస్టిక్ వాడకం ఆరోగ్యానికి హానికరమని తెలుగుదేశం పార్టీ నగర మహిళా అధ్యక్షురాలు కప్పిర రేవతి పేర్కొన్నారు. నగరంలోని 51వ డివిజన్ సంతపేట మార్కెట్‌లో సింగిల్ యూస్ ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమం, ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 51వ డివిజన్ అధ్యక్షురాలు అరవ ప్రవీణ, డివిజన్ టీడీపీ నాయకులు అరవ రాజేష్, కుండా బాలకృష్ణ, కుండా మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణానికి ముప్పు

నెల్లూరు(విద్య) : ప్లాస్టిక్ వినియోగం పర్యావరణానికే ముప్పు అని అధికారులు, నేతలు పేర్కొన్నారు. స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా బుజబుజనెల్లూరులో సింగిల్‌యూజ్ ప్లాస్టిక్ వాడకం వలన కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పారిశుధ్య కార్యక్ర మాలు చేపట్టి ర్యాలీ నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పించా రు. పర్యావ రణ పరిరక్షణకు అందరూ కృషి చేస్తామని విద్యార్థు లతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బద్దెపూడి నరసింహగిరి, టీడీపీ నేతలు బి.ఆదిశేషయ్య, నాగేశ్వర రావు, కృష్ణ, శానిటేషన్ కార్యదర్శి వినూష, పాల్గొన్నారు.

● కొండాయపాళెం నగరపాలక ప్రాథమిక పాఠశాలలో ర్యాలీ నిర్వహించి విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం భాస్కర్‌రావు, స్థానిక కార్పొరేటర్ చేజర్ల మహేష్, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ దారా మల్లికార్జున్, ఉపాధ్యాయులు హరీష్, కిరణ్, సోమేశ్వరరావు, సీఆర్ఎంటీ బుజ్జమ్మ, శానిటరీ పర్యవేక్షకుడు రబ్బానీ, పాల్గొన్నారు.

● 10వ ఆంధ్ర నేవల్ యూనిట్ ఎన్‌సీసీ ఆధ్వర్యంలో కేఎన్ఆర్ పాఠశాల ఎన్‌సీసీ కేడెట్స్ మినీబైపాస్‌రోడ్డులో ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీసీ సెకండ్ ఆఫీసర్ గుండాల నరేంద్రబాబు, స్థానిక కార్పొరేటర్ విజయభాస్కర్‌రెడ్డి, రూరల్ ఎంఈవో మురళీధర్ పాల్గొన్నారు.

నెల్లూరు-పొదిలి బస్సు ప్రారంభం

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), మార్చి 15 (ఆంధ్రజ్యోతి): నెల్లూరు ఆర్టీసీ ప్రధాన బస్టాండు నుంచి ప్రకాశం జిల్లా పొదిలికి, నెల్లూరు నగరంలోని కొత్తూరు అంబాపురం టిడ్కో ఇళ్ల నుంచి కొడవలూరు మండలం నార్త్ రాజుపాలెంకు ఆర్టీసీ బస్సులను ఆర్టీసీ నెల్లూరు జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి శనివారం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లూ రు నుంచి పొదిలి బస్సు నెల్లూరులో బయలు దేరి వయా బుచ్చి, సంగం, కలిగిరి, వింజమూరు, దుత్తలూరు, వరికుంటపాడు, పామూరు, కనిగిరి మీదుగా పొదిలికి చేరుకుంటుందన్నారు. కొత్తూరు అంబాపురం టిడ్కో ఇళ్ల నుంచి బయలుదేరే బస్సు పొదలకూరురోడ్డు, డైకాస్‌రోడ్డు, పోలీసు మైదానం మీదుగా ఆర్టీసీ, వీఆర్సీ, గాంధీబొమ్మ, బోసుబొమ్మ, ఆత్మకూరు బస్టాండు, వెంకటేశ్వరపురం, పడుగుపాడు, నార్త్‌రాజుపాలెంకు చేరుకుంటుందన్నారు. ప్రయాణికుల సౌకర్యార్థం ఈ బస్సులను నడుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎం మురళీబాబు, సీటీఎం షమీమ్, 1వ డిపో మేనేజర్ మురళీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



బస్సును ప్రారంభిస్తున్న జోనల్ చైర్మన్ సురేష్‌రెడ్డి

ఎమ్మెల్సీ బీదకు పలువురి అభినందనలు

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట), మార్చి 15 (ఆంధ్రజ్యో తి): తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ బీద రవిచంద్రను ఆ పార్టీకి చెందిన పలువురు అభినందనలు తెలిపా రు. నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి భారీ గజమాలతో బీదను సత్కరించారు. అలాగే టీడీపీ నాయకుడు కేతంరెడ్డి వినోద్‌రెడ్డి బీద నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వినోద్‌రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో మరన్ని ఉన్నత పదవులు అధిరోహించి జిల్లా అభివృద్ధిలో భాగస్వాములు అవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.



ఎమ్మెల్సీ బీద రవిచంద్రను గజమాలతో సత్కరిస్తున్న నుడా చైర్మన్ కోటంరెడ్డి



రవిచంద్రను సత్కరిస్తున్న వినోద్ రెడ్డి

నగదు, బంగారు ఆభరణాల చోరీ

నెల్లూరు(క్రైం), మార్చి 15(ఆంధ్రజ్యోతి): ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో గుర్తుతెలియని దుండగులు ప్రవేశించి నగదు, బంగారు ఆభరణాలు దోచుకెళ్లిన ఘటన నగరంలోని బుజబుజనెల్లూరు ఆర్టీసీ కాలనీలో శనివారం జరిగింది. వివరాల మేరకు.. ఆర్టీసీ కాలనీలో రాజ్‌కిశోర్‌రెడ్డి కుటుంబం నివాసం ఉంటుంది. ఆయన ఈనెల 14వ తేదీన తన కుటుంబ సభ్యులతో కలిసి తిరుమలకు వెళ్లారు. శనివారం తెల్లవారుజామున గుర్తుతెలియని దుండగులు ఇంటి తలుపులు పగులగొట్టి బీరువాలోని కొంత నగదు, సుమారు 10 సవర్ల బంగారు ఆభరణాలు దోచుకెళ్లారు. తిరుమల నుంచి తిరిగొచ్చిన బాధితుడు తన ఇంట్లో జరిగిన చోరీని గమనించి వేదాయపాలెం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఇళ్ల మధ్య సెల్‌టవర్ తొలగించాలి : సీపీఎం



ధాన్యం ధరపై ఆరా తీస్తున్న సీపీఎం నాయకులు

నెల్లూరురూరల్, మార్చి 15(ఆంధ్రజ్యోతి) : మండలంలోని వెల్లంటిలో గలసమిట్ట వద్ద నివాసాల మధ్య ఏర్పాటు చేసిన సెల్‌టవర్‌ను వెంటనే తొలగించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం నాయకులు శనివారం సెల్‌టవర్ ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ పల్లెల్లో ప్రశాంతంగా జీవిస్తున్న ప్రజల మధ్య ఇలాంటి టవర్లు ఏర్పాటు చేయడం వల్ల అనేకరకాల అనారోగ్య సమస్యలు, ప్రకృతిపరమైన ప్రతికూలతలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ఆరోగ్యానికి ఇబ్బందికరమైన సెల్‌టవర్‌ను తొలగించాలని సూచించారు. అనంతరం గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి మద్దతు ధరపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి పూడిపర్తి జనార్దన్, జిల్లా కమిటీ సభ్యుడు తిరుపాలు పాల్గొన్నారు.

యువతి అదృశ్యంపై కేసు నమోదు

నెల్లూరు(క్రైం), మార్చి 15 (ఆంధ్రజ్యోతి): యువతి అదృశ్యంపై దర్గామిట్ట పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం మేరకు.. మాగుంటలేవుట్‌కు చెందిన ఓ యువతి ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సు పూర్తి చేసి ఇంట్లో ఉంటుంది. ఈనెల 14వ తేదీన ఆమె ఇంటి నుంచి అదృశ్యమైంది. దీంతో కుటుంబసభ్యులు దర్గామిట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

డాక్యుమెంట్ పోయినది

డాక్యుమెంట్ నెం.6943/2002 శ్రీమతి మొహమ్మద్ ఫర్హాన్ భర్త షేక్ రబ్బాని బాషా, D.No. 20-4-456, మన్సూర్ నగర్, కోటమిట్ట, నెల్లూరు. ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ బుచ్చిరెడ్డిపాళెం సెంటర్‌లో జెరాక్స్ సెంటర్‌కు పోవు మార్గంలో పోయినది. కావున దొరికిన వారు ఈ క్రింది నెంబర్‌కు ఫోన్ చేయగలరు.

సెల్: 90326 97706

ANDHRA JYOTHY THE WAY CLASSIFIEDS — ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్ ప్రతిరోజు

Services | Finance | Education | Health | Real Estate | Wanted

PLOT FOR SALE

నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్, కొత్తూరు సమీపంలో, పొదలకూరు రోడ్, లాయర్స్ కాలనీ (తెలుగుగంగ కాలనీ ఎదురు) పడమర ఫేసింగ్ గల 33 1/3 అం.ల 3 ప్లాట్లు అమ్మకానికి కలవు. సం.ప్ర. సెల్: 85007 55586

AJR-205730

WANTED

A Loan Processing firm Requires Male Executives for Nellore NiL Experience, Age 25 years below Qulification 10th & above. 2 Wheeler must Send Resume with Photo to our whatsapp No: 9030358838

AJR-205574

HOUSE FOR SALE

తిరుపతి జిల్లా గూడూరు నందు రెండు అంతస్తుల మిద్దె ఇల్లు అమ్మబడును. స్థలం 15 అంకణాలు ఉత్తర ఫేసింగ్ 40 అడుగుల రోడ్డు. నెలకు 10,000 బాడుగ వచ్చును. స్థలం రేటుకే అమ్మబడును సం.ప్ర. సెల్: 9849469261, 9849475580 (Whatsapp No)

AJR-205532

పుష్కర(చార్‌ధామ్) రైలుయాత్ర

సరస్వతి నది పుష్కర (చార్‌ధామ్) రైలు యాత్ర తేది:17-05-2025 15రో టికె 37,000/- (రైలు, బస్సు, రూం+భోజనం) కె.వాసు, నెల్లూరు. సెల్: 94913 40504

AJR-205537

PLOT FOR SALE

కలువాయి మండలం, చిన్నగోపవరం పంచాయతీలో, పంట కాలువ & బోరు నీటి వసతి కలిగిన 30 ఎకరాల జామాయిలు వేసిన తోట అమ్మకమునకు కలదు. సం.ప్ర. సెల్: 85007 55586

AJR-205731

జెరాక్స్ ఆపరేటర్

యూనివర్సిటీ జెరాక్స్, గాంధీబొమ్మ వద్ద, నెల్లూరు నందు పనిచేయుటకు కంప్యూటర్ & జెరాక్స్ ఆపరేటర్ (M/F) కావలెను. విద్యార్హత: డిగ్రీ, అనుభవం అవసరం లేదు. సెల్: సం.ప్ర. 98481 54861

AJR-933

HOUSE FOR SALE

సుపుబట్టి (దగదర్తి) దామవరం ఎయిర్‌పోర్ట్ హైవే పక్కన 32 1/2 అం.. స్థలంలో 12 1/2 అంకణములు కట్టు బడి గల ఇల్లు అన్ని వసతులు గల ఇల్లు అమ్మబడును. 1 అం. 1.50 Laks నోబ్రోకర్స్. సం.ప్ర. 99664 37720

AJR-205724

3 రైలు యాత్రలు

1st నేపాల్ తేది.03-05-25, 2nd కామాఖ్య తేది.17-05-25, 3rd రాజస్థాన్ తేది. 30-05-25. 12 రో టికె 26000/- (A/c బస్సు, రూం+భోజనం) కె.వాసు, నెల్లూరు. సెల్: 94913 40504

AJR-205533

PLOT FOR SALE

నెల్లూరు రూరల్ (మం), చింతారెడ్డిపాలెం గ్రామ పంచాయితీ, అప్రూవ్డ్ కలిగిన రాంనగర్ అని పేరు గల ప్లాట్లలో, పడమర ఫేసింగ్ గల 33 1/3 అం.ల 4 ప్లాట్లు (ఒకే వరుసలో) అమ్మకానికి కలవు. సం.ప్ర. సెల్: 85007 55586

AJR-205729

మహిళా ఉచిత శిక్షణ

ప్రభుత్వ పథకం ద్వార మహిళలకు; కంప్యూటర్, టైలరింగ్, బ్యూటిషియన్ కోర్సులకు ఉచిత శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించబడును, ఉచిత హాస్టల్ వసతి కలదు సం.ప్ర. సెల్: 81061 46126

AJR-205618

HOUSE FOR SALE

నెల్లూరు హరినాధపురం 6వ లైన్ లాన్య ప్యారడైజ్ అపార్ట్‌మెంట్ నందు 3 BHK ఫ్లాట్ సేల్స్, నెల్లూరు దగ్గరలో 150 అం.. స్థలంలో 30 అం.. 3 BHK ఇల్లు, అమ్మకమునకు కలదు. సెల్:94919 22111

AJR-205619

TOLET

G+4 Commercial Building for Rent (Total sft 5000) Trunk Road, నెల్లూరు షోరూం కార్పొరేట్ ఆఫీసు, హోటల్స్, హాస్పిటల్స్‌లకు అనువైనది. Contact: 98490 48316, 92999 90603

AJR-205732

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

బాయ్స్ కావలెను

నెల్లూరు టౌన్‌లో స్వీట్స్ & బేకరి షాపులో పనిచేయుటకు బాయ్స్ కావలెను. సం.ప్ర. సెల్: 8802346789, 8892346789

AJR-211829

FLAT FOR SALE

నెల్లూరు సిటీ మాగుంట లే-అవుట్ వెంకటేశ్వరస్వామి గుడి ప్రక్కన గల వైభవ్ అపార్ట్‌మెంట్ 1st ఫ్లోర్ నందు D.No.24/2/H డబుల్ బెడ్ రూమ్ 1200Sqft ఫ్లాటు అమ్మబడును. రూ. 80 Lakhs (Negotiable). Contact: 98940 39077, 94405 89056

AJR-11233

PLOTS FOR SALE

నెల్లూరు పట్టణ, పరిసరాలలో 100% వాస్తు, ఆల్ ఎమినిటీస్ నుడా అప్రూవల్ ప్లాట్లు అతి తక్కువ ధరలలో లభించును. శ్రీలత : 81257 64051

AJT - 200775

రెగ్యులర్ ఉద్యోగాలు ఇప్పిస్తానని కార్పొరేటర్ బొబ్బల మోసం చేశాడు!

● న్యాయం చేయాలని బాధితుల ఆందోళన

నెల్లూరు(జడ్పీ), మార్చి 15(ఆంధ్ర జ్యోతి): నగరంలోని 37వ డివిజన్ వైసీపీ కార్పొరేటర్ బొబ్బల శ్రీనివాస్‌యాదవ్ తమ వద్ద రూ.11.5 లక్షల తీసుకొని పర్మినెంట్ ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసం చేశాడని బాధితులు ఆరోపించారు. తమకు న్యాయం చేయాలంటూ శనివారం సరస్వతి నగర్ సబ్‌స్టేషన్ వద్ద బాధితులు బొడ్డేపల్లి జగ్గారావు, అవినాష్, వంశీకృష్ణలు ఆందోళన చేశారు. వారు మాట్లాడుతూ విద్యుత్ శాఖలో తమకు పర్మినెంట్ షిఫ్ట్ ఆపరేటర్లు, లైన్‌మెన్ పోస్టులు ఇప్పిస్తానని మభ్యపెట్టి మోసం చేశాడన్నారు. దీనిపై 2024 జూన్ 21న పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశామన్నారు. ఉన్నతాధికారులు స్పందించి న్యాయం చేయాలని కోరారు.



గతంలో చేసిన ఫిర్యాదుపై వచ్చిన పేపర్ కటింగ్‌లు చూపుతున్న బాధితులు

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

నెల్లూరు(జడ్పీ), మార్చి 15(ఆంధ్రజ్యోతి): తల్పగిరి రంగనాథస్వామి రథోత్సవం సందర్భంగా రంగనాయకులపేట సబ్‌స్టేషన్ ప్రాంతంలో రంగనాయకులపేట, పినాకిని పార్కు, ఉప్పరపాళెం, కామాక్షి నగర్, మాగుంట నగర్, బొగ్గుల వీధి, ముడిముడి బస్టాండ్ ప్రాంతాల్లో ఆదివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ శ్రీధర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే బీవీ నగర్ సబ్‌స్టేషన్ పరిధిలో లైన్లు మరమ్మతులు చేస్తున్నందున ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. మాగుంట లేఅవుట్, లెక్చరర్స్ కాలనీ, రవీంద్రనగర్, మినీ బైపాస్ ప్రాంతాల్లో సరఫరా ఉండదని తెలిపారు.

నేడు అన్నదానం

నెల్లూరు(సాంస్కృతికం), మార్చి 15(ఆంధ్రజ్యోతి): నగరంలోని శెట్టిగుంటరోడ్డు వీవర్స్ కాలనీలో ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు తల్పగిరి రంగనాథస్వామి రథోత్సవం సందర్భంగా భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు రంగనాథస్వామి అన్నదాన సమాజం ట్రస్ట్ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ సందర్భంగా ఉదయం 6గంటలకు సుప్రభాతసేవ, విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవచనం, పంచామృతాభిషేకం, శ్రీమహాసుదర్శన హోమం, పూర్ణాహుతి కార్యక్రమాలు జరుగుతాయని, భక్తులు తరలిరావాలని కోరారు.

మహిళా ప్రాంగణంలో వాటర్ ప్లాంట్ ప్రారంభం

నెల్లూరు(హరనాథపురం), మార్చి 15(ఆంధ్రజ్యోతి) : నగరంలోని గాంధీనగర్ మహిళా ప్రాంగణంలో సుమారు రూ.7లక్షలతో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను మాజీ మేయర్ నందిమండలం భానుశ్రీ శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మమతారెడ్డి, డివిజన్ అధ్యక్షుడు గుద్దేటి చెంచయ్య, మహిళా ప్రాంగణం మేనేజర్ మాధవి, సాయిరెడ్డి, నూరి, గీతాకృష్ణ, శివ, మౌలాలీ, షాజహాన్, బీజేపీ నేత మొగరాల సురేష్ పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

నెల్లూరురూరల్, మార్చి 15(ఆంధ్రజ్యోతి): ఆత్మ హత్యాయత్నానికి పాల్పడిన ఓ వ్యక్తి చికిత్స పొం దుతూ శనివారం మృతి చెందాడు. రూరల్ సీఐ గుంజి వేణు కథనం మేరకు.. నవలాకులతోటలో నివాసముంటున్న సతీష్(40) ఎన్‌టీఆర్ నగర్‌లో ఫాస్ట్‌ఫుడ్ సెంటరు నిర్వహిస్తున్నాడు. శుక్రవారం జాతీయ రహదారి పక్కనున్న పద్మావతి గ్రీన్‌సిటీ లో గడ్డిమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్ప డ్డాడు. స్థానికులు గుర్తించి ఆసుపత్రికి తరలించా రు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ వెల్లడించారు.

వర్డ్ పవర్ చాంపియన్స్‌కు అభినందనలు

నెల్లూరు(విద్య), మార్చి 15(ఆంధ్రజ్యోతి) : విజయవాడలో ఇంగ్లీష్ పరీక్షలో జరిగిన రాష్ట్రస్థాయి వర్డ్‌పవర్ చాంపియన్‌షిప్‌లో జిల్లాకు చెందిన చరణ్‌శ్రీనివాస్, పుష్పలతలు ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారని డీఈవో బాలాజీరావు తెలిపారు. శనివారం విద్యాశాఖ కార్యాలయంలో విద్యార్థులను అభినందించారు. జాతీయ పోటీల్లో కూడా ఉత్తమ ప్రతిభ చూపి విజేతలుగా నిలవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవోలు, ఎంఈవోలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి పాఠకులకు గమనిక

ఆంధ్రజ్యోతి కొత్త చందాదారులుగా చేరదలుచుకున్న వారు, ప్రస్తుత చందాదారులకు పత్రిక పంపిణీ విషయంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా ఈ కింది ఫోన్ నెంబర్‌ను సంప్రదించగలరు.

నెల్లూరు ఏసీఎం - 9985411424

ప్రజాశక్తి పుస్తక మహోత్సవం ప్రారంభం

నెల్లూరు(వైద్యం), మార్చి 15(ఆంధ్రజ్యోతి): నగరంలోని ప్రజాశక్తి బుక్‌హౌస్ పుస్తక మహోత్సవం ఈనెల 15 నుంచి 25వ తేదీ వరకును నిర్వహిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం వెల్లడించారు. ఈ కార్యక్రమాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా విఠపు మాట్లాడుతూ అనేక పబ్లిషర్‌లకు సంబంధించిన అన్ని రకాల పుస్తకాలు ఇక్కడ అందుబాటులో ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాశక్తి మేనేజర్ కొండ్రు కోటేశ్వరరావు, బుక్‌హౌస్ ఇన్‌చార్జి అరుణ, సీఐటీయు నగర కార్యదర్శి నాగేశ్వరరావు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్య, అవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ రషీద్, డీవైఎఫ్ఐ నగర కార్యదర్శి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రానికే నెల్లూరురూరల్ తలమానికం : గిరిధర్‌రెడ్డి

నెల్లూరురూరల్, మార్చి 15(ఆంధ్రజ్యోతి) : ప్రజల అవసరాలను తీర్చుతూ, సకల సౌకర్యాలు అందుబాటులోకి తీసుకువచ్చి నెల్లూరురూరల్ నియోజకవర్గం రాష్ట్రానికే తలమానికంగా ఉండేలా చేస్తామని టీడీపీ నేత కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి అన్నారు. శనివారం 30వ డివిజన్ వైఎస్ఆర్ నగర్ వద్ద రూ.60 లక్షలతో నిర్మించిన రోడ్లను ఆయన ప్రారంభించారు. ఎమ్మెల్యేగా శ్రీధర్‌రెడ్డి మూడవసారి హ్యాట్రిక్ విజయంతో గెలుపొందాక ప్రజలపై తమకు మరింత బాధ్యత పెరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ భానుశ్రీ, నాయకులు కూకటి హరి, రఘు, తదితరులు పాల్గొన్నారు.

వైద్య ఉద్యోగి కుటుంబానికి రూ.1.3 లక్షల ఆర్థిక సాయం

నెల్లూరు(వైద్యం), మార్చి 15(ఆంధ్రజ్యోతి): నగరంలోని పడారుపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డేటా ఎంట్రీ ఆపరేటర్‌గా పనిచేస్తూ మృతి చెందిన గండికోట సురేంద్రబాబు కుటుంబానికి హంస అసోసియేషన్ అధ్యక్షుడు చేజర్ల సుధాకర్‌రావు రూ.1.3 లక్షల చెక్‌ను అందించారు. వైద్యులు, సిబ్బంది, కొందరు దాతలు అందించిన ఈ ఆర్థిక సహాయాన్ని శనివారం ఆయన మృతుడి నివాసానికి వెళ్లిన కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆర్థిక సాయం అందించిన వైద్యాధికారి డాక్టర్ అమరేంద్రనాథ్‌రెడ్డి, సిబ్బంది సాయికార్తీక్, తిరుపతయ్య, వేణు, ఆల్ఫ్రెడ్, వెంకటయ్య, శ్రీనివాసులు, మరికొందరు దాతలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హంస గౌరవ సలహాదారులు పరిమళ, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయినికి మహిళా శిరోమణి అవార్డు

నెల్లూరు(విద్య), మార్చి 15 (ఆంధ్రజ్యోతి): నెల్లూరుకు చెందిన ప్రభుత్వ హిందీ ఉపాధ్యా యిని కామంచి శారద మహిళా శిరోమణి అవార్డు అందుకు న్నారు. విద్య, సంగీత, సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవా రంగాల్లో ప్రతిభ, విశేష సేవలందిస్తుండడంతో హైదరా బాద్‌కు చెందిన శిఖరం ఆర్ట్స్ థియేటర్స్, ఇందిర ఆర్ట్స్ ఫౌండే షన్‌లు సంయుక్తంగా కలిసి ఈ ఏడాది మహిళా శిరోమణి అవార్డుకు ఆమెను ఎంపిక చేసి ఈనెల 12వ తేదీన హైదరాబాద్‌లోని త్యాగరాయ గానసభలో అందచేశారు. అలాగే ఇందిరా ఆర్ట్స్ ఫౌండేషన్ ఈనెల 15వతేదీ హైదరాబాద్‌లో సోషల్ ఎక్సలెన్సీ అవార్డు అందచేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సముద్రాల వేణుగోపాలాచారి, జి.కృష్ణ, డాక్టర్ ఎన్.ఇందిర, డాక్టర్ అంజనీకుమారి, డాక్టర్ ఆలూరి విల్సన్ తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయినికి అవార్డు అందిస్తున్న డాక్టర్ సముద్రాల వేణుగోపాలాచారి

నేడు 10వ బ్రాహ్మణ మహిళా దినోత్సవం

నెల్లూరు(సాంస్కృతికం), మార్చి 15(ఆంధ్రజ్యోతి) : నగరంలోని టీవీఎస్ కళ్యాణ్ సదన్‌లో ఆదివారం ఉదయం బ్రాహ్మణ సేవా సంఘం సమితి ఆధ్వర్యంలో 10వ బ్రాహ్మణ మహిళా దినోత్సవం జరుగుతుందని సమితి అధ్యక్షుడు గుడ్లదొన వాసుదేవరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8గంటలకు లలితా సహస్ర నామ పారాయణపం, 9గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలు, అనంతరం మహిళా దినోత్సవ సభ జరుగుతుందని తెలిపారు.

బహిరంగ ప్రకటన

[illegible]

SCHEDULE

[illegible]

Perepi Venugopal, B.Com., B.L., Advocate, Tekkemitta, Nellore. Cell: 8374259528

బహిరంగ ప్రకటన

[illegible]

SCHEDULE

[illegible]

Perepi Venugopal, B.Com., B.L., Advocate, Tekkemitta, Nellore. Cell: 8374259528

బహిరంగ ప్రకటన

[illegible]

SCHEDULE

[illegible]

Perepi Venugopal, B.Com., B.L., Advocate, Tekkemitta, Nellore. Cell: 8374259528

శ్రీ రంగనాథ రథ మహోత్సవము



శ్రీ రంగనాథ పరబ్రహ్మణే నమః

శ్రీ రంగడి రథోత్సవమునకు విచ్చేయండి...

రంగడి ఆశీస్సులు పొందండి...



శ్రీ మెంటా రామమోహన్‌రావు

శ్రీ రంగనాథ భక్త మండలి

శ్రీ రాజరాజేశ్వరి భక్త మండలి

దేవదాయ ధర్మదాయ శాఖ

శ్రీ కోదండరామస్వామి వారి దేవస్థానము

బుచ్చిరెడ్డిపాళెం టౌన్ & మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరుజిల్లా

ఫిక్స్‌డ్ డిపాజిట్స్ మీద అత్యధిక వడ్డీ రేటు కొరకు సీల్డు టెండరు ప్రకటన

పై దేవస్థానమునకు సంబంధించిన ఫిక్స్‌డ్ డిపాజిట్స్ మీద అత్యధిక వడ్డీ రేటు కొరకు బ్యాంకర్ల నుండి సీల్డు టెండరు కోరబడుచున్నవి. టెండర్లు ప్రకటన తేది నుండి 24-03-2025 ఉదయం 11-00 గం.ల వరకు సీల్డు టెండర్లు స్వీకరించబడును. కావున ఆసక్తి కలిగిన జాతీయ బ్యాంకులు మరియు జాతీయ బ్యాంకుచే స్పాన్సర్ చేయబడిన బ్యాంకర్లు సీల్డు టెండరు దాఖలు చేయవలసినదిగా కోరుచున్నాము.

సంప్రదించవలసిన ఫోన్ నెం: 9441183561

ఇట్లు: సం/- దొడ్ల మురళీకృష్ణారెడ్డి, వ్యవస్థాపక ధర్మకర్త & ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్

ఆంధ్రజ్యోతి పాఠకులకు గమనిక

ఆంధ్రజ్యోతి కొత్త చందాదారులుగా చేరదలచుకున్న వారు అలాగే ప్రస్తుత చందాదారులకు పేపరు పంపిణీ విషయంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా ఈ క్రింది ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.

తిరుపతి, చంద్రగిరి, రేణిగుంట	: 99854 38368
చిత్తూరు, పూతలపట్టు, గంగాధర నెల్లూరు	: 99854 10940
పలమనేరు, కుప్పం, పుంగనూరు	: 97036 18724
మదనపల్లి, పీలేరు, తంబళ్లపల్లి	: 99854 22298
శ్రీకాళహస్తి, పుత్తూరు, నగరి, సత్యవేడు	: 99890 59755

జగన్ ప్రభుత్వ హయాంలో ఐదేళ్లూ పుంగనూరులో అరాచకమే రాజ్యమేలింది. రాష్ట్రంలో అధికారం మారినాక అయినా పరిస్థితులు చల్లబడతాయని ప్రజలు ఆశపడ్డారు. తమకు న్యాయం జరుగుతుందని వైసీపీ బాధితులైన టీడీపీ కార్యకర్తలు నమ్మారు. కానీ ఏం మారలేదని శనివారం పట్టపగలు జరిగిన టీడీపీ కార్యకర్త రామకృష్ణ హత్య సంఘటన నిరూపిస్తోంది.టీడీపీకి నమ్మకమైన కార్యకర్తను వైసీపీ నాయకుడు నరికి చంపిన తీరు అందరినీ భయపెడుతోంది. పోలీసులు, ఇతర శాఖల అధికారులూ కూడా ఇప్పటికీ పెద్దిరెడ్డి కనుసన్నల్లోనే నడుస్తున్నారనే ఆరోపణలకు ఈ సంఘటన బలం చేకూరుస్తోంది. వైసీపీ నుంచి తనకు ప్రాణహాని ఉందని పదేపదే వేడుకున్నా రామకృష్ణ ప్రాణాలను కాపాడలేకపోయారు. వెంకట్రమణ అనే వైసీపీ కార్యకర్త చేతిలో దారుణంగా టీడీపీ కార్యకర్త హత్యకు గురయ్యాడు. ఈ పరిణామంతో జిల్లాలో వైసీపీ గత అరాచకాల గురించీ.. కొత్త ప్రభుత్వంలోనూ కొనసాగుతున్న నిర్లక్ష్యం గురించీ చర్చ జరుగుతోంది.

- చిత్తూరు, ఆంధ్రజ్యోతి

ఆగని వైసీపీ అరాచకాలు

● ప్రభుత్వం మారినా పుంగనూరులో టీడీపీ నేతలే బాధితులు



రామకృష్ణ మృతదేహం

విలపిస్తున్న మృతుడి భార్య దేవమ్మ

కృష్ణాపురంలో రోడ్డుపై నిరసన వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు, మృతుడి కోడలు భార్గవి ఆగ్రహం

వెయ్యిమందిపై అక్రమ కేసులు

2023 ఆగస్టులో అంగళ్ల వద్ద చంద్రబాబును అడ్డుకున్న ఘటనలో ఏకంగా వందలమందిపై అక్రమ కేసులు పెట్టి జైళ్లకు పంపించారు. భార్యా పిల్లల్ని వదిలేసి జైళ్లలో మగ్గారు. కేసుల భయంతో చాలామంది ఊర్లొదిలి వెళ్లిపోయారు. టీడీపీ ఇన్‌చార్జి చల్లా రామచంద్రారెడ్డి, బీసీవై అధినేత రామచంద్ర యాదవ్ పర్యటనలను అడ్డుకోవడం, దాడులు చేయడం అప్పట్లో పరిపాటిగా మారింది. ఇలా పుంగనూరులో గత ఐదేళ్ల పాటు సుమారు వెయ్యిమంది టీడీపీ నాయకులు, కార్యకర్తలపై హత్యాయత్నం కేసులు పెట్టడంతో పాటు రౌడీషీట్లను నమోదు చేశారు.

సీఎం చెప్పినా..

చంద్రబాబు సీఎం అయ్యాక జనవరి 7న రెండోసారి తాను ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గం పర్యటించారు. పుంగనూరు నియోజకవర్గంలో టీడీపీ శ్రేణుల మీద హత్యాయత్నం కేసులు నమోదు చేశారని, రౌడీషీట్లను తెరిచారని.. అవన్నీ అక్రమమేనని.. వాటన్నింటినీ ఎత్తేయాలని ద్రావిడ వర్శిటీలోని ఆడిటోరియంలో ఎస్పీ మణికంఠకు చెప్పారు.అయినప్పటికీ ఇంతవరకు ఆయా కేసుల గురించి సమీక్షించలేదు. ఎత్తేయలేదు.

పోలీసులు అదే స్థానాల్లో..

సాధారణంగా ప్రభుత్వాలు మారిన తర్వాత అధికారుల బదిలీలు కూడా జరుగుతాయి. అవసరాన్ని బట్టి ఆయా జిల్లాల్లో కూడా క్షేత్రస్థాయి అధికారుల బదిలీలు కూడా జరుగుతుంటాయి. వైసీపీ హయాంలో ఆ పార్టీ నాయకుల అండతో జిల్లాలో అరాచకాలు చేసిన పోలీసులు ఇంకా అదే స్థానాల్లో కొనసాగుతుండడం ఆశ్చర్యకరం. వారికి స్థానిక వైసీపీ నాయకులతో సఖ్యత ఉంది. పలమనేరు ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి తన నియోజకవర్గంలో ఎస్‌ఐ, కానిస్టేబుళ్లను మండలాలు మార్చాలని, వైసీపీ హయాం నుంచీ అక్కడే ఉండడంతో ఇబ్బందిగా ఉందని ఎస్పీ మణికంఠకు నాలుగు నెలల కిందట విన్నవించినా స్పందన లేదు.

ఎస్పీ తీరువల్లే ప్రాణాలు పోయే పరిస్థితి



జిల్లాలో ఎస్పీ తీరు సరిగాలేకే మా నాయకుల్ని బెదిరించే స్థాయి నుంచి ప్రాణాలు తీసే పరిస్థితి వచ్చింది.సీఐని కాదు.. ఉన్నతాధికారుల్ని సస్పెండ్ చేయాలి. మా పలమనేరు నియోజకవర్గంలో కూడా ఇంకా వైసీపీతో అంటకాగిన పోలీసులు పనిచేస్తున్నారు. పక్క పక్క మండలాలకు బదిలీ చేయమని ఎస్పీకి చెప్పినా పట్టించుకోలేదు. దీంతో ఎస్పీకి ఫోన్ చేయడమే మానేశాను. మా నాయకుల్ని, కార్యకర్తల్ని చంపేస్తుంటే చూస్తూ ఇంట్లో కూర్చోమని మా సీఎం చెప్పలేదు కదా.?

- మదనపల్లె ఆస్పత్రి వద్ద అమరనాథ రెడ్డి

వైసీపీ అధికారంలో ఉన్నప్పటి అరాచకాల్లో కొన్ని..

- అప్పటి సీఎం జగన్ నియోజకవర్గమైన పులివెందులలో కూడా సజావుగా సాగిన శ్రీకాకుళంవాసుల సైకిల్‌యాత్ర పుంగనూరులో సాగలేదు. చంద్రబాబు అరెస్టుకు నిరసనగా శ్రీకాకుళం నుంచి కుప్పం వరకు యాత్ర చేస్తున్న టీడీపీ కార్యకర్తల్ని పుంగనూరులో బట్టలూడదీసి ఘోరంగా అవమానించారు.
- పుంగనూరులో టీడీపీ కార్యాలయానికి అద్దెకిచ్చిన భవన యజమానిని వైసీపీ నాయకులు బెదిరించి, మున్సిపల్ అధికారులతో నోటీసులిప్పించి నిబంధనల పేరుతో భవనాన్ని ఎక్స్‌కవేటర్‌తో తొలగిస్తామన్నారు. దీంతో యజమాని కార్యాలయంలోని సామాన్లను బయట పెట్టించేశారు.
- సోమల మండలం పెద్దఉప్పరపల్లెలో 'ఇదేం ఖర్మ రాష్ట్రానికి' కార్యక్రమం చేపట్టాలని చల్లా రామచంద్రారెడ్డి టీడీపీ శ్రేణులతో వస్తుండగా.. వైసీపీ శ్రేణులు అడ్డుకుని ఆయన కారుతో పాటు మరికొన్ని వాహనాలను ధ్వంసం చేశారు.
- పెద్దిరెడ్డికి కంటిలో నలుసుగా తయారయ్యారని పుంగనూరులో రామచంద్రయాదవ్ ఇంటిని, ఆరు వాహనాలను, ఆస్తులను వైసీపీ మూకలు ధ్వంసం చేశాయి.
- మంత్రి పెద్దిరెడ్డి స్వగ్రామం సదుం మండలంలోని ఎర్రాతివారిపల్లెకు రామచంద్ర యాదవ్ ఎన్నికల ప్రచారానికి వచ్చారని వైసీపీ మూకలు రాళ్ళ, కర్రలతో 17 వాహనాలు ధ్వంసం చేసి, ఐదు వాహనాలు దగ్ధం చేసి 20 మందిని గాయపరిచాయి. రామచంద్రయాదవ్ పోలీస్‌స్టేషన్‌లో ఉండగానే వైసీపీ శ్రేణులు హతమార్చేందుకు చొచ్చుకుని రావడంతో పాటు ప్రచార రథాన్ని పోలీసుల ముందే కాల్చేశారు..

ప్రాణహాని ఉందని పోలీసులను వేడుకున్నా...

● వైరల్ అయిన రామకృష్ణ వీడియో



రామకృష్ణ (ఫైల్‌ఫొటో)

పుంగనూరు, మార్చి 15 (ఆంధ్రజ్యోతి) :తొలినుంచీ టీడీపీని వీడకుండా దాడులు, కేసులు భరిస్తూ వచ్చిన రామకృష్ణ చివరకు వైసీపీ కార్యకర్త చేతిలో హతమారిపోవాల్సి వచ్చింది. పుంగనూరు నియోజకవర్గంలో చాలామంది ముఖ్య నాయకులు టీడీపీని వీడినా పుంగనూరు మండలం చంద్రమాకులపల్లె పంచాయతీ కృష్ణాపురానికి చెందిన కాగతి రెడ్డెప్ప కుమారుడు రామకృష్ణ(55) కుటుంబం మాత్రం పార్టీ పట్ల అంకితభావంతో కొనసాగింది. కృష్ణాపురంలో వైసీపీ కార్యకర్తగా పెద్దిరెడ్డి వెంట ఉన్న కె.శ్రీరాములు కుమారుడు కాగతి వెంకటరమణ(45) గ్రామంలో టీడీపీని లేకుండా చేయాలని రామకృష్ణ కుటుంబంతో తరచూ గొడవకు దిగుతుండడంతో వీరి మధ్య రాజకీయ కక్షలు ప్రారంభమయ్యాయి. గ్రామంలో ప్రభుత్వ భూములను వైసీపీ పాలనలో ఆక్రమించి వ్యవసాయ పొలాలుగా మార్చినట్లు అధికారులకు, టీడీపీ నాయకులకు రామకృష్ణ ఫిర్యాదు చేశారు. దీంతో రామకృష్ణపై వెంకటరమణ కక్ష అధికమైంది.గత నెల 10వ తేదీన రామకృష్ణ పొలానికి మట్టిని తరలిస్తుండగా వెంకటరమణ స్థలంలో టిప్పర్ వెళ్లిందని ఇరువర్గాలు ఘర్షణపడి పుంగనూరు వైద్యశాలలో చేరడంతో సీఐ శ్రీనివాసులు 17వ తేది ఇరువర్గాలపై కేసులు నమోదు చేశారు. తర్వాత మళ్లీ రామకృష్ణ, ఆయన కుమారుడు శివ, కోడలు భార్గవిపై వెంకట్రమణ వర్గీయులు దాడి చేశారు. అలాగే 15 రోజుల క్రితం రామకృష్ణ పెద్దకుమారుడు శివపై వెంకటరమణ దాడి చేసి చెయ్యి విరిచినట్లు పోలీసులకు ఫిర్యాదు చేయగా సీఐ ఫిర్యాదు తీసుకోకుండా రామకృష్ణపై మండిపడి, తమపై దాడులు చేసిన వారిని స్టేషన్‌కు తీసుకెళ్లి కొద్దిసేపటికే విడిచిపెట్టి తమకు అన్యాయం చేస్తున్నట్లు రామకృష్ణ ఒక వీడియో విడుదల చేశారు. రాజకీయకక్షలు శృతి మించిన నేపథ్యంలో వెంకటరమణ శనివారం ఉదయం వేటకొడవలితో రామకృష్ణ కుమారుడు సురేష్‌పై దాడికి ప్రయత్నించాడు.గాయపడ్డ సురేష్ తప్పించుకున్నాడు. అదే సమయానికి రామకృష్ణ ట్రాక్టర్‌తో పొలం దున్ని ఇంటికి రాగా వెంకటరమణ అతడి చేరుకుని రామకృష్ణ కాలు, తొడపై కొడవలితో నరకడంతో రామకృష్ణ రోడ్డుపై పడిపోయాడు. మెడపై నరికి వ్యవసాయ పొలాల్లోకి వెంకటరమణ పరుగులు తీయడాన్ని గ్రామస్తులు సెల్‌ఫోన్‌లో చిత్రీకరించారు.గాయపడిన రామకృష్ణను చికిత్స నిమిత్తం మదనపల్లెకు అక్కడినుంచి తిరుపతికి తరలిస్తుండగా మృతి చెందాడు.

సీఎం ఆరా

రామకృష్ణ హత్యా ఘటనపై శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రులు నారా లోకేశ్, అనిత, రాంప్రసాద్‌రెడ్డి ఆరా తీశారు. పుంగనూరు టీడీపీ ఇన్‌చార్జి చల్లా రామచంద్రారెడ్డి జరిగిన విషయాలను తెలియజేసి ఆస్పత్రిలో బాధితులను పరామర్శించి న్యాయం చేయాలంటూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే ఎమ్మెల్యేలు, టీడీపీ నేతలు బాధితులను ఓదార్చాలని హైకమాండ్ ఆదేశించింది.రామకృష్ణ కుటుంబసభ్యులను హోంమంత్రి అనిత ఫోన్‌లో పరామర్శించి సానుభూతి తెలిపారు.కుటుంబానికి టీడీపీ అండగా ఉంటుందని, అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.

పుంగనూరు సీఐ సస్పెన్షన్




సీఐ శ్రీనివాసులు

పుంగనూరు, మార్చి 15(ఆంధ్రజ్యోతి): టీడీపీ కార్యకర్త కె.రామకృష్ణను కిరాతకంగా హత్య చేసిన సంఘటనపై నిర్లక్ష్యంగా వ్యవహరించారని పుంగనూరు సీఐ జి.శ్రీనివాసులును ప్రభుత్వం శనివారం సస్పెండ్ చేసింది. సీఐ శ్రీనివాసులుతో బాటు పుంగనూరు స్టేషన్ హెడ్‌కానిస్టేబుల్ సుబ్రహ్మణ్యాన్ని కూడా సస్పెండ్ చేస్తూ విచారణకు ఆదేశించారు.అనంతపురం రేంజ్ డీఐజీ షిమోషీ ద్వారా హోంమంత్రి అనిత వివరాలు తెలుసుకుని వారిపై చర్యలకు ఆదేశించారు. టీడీపీ కార్యకర్త రామకృష్ణ 15 రోజుల క్రితం విడుదల చేసిన వీడియో శనివారం వైరల్ అయింది. అందులో పుంగనూరు సీఐ, పోలీసులు తమకు న్యాయం చేయలేదని, వైసీపీకి అనుకూలంగా పనిచేస్తున్నారని, వైసీపీ వారినుంచి ప్రాణహాని ఉన్నట్లు పేర్కొనడం సంచలనంగా మారింది. దీనికి తోడు మృతుడి కుటుంబ సభ్యుల ఆరోపణలు, ప్రభుత్వ పెద్దల ఆరాతో సీఐతో పాటు హెడ్‌కానిస్టేబుల్‌పై వేటు పడింది.

● సూళ్లూరుపేటలో అత్యధిక ఉష్ణోగ్రత

● ఆరు మండలాల్లో 38 - 39.5 డిగ్రీల నమోదు

జిల్లాను తాకిన ఎండ సెగ



తిరుపతి, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): ఈ ఏడాది ఎండాకాలం మొదలయ్యాక తొలిసారి వేసవి సెగ జిల్లాను తాకింది. శనివారం సూళ్లూరుపేటలో అత్యధికంగా 39.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఎండ వేడిమి మరింత పెరగడానికి వచ్చే నెల దాకా వేచి చూడాల్సిన పనిలేదని తాజాగా నమోదైన ఉష్ణోగ్రత చెబుతోంది. జిల్లాలో ఫిబ్రవరి మూడవ వారం నుంచే ఉష్ణోగ్రతలో మార్పు కనిపించింది. ఈనెల మొదటి వారం నుంచి వేసవి ప్రభావం అనుభవంలోకి వచ్చింది. అయినప్పటికీ అత్యధిక ఉష్ణోగ్రతలు 35 నుంచి 37 డిగ్రీల మధ్యే ఉంటోంది. అరుదుగా అక్కడక్కడా 38 డిగ్రీలు దాటి నమోదైంది. అయితే శనివారం తొలిసారిగా జిల్లాలో ఉష్ణోగ్రతలు 39 డిగ్రీలు దాటి 40 డిగ్రీలకు చేరువయ్యాయి. చంద్రగిరిలో 38.1, చిన్నగొట్టిగల్లులో 38.3, రేణిగుంట, చిల్లకూరు మండలాల్లో 38.6 డిగ్రీలు నమోదు కాగా పిచ్చాటూరులో 39, సూళ్లూరుపేటలో ఏకంగా 39.5 డిగ్రీలు చొప్పున నమోదయ్యాయి. దీంతో జిల్లాలో ఉష్ణోగ్రతలు ఇంచుమించు 40 డిగ్రీలకు చేరినట్టవుతోంది. సాధారణంగా ఏప్రిల్‌లో గానీ ఎండ తీవ్రత 40 డిగ్రీలు దాటదు. అలాంటిది మార్చి 15వ తేదీకే దరిదాపు 40 డిగ్రీలకు చేరువ కావడంతో జనం బెంబేలెత్తుతున్నారు. ఈ ఏడాది వేసవిలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయని, వడగాడ్పుల తీవ్రత సైతం ఎక్కువగా ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరించిన సంగతి తెలిసిందే. చంద్రగిరి, ఎర్రావారిపాలెం, పాకాల, చిన్నగొట్టిగల్లు, రామచంద్రాపురం వంటి ఐదు మండలాల్లో జిల్లాలోని మిగిలిన మండలాలతో పోలిస్తే కాస్తంత తక్కువ ఎండ వేడిమి ఉంటుంది. తిరుపతి నుంచి తూర్పునకు వెళ్లేకొద్దీ వేసవి ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉంటుందన్నది సాధారణమే అయినా ఈ పర్యాయం ముందస్తుగానే ఉష్ణోగ్రతలు పెరుగుతుండడం జిల్లా ప్రజలకు ఆందోళన కలిగిస్తోంది. జిల్లా యంత్రాంగం ఇప్పటి నుంచే ముందస్తు చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని తాజా ఉష్ణోగ్రతలు నొక్కి చెబుతున్నాయి. జిల్లా, డివిజన్, మండల, పంచాయతీ కేంద్రాలన్నింటిలో ముఖ్య కూడళ్లలో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం, వాటి దగ్గర చల్లటి నీటితో పాటు మజ్జిగ, ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు వంటివి అందుబాటులో పెట్టాల్సి ఉంది. అలాగే వేసవి తాపానికి గురికాకుండా తీసుకోవాల్సిన ముందు జాగ్రత్త చర్యలను ప్రచారం చేయడం వంటివి చేపట్టాల్సి ఉంది. మరోవైపు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనులు చేపట్టే కూలీల విషయంలో కూడా వేసవికి అనుగుణంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరముంది.

ప్రశాంతంగా ముగిసిన ఇంటర్ పరీక్షలు

తిరుపతి(విద్య), మార్చి 15 (ఆంధ్రజ్యోతి): ఇంటర్మీడియట్ జనరల్ పరీక్షలు శనివారంతో ముగిశాయి. 15 రోజులపాటు సాగిన ఈ పరీక్షలు ఎక్కడా మాల్‌ప్రాక్టీస్‌కు చోటు లేకుండా ప్రశాంతంగా జరిగాయి. 13వ తేదీ ప్రథమ సంవత్సర పరీక్షలు ముగియగా శనివారం ద్వితీయ సంవత్సర విద్యార్థులకు చివరి పరీక్ష జరిగింది. జిల్లావ్యాప్తంగా 28,687 మంది విద్యార్థులు హాజరుకావాల్సి ఉండగా 28,111 మంది రాశారు. 576 మంది గైర్హాజరయ్యారు. చివరి పరీక్ష రాసిన తర్వాత కేంద్రాల నుంచి బయటకు వచ్చిన విద్యార్థులు కేరింతలు కొడుతూ కనిపించారు. బస్సుల్లో వెళుతూ టాటాలు చెబుతూ.. పేపరు ముక్కలు బయటకు విసురుతూ సంతోషపరవశులయ్యారు. కాగా ఒకేషనల్, బ్రిడ్జి కోర్సు విద్యార్థులకు ఈ నెల 20వ తేదీ వరకు పరీక్షలు జరుగనున్నాయి.

రేపటి నుంచి టెన్త్ పరీక్షలు

● సీసీ కెమెరాల నిఘాలో 164 కేంద్రాల్లో నిర్వహణ ● 4 సమస్యాత్మక కేంద్రాల్లో ప్రత్యేక ఏర్పాట్లు

తిరుపతి(విద్య),ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): పదవ తరగతి పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈనెల 31వ తేదీ వరకు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.45 వరకు జరుగనున్నాయి. 28,656 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. విద్యా శాఖ అధికారులు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు చేశారు. తిరుమల ఎస్వీ హైస్కూల్, బాలాయపల్లి మండలం జయంపు జడ్పీ హైస్కూల్, చిట్టమూరు మండలం టీఎంఆర్ కొత్తగుంట జడ్పీహెచ్‌ఎస్, ఓజిలి మండలం చిల్లమానుచేను జడ్పీ హైస్కూల్ పాఠశాలలను సమస్యాత్మకమైనవిగా గుర్తించి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. సీసీ కెమెరాలను అమర్చారు. ఇప్పటికే ప్రశ్నపత్రాలను పోలీస్‌స్టేషన్లలో భద్రపరిచారు. 1,476 మంది ఇన్విజిలేటర్లతోపాటు 6ఫ్లయింగ్, 30 సిట్టింగ్ స్క్వాడ్లు, 164 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 164 మంది డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లు, 40 మంది కస్టోడియన్లు, 10 మంది రూట్ ఆఫీసర్లు, 10మంది అసిస్టెంట్ రూట్ ఆఫీసర్లను నియమించారు. పరీక్ష కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించినట్లు డీఈఓ కేవీఎస్ కుమార్ వెల్లడించారు. విద్యార్థులు ఒక రోజు ముందుగానే పరీక్ష కేంద్రాలను చూసుకోవాలని, పరీక్షకు గంట ముందు హాజరుకావాలని సూచించారు.

పది పరీక్షా కేంద్రాల పాఠశాలల్లో మధ్యాహ్న తరగతులు

వేసవి ప్రారంభం కావడం, ఎండలు మండిపోతుండటంతో జిల్లాలో శనివారం నుంచి ఒంటిపూట బడులు ప్రారంభమయ్యాయి. అయితే పదో తరగతి పరీక్ష కేంద్రాలుగా ఉన్న పాఠశాలల్లో మధ్యాహ్నం పూట తరగతులు నిర్వహించనున్నట్లు డీఈవో కేవీఎస్ కుమార్ వెల్లడించారు. మధ్యాహ్నం 1.15 నుంచి సాయంత్రం 5 గంటల వరకు తరగతులు నిర్వహించాలని డీఈవో ఉత్తర్వులు జారీ చేశారు. వేసవి నేపథ్యంలో ఆయా ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లో గ్రామ పంచాయతీ సహకారంతో తాగునీరు, వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ప్రైవేటు పాఠశాలల యజమాన్యాలు కూడా విద్యార్థులకు ఎండదెబ్బ తగలకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.

● ఆకట్టుకున్న ప్లాస్టిక్ నియంత్రణ ర్యాలీ

అందరం కలిస్తేనే..

'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' సాధ్యం



ప్లాస్టిక్‌కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు




→ టౌన్‌క్లబ్ కూడలి వద్ద ర్యాలీ, మానవహారం

తిరుపతి, మార్చి 15 (ఆంధ్రజ్యోతి) : స్వర్ణాంధ - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని జిల్లా ప్రత్యేకాధికారి కోన శశిధర్ తెలిపారు. శనివారం స్థానిక ఎన్టీఆర్ స్టేడియం వద్ద నిర్వహించిన స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న విద్యాశాఖ కమిషనర్, జిల్లా ఇన్చార్జి స్పెషల్ అధికారి కోన శశిధర్, కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య జెండా ఊపి ప్లాస్టిక్ నియంత్రణ అవగాహన ర్యాలీని ప్రారంభించారు. తారకరామ స్టేడియం నుంచి టౌన్ క్లబ్ కూడలి వరకు ర్యాలీ సాగింది, అక్కడ మానవహారం ఏర్పాటు చేశారు. ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా వినియోగించాల్సిన వస్తువులతో ఏర్పాటు చేసిన స్టాల్స్ ఆకట్టుకున్నాయి. కోన శశిధర్ మాట్లాడుతూ శుభ్రతపై ప్రతి ఒక్కరిలోనూ మార్పు రావాలన్నారు. పారిశుధ్యం, స్వచ్ఛత, అవినీతి నిర్మూలనలో అధికారులు, ప్రజలు భాగస్వామ్యంగా ఉండాలన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ శుభ్రత మీద ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలనేది స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ప్లాస్టిక్‌ని ప్రతి ఇంటి, పరిసరాలలో వాడకుండా చూడాలన్నారు. ప్లాస్టిక్ రహిత స్వర్ణాంధ్రప్రదేశ్ కోసం కృషి చేయాలని కోరారు. కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఇంటికీ చెత్త సేకరణ వాహనాలు వస్తున్నాయని, వేరుచేసి వారికి ఇవ్వాలని చెప్పారు. నగరంలో ప్లాస్టిక్ వినియోగించకుండా తగు చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ అందరి చేత స్వచ్ఛత ప్రతిజ్ఞను చేయించి, గుడ్డ బ్యాగులను ఆవిష్కరించారు. అనంతరం న్యూబాలాజీ కాలనీలో తిరుపతి నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆర్‌ఆర్‌ఆర్ సెంటర్‌ను అధికారులు ప్రారంభించారు. కార్యక్రమంలో మహిళా విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఉమా, రిజిస్ట్రార్ రజిని, ఎస్వీయూ రిజిస్ట్రార్ భూపతి నాయుడు, పర్యాటక శాఖ రీజనల్ డైరెక్టర్ రమణ ప్రసాద్, డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణ, జిల్లా పర్యాటక శాఖ అధికారి జనార్దన్ రెడ్డి, అడిషనల్ కమిషనర్ చరణ్ తేజ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

శేషాచలం స్నేక్స్






కామన్ ట్రింకెట్: నగరవనంలో కనిపించిన విషరహిత సర్పం

కార్తీక్ కెమెరాకు చిక్కిన అరుదైన పాములు

మన దేశంలోని పాముల జాతులు చాలావరకు విషపూరితం కానివే. మానవులకు ఎటువంటి హానీ కలిగించవు. విషపూరిత జాతులు కూడా ఆత్మరక్షణ కోసమే కాటువేస్తాయి. పర్యావరణ వ్యవస్థలో వీటి పాత్ర కీలకమైంది. పామువల్ల మనిషికన్నా.. మనిషి వల్లే పాముకి ప్రమాదం ఎక్కువ.

అడవుల్లో పిట్టలను, పుట్టలను ఫొటోలు తీయడం 'బర్డ్‌మన్' కార్తీక్‌కు లెన్స్‌తో పెట్టిన విద్య. కానీ పుట్టల్లో, చెట్టుల్లో దాక్కున్న పాములను కూడా తన కెమెరాతో బంధించి బర్డ్‌మెన్ కాస్త స్నేక్‌మన్ అయ్యాడు. శేషాచలంలో దాక్కున్న సరీసృపాల వెంట పడ్డాడు. రక్తపింజరి, ఎగిరే పాము, ఇండియన్ కోబ్రా, ఇండియన్ రాక్ పైథాన్, ఇండియన్ స్పెక్టాకిల్ కోబ్రా, రంపపు సాస్కెడ్ వైపర్, వెదురు పిట్ వైపర్, బార్డ్ వోల్ఫ్ స్నేక్, కామన్ ట్రింకెట్, వైన్ స్నేక్, బ్రౌన్‌మార్ఫ్, రంపపు స్కేల్డ్ వైపర్, బ్యాండెడ్ క్రైట్ ...ఇలా అనేక రకాల అరుదైన పాములను వెతికి, వెతికి ఫొటోలు తీసి పర్యావరణ ప్రపంచానికి పరిచయం చేశాడు. పాములు సహజంగా చిటారు కొమ్మలు, పగిలిన రాళ్ల సందులు, జలాశయాలు, బొరియలు.. వంటి చోట్ల ఆవాసాలను ఏర్పాటుచేసుకుంటాయి. కొన్ని జాతులు పగటి పూట మాత్రమే బయట తిరుగుతాయి. మరి కొన్ని రాత్రి పూట మాత్రమే సంచరిస్తాయి.

- తిరుపతి, ఆంధ్రజ్యోతి



సాస్కాల్డ్ వైపర్: (చిన్న పింజరి)- కరకంబాడి అటవీ ప్రాంతంలోని విషపూరిత స్వరం



ఇండియన్ స్పెక్టాకల్ కోబ్రా (నాగుపాము): తిరుపతి జంగిల్ బుక్‌లో కనిపించిన విషపూరిత సర్పం

నేటి నుంచి తిరుపతి-హుబ్లీ, కాట్పాడి ప్యాసింజర్ల రాకపోకలు

తిరుపతి(సెంట్రల్), మార్చి 15(ఆంధ్రజ్యోతి): తిరుపతి నుంచి హుబ్లీ, కాట్పాడి మధ్య రాకపోకలు నిర్వహిస్తున్న ప్యాసింజర్లను ఆదివారం నుంచి పునరుద్ధరించనున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. తిరుపతి-హుబ్లీ మధ్య (57401-57402) ప్యాసింజర్లు రాకపోకలు సాగిస్తాయని పేర్కొన్నారు. తిరుపతి నుంచి హుబ్లీ ప్యాసింజరు ఆదివారం ఉదయం 6.05 గంటలకు బయలుదేరి వెళుతుందని చెప్పారు. తిరుపతి-కాట్పాడి మధ్య (67209-67210) మెము రైళ్లరాకపోకలు సాగిస్తాయని పేర్కొన్నారు. తిరుపతిలో ఈ మెము ప్యాసింజర్ రైలు ఆదివారం రాత్రి 7.10 గంటలకు బయలుదేరుతుందని తెలిపారు. ప్రయాణికులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

శ్రీసిటీ సెక్యూరిటీ మేనేజర్‌పై హత్యాయత్నం

● ఐదుగురిపై కేసు నమోదు

వరదయ్యపాళెం, మార్చి 15(ఆంధ్రజ్యోతి): శ్రీసిటీ డిప్యూటీ సెక్యూరిటీ మేనేజరుపై హత్యాయత్నానికి పాల్పడ్డ ఐదుగురిపై శ్రీసిటీ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం మేరకు.. శ్రీసిటీ పరిధిలోని తొండూరు సొసైటీ కాలనీకి చెందిన మునస్వామి రెడ్డి నుంచి సర్వే నెంబరు 18/2లో ఉన్న సుమారు 3.90ఎకరాల మాగాని భూమిని శ్రీసిటీ వారు కొనుగోలు చేశారు. ఆ భూములకు కంచె ఏర్పాటు చేసే పనులను శుక్రవారం మొదలు పెట్టారు. పనులు జరుగుతున్న సమయంలో సొసైటీ కాలనీకి చెందిన పిళ్లారి రఘుపతి, అతని భార్య లక్ష్మి, బావమరిది తనికులం శీను, అతని భార్య విశాలాక్షి, కుమారుడు దేవేంద్ర ఆ భూములు తమవేనని పనులను అడ్డుకోవాలని శ్రీసిటిలోకి అక్రమంగా ప్రవేశించేందుకు యత్నించారు. శ్రీసిటీ సిబ్బంది వారిని అడ్డుకున్నారు. ఆ భూములను తాము అమ్మలేదని గొడవకు దిగారు. నిబంధనల ప్రకారం 2007లో ఈ భూములను శ్రీసిటీ కొనుగోలు చేసిందని ఇందుకు సంబంధించిన రికార్డులు చూపినా వారు వినిపించుకోలేదు. అక్కడ విధుల్లో ఉన్న శ్రీసిటీ మహిళా భద్రతా సిబ్బందిపై దాడులకు యత్నించారు. ఈ క్రమంలో శ్రీసిటీ డిప్యూటీ సెక్యూరిటీ మేనేజరు కోటేశ్వరరావుపై పెట్రోల్ పోసి తగులపెట్టడానికి యత్నించారు. శ్రీసిటీ ఎస్ఐ హరిప్రసాద్ హత్యాయత్నం కేసు నమోదు చేసి, రఘుపతి, శీను, దేవేంద్రను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ సందర్భంగా శ్రీసిటీ డీఎస్పీ పైడేశ్వరరావు మాట్లాడుతూ శ్రీసిటీలో ప్రశాంతతే ముఖ్యమని, భంగం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.

నేటి నుంచి ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ పోస్టులకు పరీక్షలు

తిరుపతి(కలెక్టరేట్), మార్చి 15 (ఆంధ్రజ్యోతి): ఏపీపీఎస్సీ ఆధ్వర్యంలో రాష్ట్ర ఫారెస్టు సర్వీస్(స్క్రీనింగ్ టెస్టు), ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ పోస్టులకు ఆదివారం నుంచి రెండు రోజులపాటు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జి డీఆర్వో దేవేంద్రరెడ్డి తెలిపారు. పరీక్షల నిర్వహణపై ఆయన కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్షించారు. ఉదయం, సాయంత్రం రెండు సెషన్లుగా నిర్వహిస్తున్న ఈ పరీక్షలను తిరుపతి జూపార్కు రోడ్డులోని అయాన్ డిజిటల్ జోన్, పుత్తూరులోని వెంకట పెరుమాల్ కళాశాల, కోట మండలం విద్యానగర్‌లోని ఎన్‌బీకేఆర్ కళాశాలలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 1,634 మంది హాజరుకానున్నారని, దీనికి తగినట్లు కేంద్రాల్లో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

శ్రీవారి సర్వదర్శనానికి 16 గంటలు

తిరుమల వేంకటేశ్వరస్వామి దర్శనానికి 16గంటల సమయం పడుతోంది. వైకుంఠం క్యూకాంప్లెక్స్2 లోని కంపార్టుమెంట్లు, నారాయణగిరి షెడ్లలో సర్వదర్శన భక్తులు నిండిపోయారు. క్యూలైన్ టీబీసీ వరకు వ్యాపించింది. వైకుంఠం క్యూకాంప్లెక్స్1లో 6 కంపార్టుమెంట్లలో టైంస్లాట్ భక్తులు వేచి ఉన్నారు.

గురువారం హుండీ ఆదాయం: రూ.2.88 కోట్లు, శుక్రవారం శ్రీవారిని దర్శించుకున్న భక్తులు: 63,987 తలనీలాలు సమర్పించినవారు: 26,880.

ఎందుకంత నిర్లక్ష్యం?

● బిలకూట క్షేత్రంలో పరిణామాలపై భక్తుల ఆగ్రహం ● కొత్త రథం తయారీ నుంచే అపశ్రుతులే! ● దేవదాయ శాఖ తీరుపై విమర్శలు

నాలుగు యుగాల చరిత్ర.. కలియుగ దైవం శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామివారి ప్రతిమను సాక్షాత్తు నారధ మహర్షి ప్రతిష్ఠించిన క్షేత్రంగా చెప్పుకునే కొండబిట్రగుంటలోని బిలకూట క్షేత్రంపై అధికార యంత్రాంగం నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. వీరు తీసుకునే నిర్ణయాలు, పనితీరుతో భక్తుల మనోభావాలు దెబ్బతింటున్నాయి. శుక్రవారం జరిగిన శ్రీవారి రథం కదలకపోవడమే నిదర్శనం.


బిట్రగుంట, మార్చి 15 (ఆంధ్రజ్యోతి) : 2020, ఫిబ్రవరి 13వ తేదీన ప్రసన్నుడి బ్రహ్మోత్సవాలకు ముందు రథం తగలబడింది. దేవదాయ శాఖ అధికారుల నిర్లక్ష్యమే ఇందుకు కారణమని అప్పట్లో విమర్శలు జోరందుకున్నాయి. పవిత్రమైన, విలువైన స్వామివారి రథానికి భద్రత డొల్లతనం కూడా బయటపడింది. అప్పటి వైసీపీ ప్రభుత్వం నూతన రథం నమూనా ప్రకారం కాకుండా మరోలా తయారు చేశారు. అప్పటి ఈవో రాధాకృష్ణపైనా విమర్శలొచ్చాయి. 2022లో రూపుదిద్దుకున్న రథాన్ని చూసి మరో మతానికి చెందినదిలా ఉందంటూ పలువురు మండిపడ్డారు. దీంతో ఆ రథానికి మార్పు, చేర్పులు చేసి 2023లో తయారు చేశారు. అప్పట్లో జరిగిన ఉత్సవాలలో రథోత్సవం నిర్వహించగా, కొండబిట్రగుంటలో రథం ఒరిగిపోయింది. ఇందుకు కారణం కూడా దేవదాయశాఖ అధికారుల తప్పిద మేనంటూ భక్తులు మండిపడ్డారు. 25 సంవత్సరాల అనుభవం ఉన్న రథానికి చొప్పలు వేసే వారికి కాకుండా లాభాపేక్షతో కొత్తవారికి ఇవ్వడం వల్లే ప్రమాదం జరిగిందని స్థానిక పెద్దలు అంటున్నారు. 2024లో రథానికి మరమ్మతులు చేసి, ట్రయల్ రన్ నిర్వహించి, బ్రహ్మోత్సవాలు ప్రారంభించారు.

● ఇప్పుడెందుకు నిర్లక్ష్యం

2023లో రథం ఒరిగి వాలిపోవడానికి కారణం రథానికి ముందు ఏర్పాటు చేసిన ఇనుప బద్దీ కారణమని నిపుణులు అంటున్నారు. కుదురుతో పాటు కదిలి పోయిన రథానికి మరమ్మతులు చేసి 2024లో రథం తిప్పడంపై అలనాటి వైసీపీ నేతలు, ఈవోల పెత్తనమే కారణమని స్థానికులు అంటున్నారు. ప్రస్తుతం ఏర్పడిన సాంకేతిక లోపం అప్పట్లోనే ఉందన్న విషయం ఆలయ అధికారులకు ముందుగానే తెలుసన్న విషయం నేటికీ చక్కర్లు కొడుతోంది. శుక్రవారం రథం ఆగిపోవడంతో చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా మోతకాపులతో ఉత్సవర్లను ఊరేగించారు.

● ఈవో తీరుపై విమర్శలు

నాలుగేళ్లుగా ప్రసన్నుడి ఆలయ అభివృద్ధి పనుల విషయంలో ప్రజా ప్రతినిధులను ఈవో రాధాకృష్ణ పక్కదారి పట్టిస్తున్నాడనే విమర్శలు ఉన్నాయి. కోనేటి నిర్మాణం, తూర్పు రాజగోపురం నిర్మాణాలు అర్ధంతరంగా నిలిచిపోయినా ఈవో పట్టించుకోలేదని భక్తులు ఆవేదన చెందుతున్నారు. కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి చొరవ తీసుకుని దాతలు ముందలించడంతో రాజగోపుర పనులు కాస్త ముందుకు సాగాయని అంటున్నారు. ఇక కోనేరు నిర్మాణానికి దాతలు ఇచ్చిన విరాళాలపై లెక్కలకు పొంతన ఉండటం లేదు. పైగా పనులు అర్ధంతరంగా ఆగిపోవడంతో కోనేరు ప్రమాదకరంగా మారిందని భక్తులు వాపోతున్నారు. రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రిగా ఉన్న జిల్లావాసి ఆనం రామనారాయణ రెడ్డి జిల్లా ప్రజా ప్రతి నిధులు పవిత్ర క్షేత్రమైన ప్రసన్నుడి ఆలయ అభివృద్ధికి చొరవ తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.



సాంకేతిక లోపంతో ఆగిపోయిన ప్రసన్నుడి రథం

బలహీన వర్గాల పక్షపాతి టీడీపీ

● ఎమ్మెల్సీ బీద రవిచంద్ర

● నెల్లూరులో ఘన స్వాగతం.. పలువురి అభినందనలు

నెల్లూరు, మార్చి 15 (ఆంధ్రజ్యోతి) : బలహీనవర్గాల పక్షపాతి తెలుగుదేశం పార్టీ అని, మూడు ఎమ్మెల్సీ స్థానాలనూ బీసీ, ఎస్సీలకు కేటాయించి మరోసారి దానిని రుజువు చేసుకుందని ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర పేర్కొన్నారు. ఎమ్మెల్సీగా రెండోసారి ఎన్నికై తొలిసారి నెల్లూరులోని టీడీపీ జిల్లా కార్యాలయానికి విచ్చేసిన రవిచంద్రకు ఘన స్వాగతం లభించింది. జిల్లా వ్యాప్తంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి రవిచంద్రకు శుభాకాంక్షలు తెలిపారు. భారీ గజ మాలలతో సత్కరించారు. టీడీపీ కార్యా లయం ఎదుట బాణసంచా పేల్చి స్వీట్లు పంచి పెట్టారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసిన రవిచంద్ర, అనంతరం విలేకరులతో మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వంలో బీసీలు అన్యాయానికి గురయ్యారని, 34 శాతం ఉన్న రిజర్వేషన్లను 24 శాతానికి కుదించిన ఘనుడు జగన్మోహన్‌రెడ్డి అని విమ ర్శించారు. గత ప్రభుత్వంలో సంక్షేమ కార్పొరేషన్లకు ఒక్క రూపాయి కేటాయించిన పాపాన పోలేదని దుయ్యబట్టారు. ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసేందుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని అన్నారు. ఫీజు రియంబర్సు మెంటు రద్దు చేసిన జగన్మోహన్‌రెడ్డి.. ఇప్పుడు యువత ఫీజుపోరు పేరుతో ఆందోళనలకు పిలుపునివ్వడం హాస్యాస్పదమన్నారు. ఘోర ఓటమి తర్వాత కూడా వైసీపీ నేతల బుద్ధి మారడం లేదని, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను హేళన చేస్తూ మాట్లాడుతున్నారన్నారు. 2019కు ముందు కుల, మత, ప్రాంతీయ వర్గాలుగా విడదీసి, ప్రజలను రెచ్చగొట్టి అధికారంలోకి వచ్చిన వైసీపీ, ఇప్పుడు మరోమారు అదే పంథాను అమలు చేయాలని ప్రయత్ని స్తోందని, ప్రజలంతా అప్రమత్తంగా వ్యవహ రించి తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్, నాయకులు చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి, కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, తాళ్లపాక అనురాధ, ధర్మవరపు సుబ్బారావు, జెన్ని రమణయ్య, మామిడాల మధు, కొండూరు పాలిశెట్టి, కాకర్ల తిరుమలనాయుడు, పనబాక భూలక్ష్మి, అమ్ములా, కువ్వారపు బాలాజీ, సాబీర్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



ఊరేగింపులో బీద రవిచంద్రను సత్కరిస్తున్న అభిమానులు, పక్కన టీడీపీ నేతలు అబ్దుల్ అజీజ్, కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి

ప్రసన్నుడికి పుష్పాభిషేకం

బిలకూట క్షేత్రంలో ప్రసన్న వేంకటేశ్వరస్వామికి శనివారం రాత్రి పుష్పయాగం వైభవంగా జరిగింది. శ్రీవారి బ్రహ్మోత్సవాల ముగింపు సందర్భంగా ఉదయం అర్చకులు ధ్వజావరోహణ కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం కల్యాణ వేదికపై అలంకారప్రియుడు అయిన ప్రసన్న వేంకటేశ్వర స్వామి, అమ్మవార్లను వివిధ రకాల పుష్పాలతో అభిషేకించారు



పైసలిస్తేనే పదోన్నతి!?

● ఏఎన్ఎంల ఉద్యోగోన్నతిలో అక్రమాలు

● వైద్య ఆరోగ్య శాఖపై విమర్శల వెల్లువ

● ఫిర్యాదుల నేపథ్యంలో ఉన్నతాధికారుల దృష్టి

● 17న బహిరంగంగా ఏఎన్ఎంలకు కౌన్సెలింగ్

● అవసరమైతే పోలీసు బందోబస్తు : డీఎంహెచ్‌వో


నెల్లూరు (వైద్యం), మార్చి 15 (ఆంధ్రజ్యోతి) : వైద్య ఆరోగ్య శాఖలో ఏఎన్ఎంల ఉద్యోగో న్నతిలో అక్రమాలు జరగాయంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికారులు భారీగా ముడుపులు తీసుకుని, నిబం ధనలు పాటించకుండా జాబితా సిద్ధం చేశారంటూ సాక్షాత్తు ఏఎన్ఎంలే విమర్శిస్తున్నారు. సచివాలయా ల్లో పని చేస్తున్న 830 మంది ఏఎన్ఎంలలో 289 మందికి ఉద్యోగోన్నతి కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం భావించింది. ఇది అమల యితే గ్రేడ్-3 నుంచి గ్రేడ్-1 స్థాయికి ఉద్యోగులు చేరుకోవడంతోపాటు వేతనాలు కూడా అదనంగా రూ. 5 వేల నుంచి 7వేలకు పెరిగే అవకాశం ఉంది. ఈమేరకు గత ఏడాది నవంబరులోనే ప్రభుత్వం ప్రతిపాద నలు పంపగా, ప్రక్రియ ఆలస్యం కావడంతో ఫిబ్రవరికి పొడిగించింది. ఈ నెల 10వ తేదీన ఉద్యోగోన్నతుల ఫైనల్ జాబితా ఆన్‌లైన్‌లో పెట్టగా 13న కౌన్సెలింగ్ జర గాల్సి ఉంది. అయితే, ఈ వ్యవహారం వెనుక భారీ అవినీతి జరిగిందంటూ పలువురు ఏఎన్ఎంలు, ఉద్యోగ సంఘాల నాయకులు అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో 17వ తేదీన కౌన్సెలింగ్ జరుగుతున్నట్లు అధికారులు వెల్లడిం చారు. ఇది కూడా అందరికీ తెలిసేలా బహిరంగ కౌన్సెలింగ్ జరుపుతున్నట్లు వెల్లడించారు.

● నిబంధనలు ఇలా ఉన్నా..

అధికారులు తాజాగా తయారు చేసిన ఉద్యోగోన్నతుల రిజర్వేషన్‌లో నిబంధ నలు సక్రమంగా పాటించలేదని, భారీగా అక్రమాలు జరిగాయని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. 289 మంది ఏఎన్ఎంల ఉద్యోగోన్నతిలో దివ్యాంగులకు రిజర్వేషన్ కోటాలో 4 శాతం అంటే 8 మందికి అవకాశం ఇవ్వాలి. అయితే ఇద్దరికే ఈ జాబితాలో చోటు కల్పించి మిగిలిన ఆరుగురికి మొండిచేయి చూపిం చినట్లు తెలుస్తోంది. అలాగే మెరిట్‌తోపాటు స్పౌజ్ కింద రిజర్వేషన్‌లు అమలు చేయాలి. ఎస్సీలకు 15 శాతం, ఎస్టీలకు 6 శాతం రిజర్వేషన్లు కల్పించాల్సి ఉంది. ఇవన్నీ పక్కన పెట్టి చేయి తడిపిన వారికే ప్రాధాన్యత ఇచ్చారని సంఘాల నేతలు ఆరోపిస్తున్నారు.



దివ్యాంగుల రిజర్వేషన్ అమలు కాలేదు



8 మంది దివ్యాంగులకు ఈ ఉద్యోగోన్నతులు కల్పించాలని స్పష్టమైన నిబంధనలు ఉన్నా వాటిని తుంగలో తొక్కి కేవలం ఇద్దరికే ఉద్యోగోన్నతులు కల్పిస్తున్నారు. సచివాలయంలో ఎందరో దివ్యాంగులు ఉన్నా వారిని కాదని అధికారులు జాబితా రూపొందించారు. దీనిపై నాకు న్యాయం చేయాలని హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ చీఫ్ సెక్రటరీ, వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్, ఆర్డీ, డీఎంహెచ్‌వోకు లేఖలు రాశాను.

- ఎంబేటి కామేశ్వరి, బాలిరెడ్డిపాళెం, సచివాలయం ఏఎన్ఎం

సక్రమంగా కౌన్సెలింగ్ నిర్వహిస్తాం



సచివాలయ ఏఎన్ఎంల ఉద్యోగోన్నతిపై ఆరోపణలు వస్తున్న మాట నిజమే. అయితే ఈ అక్రమాలను అరికట్టి బహిరంగంగా కౌన్సెలింగ్ నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నాము. ఎలాంటి గొడవలు జరగకుండా పోలీసుల పర్యవేక్షణ కూడా ఉంటుంది. పూర్తిస్థాయిలో రిజర్వేషన్లు పాలించేలా చర్యలు తీసుకుంటున్నాం. ఎవరైనా అభ్యంతరాలు చేస్తే వాటిని పరిగణలోకి తీసుకుంటాం.

- డాక్టర్ సుజాత, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి

ప్లాస్టిక్ సంచులు వాడొద్దు



గుడ్డసంచుల వినియోగంపై అవగాహన కల్పిస్తున్న ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, ఏఎంసీ మాజీ చైర్మన్ పులికొల్లు రాజేశ్వరరావు

వెంకటగిరి, మార్చి 16(ఆంధ్రజ్యోతి): పరిసరాల శుభ్రతతోనే స్వచ్ఛ ఆంధ్ర సాధ్యమవుతుందని, అందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ అన్నారు. శనివారం పట్టణంలో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీలో ఆయన మాట్లాడుతూ పట్టణాన్ని శుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. దుకాణదారులు ప్లాస్టిక్ కవర్లు విక్రయించడం మానేయాలని సూచించారు. ప్లాస్టిక్ వాడక వల్ల కాల్యుషం పెరిగి ప్రజలు రోగాల బారిన పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అంతకుముందు విద్యార్థులచేత మానవహారం నిర్వహించి స్వచ్ఛ ఆంధ్ర సాధనకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ నక్కా బానుప్రియ, ఎంపీపీ తనూజా రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పులికొలు రాజేశ్వరరావు, తెలుగుయువత రాష్ట్ర ప్రచార కార్యదర్శి కేవీకే ప్రసాద్ నాయుడు, తిరుపతి పార్లమెంటు వాణిజ్య విభాగం అధ్యక్షుడు పునుగోటి విశ్వనాథ నాయుడు, బీరం రాజేశ్వరరావు, గంగాధర్, పోలంరెడ్డి కోటేశ్వరరెడ్డి, పప్పు చంద్రమౌళి రెడ్డి, అవ్వారు సత్యనారాయణ, సీఐ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్: కురుగొండ్ల

బాలాయపల్లి, మార్చి15(ఆంధ్రజ్యోతి): సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ అన్నారు. శనివారం స్థానిక వెలుగు కార్యాలయం సమావేశ భవనంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో ఎక్కడ అభివృద్ధి పనులు చేపట్టిన దాఖలాలు లేవన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే గ్రామాల్లో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. నాయుడుపేట నుంచి జయంపు మీదుగా బాలాయపల్లెకు బస్సు సౌకర్యం కల్పించాలని, జయంపులో ఆస్పత్రిని ప్రారంభించాలని ఎంపీపీ గూడూరు భాస్కర్‌రెడ్డి కోరడంతో వెంటనే చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే చెప్పారు. అనంతరం 221 మహిళా గ్రూపులకు రూ.6.12 కోట్లు చెక్కు అందజేశారు. కార్యక్రమంలో బాలాయపల్లి సర్పంచు దట్టం అంజలి, తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో వినీల్ కుమార్, టీడీపీ మండల అధ్యక్షుడు రాయి మస్తాన్ నాయుడు, రాయి సత్యం నాయుడు, కూను శ్రీహరి, దాసరి రాజగోపాల్ నాయుడు, దాసరి ప్రభాకర్ నాయుడు, మల్లెమాల గోపీ కృష్ణారెడ్డి, బద్దెవోలు కల్యాణ్ రెడ్డి, నీసీ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

శక్తి యాప్‌పై మహిళలకు అవగాహన



శక్తియాప్‌పై మహిళలకు అవగాహన కల్పిస్తున్న సీఐ మురళీకృష్ణ

సూళ్లూరుపేట, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): ఆపద సయయాల్లో మహిళలు, యువతుల భద్రత కోసం ప్రభుత్వం కొత్తగా తెచ్చిన శక్తి యాప్‌పై శనివారం పోలీసులు అవగాహన కల్పించారు. సీఐ మురళీకృష్ణ ఆధ్వర్యంలో సూళ్లూరుపేట పట్టణంలోని హాస్టళ్లలో మహిళల మొబైల్ ఫోన్లలో శక్తి యాప్ డౌన్‌లోడ్ చేసే విధానంపై అవగాహన కల్పించారు. యాప్‌లో ఎస్‌వోఎస్ బటన్ నొక్కితే పోలీసులకు సమాచారం చేరుతుందని, తద్వారా ఆపదలో ఉన్న వారికి వెంటనే పోలీసుల సహాయం అందుతుందని సీఐ తెలిపారు. మహిళలందరూ శక్తి యాప్‌ను డౌనలోడ్ చేసుకోవాలని సూచించారు.

మహిళల భద్రతే లక్ష్యంగా శక్తి యాప్

పెళ్లకూరు, మార్చి, 15 (ఆంధ్రజ్యోతి): మహిళల భద్రత కోసం పోలీస్‌శాఖ శక్తి యాప్‌ను రూపొందించిందని ఎస్‌ఐ నాగరాజు తెలిపారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ శక్తి యాప్ గురించి వివరించారు. మహిళలందరూ మొబైల్‌లో శక్తి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు.

ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించాలి



మీడియాతో మాట్లాడుతున్న రైతు కూలీ సంఘం సభ్యులు

వెంకటగిరి టౌన్, మార్చి 15(ఆంధ్రజ్యోతి): ధాన్యానికి ప్రభుత్వమే గిట్టుబాటు ధర కల్పించాలని రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమణయ్య డిమాండ్ చేశారు. శనివారం స్థానిక కాళహస్తి శేషయ్య స్మారక భవనంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ వరి కోతలు జోరందుకోవడంతో మిల్లర్లు, దళారులు కుమ్మక్కై ధాన్యం ధరలు బాగా తగ్గించేశారన్నారు. గత రెండేళ్లుగా 75కిలోల బస్తా రూ.2300 వరకు అమ్మగా ఈసారి బీపీటీలు రూ.1600, ఆర్ఎన్ఆర్ రూ.1750కి తగ్గిపోయాయన్నారు. కొనుగోలు కేంద్రాల ద్వారా మద్దతు ధరకు ధాన్యం కొంటామని కలెక్టర్ ప్రకటించినా రైతులకు గిట్టుబాటు ధర దక్కడం లేదన్నారు. తేమ శాతం 17 ఉండాలన్న నిబంధన సడలించినప్పటికీ దళారులు తరుగు కింద ఐదు కిలోలు అదనంగా రైతుల వద్ద తీసుకుంటున్నారని ఆరోపించారు. రైతులకు గిట్టుబాటు ధర దక్కాలంటే బస్తా రూ.2500 ధర చెల్లించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు కూలీ సంఘం జిల్లా కమిటీ సభ్యులు జి.కృష్ణారెడ్డి, తిరుపాలు, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

కరాటేలో విద్యార్థుల ప్రతిభ



15 జీడీఆర్ 6: సర్టిఫికెట్లు, మెడల్స్‌తో విద్యార్థులు

గూడూరు, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): స్థానిక స్వర్ణాంధ్రభారతి పాఠశాలలో విద్యార్థులు కరాటేలో ప్రతిభచాటి సర్టిఫికెట్లు, మెడల్స్ సాధించినట్లు కరస్పాండెంట్ నవకోటినాయుడు తెలిపారు. శనివారం పాఠశాలలో విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల నెల్లూరులో జరిగిన రాష్ట్రస్థాయి కరాటే ఛాంపియన్‌షిప్ పోటీల్లో తమ పాఠశాలకు చెందిన 35 మంది విద్యార్థులు పాల్గొన్నారన్నారు. వీరిలో 20 మంది బంగారు, 15మంది కాంస్య పతకాలను సాధించడం సంతోషించదగ్గ విషయమన్నారు. కార్యక్రమంలో సునీల్‌రాజ్, హరికృష్ణ, సింధు పాల్గొన్నారు.

గోశాలకు భూమిపూజ

వెంకటగిరిటౌన్, మార్చి 15(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని మన్నెగుంటలో గోశాలకు విష్ణుదుర్గా పరమేశ్వరి శక్తిపీఠం పీఠాధిపతి భగవాన్ సురేష్ మహారాజ్ చేతుల మీదుగా భూమిపూజ చేశారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఏపీపీ ప్రకృతి కుమార్, స్వామి వివేకానంద యువసైన్యం సభ్యులు పాల్గొన్నారు.

లారీ ఢీకొని తమిళనాడువాసి మృతి



మృతి చెందిన రవి

తడ, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): రోడ్డు పక్కన నిలబడి ఉండగా లారీ ఢీకొనడంతో తమిళనాడువాసి మృతి చెందాడు. తమిళనాడు రాష్ట్రంలోని ఆరంబాకం గ్రామానికి చెందిన కె.రవి(57) లారీ క్లీనర్‌గా పనిచేస్తున్నాడు. శుక్రవారం అర్ధరాత్రి సమయంలో తడ మండలంలోని రామాపురం గ్రామం వద్దకు వచ్చాడు. అక్కడ పని ముగించుకుని తిరిగి వెళ్లేందుకు రోడ్డు పక్కన నిలబడి ఉండగా చెన్నై వైపు వెళ్లే లారీ వేగంగా వచ్చి ఢీకొంది. ఈ ప్రమాదంలో రవి తల పగిలి తీవ్రగాయాలపాలయ్యాడు. క్షతగాత్రుడిని స్థానికులు ఎలాఊరు ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లుగా వైద్యులు తెలిపారు. మృతదేహాన్ని పోలీసులు స్వాధీనం చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం సూళ్లూరుపేట ప్రభుత్వాస్పత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అపహరణకు గురవుతున్న ఆవులు

ఆందోళనలో పాడిరైతులు



రాత్రిపూట బొలెరో వాహనంలో వచ్చి ఆవులను అపహరించుకుపోతుండగా సీసీ కెమెరాలో రికార్డు అయిన దృశ్యం

గూడూరు, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో రోజురోజుకూ గోవుల అదృశ్యం ఘటనలు జరుగుతుండడంతో పాడిరైతులు ఆందోళన చెందుతున్నారు. కొందరు రాత్రి సమయాల్లో గోవులను అపహరించి వాహనాల్లో తరలించుకుపోతున్నారు. గత 20 రోజుల్లో సుమారు 60కి పైగా గోవులు అదశ్యం అయినట్లు తెలిసింది. రాత్రి సమయాల్లో రోడ్లపై సంచరించే ఆవులు సైతం గత కొద్దిరోజులుగా కనిపించపోతుండడంతో వాటిని కూడా అపహరించుకు వెళ్లి ఉంటారని స్థానికులు అనుమానిస్తున్నారు. ముఖ్యంగా పట్టణంలోని తిలక్‌నగర్, గాంధీనగర్, ఇందిరానగర్, జానకిరామ్‌పేట, జనార్దనరెడ్డి కాలనీ తదితర ప్రాంతాల్లో ఆవులు అదృశ్యమవుతున్నాయి. ఇప్పటికే జానకీరామ్‌పేటకు చెందిన సుబ్బారెడ్డి, సుధాకర్, గాంధీనగర్‌కు చెందిన శ్రీకాంత్‌రెడ్డి, ఇందిరానగర్‌కు చెందిన గోపాలయ్య తమ ఆవులను అపహరణకు గురైనట్లు రెండో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కొద్దిరోజుల క్రితం స్థానిక నిమ్మ మార్కెట్ ప్రాంతంలో ఎద్దుల బండికి కట్టి ఉంచిన ఎద్దును కొందరు అపహరించుకుని వెళ్లారు. రెండు రోజుల క్రితం కొందరు గోవులను అపహరించి అక్రమంగా వాహనంలో తరలిస్తుండడం సీసీ కెమెరాలలో నమోదైంది. లక్షల రూపాయల విలువ చేసే ఆవులు అదృశ్యం అవుతుండడంతో పాడిరైతులు ఆందోళన చెందుతున్నారు. గోవులను దైవంగా భావిస్తూ, పాలు అమ్ముకుని జీవనం సాగిస్తున్నామని, అటువంటిది కొందరు దొంగతనాలకు పాల్పడుతుండడంపై యజమానులు ఆవేదన చెందుతున్నారు. పోలీసులు పటిష్ఠ నిఘా ఏర్పాటు చేసి ఆవులను అపహరించే ముఠాను పట్టుకుని, గోవుల దొంగతనాలను నియంత్రించాలని పాడిరైతులు కోరుతున్నారు.

విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేదిలేదు



ప్రజలనుంచి అర్జీలను స్వీకరిస్తున్న ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్

గూడూరు, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): విధి నిర్వహణలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ అన్నారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద గ్రీవెన్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు సక్రమంగా పనిచేస్తే గ్రీవెన్స్ డేకు ఇంతమంది ప్రజలు రారన్నారు. అధికారులు ప్రజలకు జవాబుదారీతనంతో పనిచేయాలన్నారు. పేదలను కార్యాలయాల చుట్టూ తిప్పుకోకుండా త్వరితగతిన వారి సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో శీలం కిరణ్‌కుమార్, కనుమూరు హరిచంద్రారెడ్డి, వెంకటేశ్వర్లురెడ్డి, పెంచలయ్య, తహసీల్దారు చంద్రశేఖర్, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వినియోగాన్ని నియంత్రించాలి

గూడూరు, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని నియంత్రించేందుకు ప్రజలు సహకరించాలని ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ అన్నారు. శనివారం స్థానిక టవర్ క్లాక్ సెంటర్ వద్ద మున్సిపల్‌శాఖ ఆధ్వర్యంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధంపై స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం వలన ఇటు పర్యావరణానికి, అటు ప్రజల ఆరోగ్యానికి హాని కలుగుతుందన్నారు. వ్యాపారస్థులకు ఈనెల 20వ తేదీ వరకు గడువు ఇస్తున్నామని, తర్వాత అమ్మకాలు చేపడితే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డీఎస్పీ గీతాకుమారి, కమిషనర్ వెంకటేశ్వర్లు, శీలం కిరణ్‌కుమార్, పులిమి శ్రీనివాసులు, బిల్లు చెంచురామయ్య, అబ్దుల్ రహీమ్, వాటంబేడు శివకుమార్, శ్యామ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా గమళ్లపాలెంలోని ఈఎస్ఐ ఆస్పత్రిలో ఎమ్మెల్యే గోనె సంచులు పంపిణీ చేశారు. డాక్టర్ కిషోర్ పాల్గొన్నారు.

చిట్టేడు ఉన్నత పాఠశాలలో సరస్వతి పూజ




సరస్వతీదేవికి పూజలు చేస్తున్న పదో తరగతి విద్యార్థులు

కోట, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని చిట్టేడు నల్లపరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం సరస్వతి పూజ జరిగింది. హెచ్ఎం ఆధ్వర్యంలో విద్యార్థులు సరస్వతీదేవికి పూజలు చేశారు. అనంతరం పదో తరగతి విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కనుల పండువగా వేణుగోపాలుడి రథోత్సవం



మంగళంపాడు వీధుల్లో భక్తుల నడుమ రథోత్సవం



రథంలో స్వామి, అమ్మవార్లు

సూళ్లూరుపేట, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): సౌందర్యవల్లీ రుక్మిణీ సత్యభామ గోదా సమేత వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో ప్రధాన ఘట్టమైన స్వామివారి రథోత్సవం శనివారం కనుల పండువగా నిర్వహించారు. రుక్మిణి, సత్యభామా, వేణుగోపాలుడి ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఉత్సవ మూర్తులను స్వర్ణ దివ్యాభరణాలతో అలంకరించి రథంపై కొలువుదీర్చారు. భక్తుల కోలాహలం నడుమ స్వామివారి రథం గ్రామ పురవీధుల్లో భక్తులు గోవింద నామస్మరణలు పలుకుతూ రథాన్ని లాగుతూ ముందు సాగారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేయడంతో ఉదయం నుంచే ఆలయ ప్రధాన వీధి భక్తజనసంద్రంగా మారింది. వంశపారంపర్య ధర్మకర్తలు కిడాంబి శ్రీనివాస రామానుజం, కిడాంబి గోపాలకృష్ణ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. రథోత్సవ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే నెలవల సుబ్రహ్మణ్యం, టీడీపీ జిల్లా కార్యదర్శి వేనాటి సతీష్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన

నాయుడుపేట, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో ప్లాస్టిక్ నిషేధంపై మున్సిపల్ కమిషనర్ ఫజులుల్లా ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద మానవహారం చేపట్టారు. ప్లాస్టిక్ నిషేధానికి ప్రతి ఒక్కరు సహకరించాలని కమిషనర్ కోరారు. మహిళలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

వాకాడు: ప్లాస్టిక్ వినియోగం వీడి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని డీపీఆర్‌టీ జిల్లా కోఆర్డినేటర్ శిరీషా అన్నారు. మండలంలోని అశోక్‌పిల్లర్ వద్ద మానవహారంగా ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో తహసీల్దారు రామయ్య, ఎంపీడీవో శ్రీనివాసులు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సుమాంజలి, ఈవోపీఆర్‌డీ ఉమామహేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి ప్రవళిక, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీని కలిసిన ఎమ్మెల్యే పాశిం

గూడూరు, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్సీగా ఎన్నికైన బీద రవిచంద్రను శనివారం నెల్లూరులోని ఆయన నివాసంలో ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో శీలం కిరణ్ కుమార్, బిల్లు చెంచురామయ్య, అబ్దుల్‌రహీం, ఇశ్రాయిల్‌కుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీనరసింహస్వామికి పూజలు

చిల్లకూరు, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కలవకొండ గ్రామంలో వెలసిన లక్ష్మీనరసింహస్వామికి శనివారం అభిషేకాలు, ప్రత్యేక పూజలు జరిగాయి. రాత్రి స్వామి, అమ్మవార్లను ప్రత్యేక అలంకరించి పల్లకీసేవ జరిపారు. ఆలయ ఆవరణలో స్వామి, అమ్మవార్లను ఊరేగించారు. భక్తులు స్వామి, అమ్మవార్లను దర్శించుకుని అన్నప్రసాదాలు స్వీకరించారు. మధ్యాహ్నం అన్నదానం చేశారు.

తహసీల్దారుకు సన్మానం



తహసీల్దారును సన్మానిస్తున్న కిషోర్‌నాయుడు తదితరులు

చిట్టమూరు, మార్చి 15(ఆంధ్రజ్యోతి): చిట్టమూరు తహసీల్దారుగా బాధ్యతలు చేపట్టిన సతీష్‌కుమార్‌ను టీడీపీ మండల అధ్యక్షుడు గణపర్తి కిషోర్‌నాయుడు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. శాలువాలతో సన్మానించారు. మండలంలో రెవెన్యూ సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు కామిరెడ్డి సునీల్‌రెడ్డి, కస్తూరయ్య, హరికృష్ణారెడ్డి, జనార్దన్‌రెడ్డి, రాజేష్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, శిఖామని, అంకయ్య తదితరులు పాల్గొన్నారు.

తప్పిపోయిన బాలిక అప్పగింత

గూడూరు, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): తప్పిపోయిన బాలికను కుటుంబ సభ్యులకు పోలీసులు అప్పగించారు. రూరల్ ఎస్‌ఐ మనోజ్ కుమార్ వివరాల మేరకు... స్థానిక దిగువవీరారెడ్డిపల్లి ప్రాంతంలోని బంధువుల ఇంట్లో ఉంటున్న గాయత్రి రెండో పట్టణంలోని మున్సిపల్ ఉన్నత పాఠశాలలో 6వ తరగతి చదువుతోంది. శనివారం పాఠశాలకు వెళ్లకుండా ఇందిరమ్మ కాలనీలో ఒంటరిగా ఉండడాన్ని స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు బాలికను వివరాలు అడగగా సరిగా చెప్పలేదు. బాలిక చదివే పాఠశాలను గుర్తించి అక్కడి సిబ్బంది ద్వారా వివరాలు సేకరించారు. బంధువు వెంకటేష్‌కు బాలికను అప్పగించినట్లు ఎస్‌ఐ తెలిపారు.



బాలికను కుటుంబసభ్యులకు అప్పగిస్తున్న ఎస్‌ఐ మనోజ్‌కుమార్

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి



ప్రతిజ్ఞ చేస్తున్న ఎంపీపీ, ఎంపీడీవో, సర్పంచులు

తడ, మార్చి 15(ఆంధ్రజ్యోతి): పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని ఎంపీపీ కొలవి రఘురెడ్డి అన్నారు. శనివారం స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో కార్యాలయం నుంచి బజారువీధుల్లో ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ కూడలిలో మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో విజయకుమార్, సర్పంచులు ఆర్ముగం, జయప్రద, వివిధశాఖల అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఓజిలి: మండల కేంద్రంలో ఎంపీడీవో విజయలక్ష్మి, ఎంపీపీ గడ్డం అరుణమ్మ ఆధ్వర్యంలో జరిగిన స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. బ్యానర్లు, ప్లకార్డులు చేతపట్టుకుని ఓజిలి ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఎంఈవో శైలజ, ఏపీవో ఉషారాణి, సీహెచ్‌వో సుబ్బరామరాజు, ఎంపీడీవో, తహసీల్దారు కార్యాలయాల సిబ్బంది ప్రసూన, రవికుమార్, జనార్దన్‌తో పాటు విద్య, వైద్యఆరోగ్య, ఉపాధి శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

డక్కిలి: మండల కేంద్రంలో ఎంపీడీవో గుణశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. పరిసరాల శుభ్రత పాటించాలని, ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నివారించాలని చెప్పారు. కార్యక్రమంలో హెచ్ఎం సుబ్రహ్మణ్యం, కార్యదర్శి చైతన్య తదితరులు పాల్గొన్నారు.

చిట్టమూరు: పరిసరాలను శుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలని తహసీల్దారు సతీష్‌కుమార్ అన్నారు. శనివారం స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ర్యాలీ నిర్వహించారు. చెత్త ఎక్కడపడితే అక్కడ పేయకుండా దుకాణాల వద్ద బుట్టలు ఏర్పాటు చేసుకొని అందులో వేయాలని సూచించారు. కార్యక్రమంలో రీసర్వే డిప్యూటీ తహసీల్దారు నిరంజన్‌కుమార్, సర్వేయర్ వెంకటేష్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

కోట: మండలంలో కేశవరంలో స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమం జరిగింది. డీఎల్‌పీవో వెంకటరమణ, ఈవోపీఆర్‌డీ వేణు ఆధ్వర్యంలో సంపద తయారీ కేంద్రంలో వానపాములు వదిలారు. సేంద్రియ ఎరువుల ప్రాముఖ్యత గురించి రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం అవగాహన ర్యాలీ జరిగింది. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అల్లాభక్షు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యతోనే సమాజంలో గౌరవం

పెళ్లకూరు, మార్చి 14 (ఆంధ్రజ్యోతి): చదువే అన్నింటికీ మూలమని, విద్యతోనే సమాజంలో గౌరవం లభిస్తుందని టీడీపీ నాయకుడు, కేఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వేలూరు కల్యాణ్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని శిరసనంబేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలకు అవసరమై విద్యా సామగ్రిని శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం నుంచి జరగనున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో ప్రథమ స్థానం సాధించిన వారికి తమ ట్రస్ట్ ద్వారా రూ.10 వేల నగదు బహుమతి అందజేస్తామన్నారు. అదేవిధంగా ఉత్తీర్ణత సాధించిన ప్రతి ఒక్కరికీ నగదు బహుమతులు ఇస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచు గుంటపూడి పెంచలయ్య, టీడీపీ నాయకుడు వేలూరు హరిబాబురెడ్డి తదితరులు పాల్గొన్నారు.



విద్యా సామగ్రిని అందజేస్తున్న వేలూరు కల్యాణ్‌రెడ్డి

ANDHRA JYOTHY THE ANDHRA JYOTHY WAY CLASSIFIEDS
Services Finance Education Health Real Estate Wanted
ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్ ప్రతిరోజు

PLOT FOR SALE
నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్, కొత్తూరు సమీపంలో, పొదలకూరు రోడ్, లాయర్స్ కాలనీ (తెలుగుగంగ కాలనీ ఎదురు) పడమర ఫేసింగ్ గల 33 1/3 అం.ల 3 ప్లాట్లు అమ్మకానికి కలవు. సం.ప్ర. సెల్: 85007 55586
AJR-205730

WANTED
A Loan Processing firm Requires Male Executives for Nellore NiL Experience, Age 25 years below Qulification 10th & above. 2 Wheeler must Send Resume with Photo to our whatsapp No: 9030358838
AJR-205574

HOUSE FOR SALE
తిరుపతి జిల్లా గూడూరు నందు రెండు అంతస్థుల మిద్దె ఇల్లు అమ్మబడును. స్థలం 15 అంకణాలు ఉత్తర ఫేసింగ్ 40 అడుగుల రోడ్డు. నెలకు 10,000 బాడుగ వస్తును. స్థలం రేటుకే అమ్మబడును సం.ప్ర. సెల్: 9849469261, 9849475580 (Whatsapp No)
AJR-205532

పుష్కర(చార్‌ధామ్) రైలుయాత్ర
సరస్వతి నది పుష్కర (చార్‌ధామ్) రైలు యాత్ర తేది:17-05-2025 15రో టికి 37,000/- (రైలు, బస్సు, రూం+భోజనం) కె.వాసు, నెల్లూరు. సెల్: 94913 40504
AJR-205537

PLOT FOR SALE
కలువాయి మండలం, చిన్నగోపవరం పంచాయతీలో, పంట కాలువ & బోరు నీటి వసతి కలిగిన 30 ఎకరాల జామాయిలు వేసిన తోట అమ్మకమునకు కలదు. సం.ప్ర. సెల్: 85007 55586
AJR-205731

జెరాక్స్ ఆపరేటర్
యూనివర్సిటీ జెరాక్స్, గాంధీబొమ్మ వద్ద, నెల్లూరు నందు పనిచేయుటకు కంప్యూటర్ & జెరాక్స్ ఆపరేటర్ (M/F) కావలెను. విద్యార్హత: డిగ్రీ, అనుభవం అవసరం లేదు. సెల్: సం.ప్ర. 98481 54861
AJR-933

HOUSE FOR SALE
సుపబట్టి (దగదర్తి) దామవరం ఎయిర్‌పోర్ట్ హైవే పక్కన 32 1/2 అం. స్థలంలో 12 1/2 అంకణములు కట్టు బడి గల ఇల్లు అన్ని వసతులు గల ఇల్లు అమ్మబడును. 1 అం. 1.50 Laks నేగోషియబుల్. సం.ప్ర. 99664 37720
AJR-205724

3 రైలు యాత్రలు
1st నేపాల్ తేది.03-05-25, 2nd కామాఖ్య తేది.17-05-25, 3rd రాజస్థాన్ తేది. 30-05-25. 12 రో టికి 26000/- (A/c బస్సు, రూం+భోజనం) కె.వాసు, నెల్లూరు. సెల్: 94913 40504
AJR-205533

PLOT FOR SALE
నెల్లూరు రూరల్ (మం), చింతారెడ్డిపాలెం గ్రామ పంచాయితీ, అప్రూవ్ కలిగిన రంగనగర్ అని పేరు గల ప్లాట్లలో, పడమర ఫేసింగ్ గల 33 1/3 అం.ల 4 ప్లాట్లు (ఒకే వరుసలో) అమ్మకానికి కలవు. సం.ప్ర. సెల్: 85007 55586
AJR-205729

మహిళా ఉచిత శిక్షణ
ప్రభుత్వ పథకం ద్వార మహిళలకు; కంప్యూటర్, టైలరింగ్, బ్యూటీషియన్ కోర్సులకు ఉచిత శిక్షణ ఇచ్చి ఉపాది కల్పించబడును, ఉచిత హాస్టల్ వసతి కలదు సం.ప్ర. సెల్: 81061 46126
AJR-205618

HOUSE FOR SALE
నెల్లూరు హరినాథపురం 6వ లైన్ లాస్య ప్యారడైజ్ అపార్ట్‌మెంట్ నందు 3 BHK ఫ్లాట్ సేల్స్, నెల్లూరు దగ్గరలో 150 అం. స్థలంలో 30 అం. 3 BHK ఇల్లు, అమ్మకమునకు కలదు. సెల్:94919 22111
AJR-205619

TOLET
G+4 Commercial Building for Rent (Total sft 5000) Trunk Road, నెల్లూరు షోరూం కార్పొరేట్ ఆఫీసు, హోటల్స్, హాస్పిటల్స్‌లకు అనువైనది. Contact: 98490 48316, 92999 90603
AJR-205732

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడీవిటి

బాయ్స్ కావలెను
నెల్లూరు టౌన్‌లో స్వీట్స్ & బేకరి షాపులో పనిచేయుటకు బాయ్స్ కావలెను. సం.ప్ర. సెల్: 8802346789, 8892346789
AJR-211829

FLAT FOR SALE
నెల్లూరు సిటీ మాగుంట లేఅవుట్ వెంకటేశ్వరస్వామి గుడి ప్రక్కన గల వైభవ్ అపార్ట్‌మెంట్ 1st ఫ్లోర్ నందు D.No.24/2/H డబుల్ బెడ్ రూమ్ 1200Sqft ఫ్లాటు అమ్మబడును. రూ. 80 Lakhs (Negotiable). Contact: 98940 39077, 94405 89056
AJR-11233

PLOTS FOR SALE
నెల్లూరు పట్టణ, పరిసరాలలో 100% వాస్తు, ఆల్ ఎమినిటీస్ సుదా అప్రూవల్ ప్లాట్లు అతి తక్కువ ధరలలో లభించును. శ్రీలత : 81257 64051
AJT - 200775